జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం

**కోర్టుల్లో ఖాళీలను త్వరితగతిన భర్తీ చేయాలి**

**మహిళా జడ్జీల పదోన్నతిపై దృష్టి సారించాలి**
**సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి సూర్యకాంత్**

న్యూఢిల్లీ,మార్చి 27(ప్రజాజ్యోతి): కోర్టుల్లో ఖాళీలను త్వరితగతిన భర్తీ చేయాలని, ప్రధానంగా మహిళా జడ్జీల పదోన్నతిపై దృష్టి సారించాలని సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి

మిగతా1 2లో..

**మూడ్రోజుల్లో ఈదురుగాలుల వర్షం**

**తెలుగు రాష్ట్రాలకు వాతావరణశాఖ హెచ్చరిక**

హైదరాబాద్,మార్చి 27(ప్రజాజ్యోతి): వేసవి భానుడి భగభగలతో ఉక్కిరిబిక్కిరి అవుతున్న తెలుగు రాష్ట్రాల ప్రజలకు వాతావరణ శాఖ కాస్త ఉపశమనం కలిగించే వార్తను

మిగతా 2లో..

ఆదిలాబాద్, హైదరాబాద్ | శనివారం 28 మార్చి 2026 | సంపుటి: 19 | సంచిక:19 | పేజీలు: 12 | వెల: రూ.5 | RNI No : TELTEL/2008/24799

పరాభవ నామ సంవత్సరం , చైత్ర మాసము , ఫల్గుణం, తిథి: దశమి - 08:48:04 వరకు నక్షత్రంపుష్యమి - 14:50:38 వరకు కరణంగర - 08:48:04 వరకు, వణిజ - 20:15:36 వరకు పక్షంశుక్ల యోగంసుకర్మా - 20:05:03 వరకు వారం

Published from ADILABAD, RANGAREDDY (HYDERABAD), NIZAMABAD, WARANGAL http://www.prajajyothinews.com Mail: prajajyothidaily@gmail.com

# కలిసికట్టుగా ఎదుర్కొందాం

హోర్ముజ్ జలసంధి మూసివేత భయాలు వద్దు

ఇంధన సరఫరా స్థిరంగా ఉండేందుకు చర్యలు

అమలు కోసం రాష్ట్రాల సహకారాన్ని కోరుతున్నాం

తాజా పరిస్థితులపై సిఎంలతో ప్రధాని మోడీ చర్చ



న్యూఢిల్లీ,మార్చి27(ప్రజాజ్యోతి): పశ్చిమాసియాలో ఘర్షణలు, హోర్ముజ్ జలసంధి మూసివేత భయాల కారణంగా అంతర్జాతీయ సంక్షోభం తలెత్తడంతో రాష్ట్రాల ముఖ్యమంత్రులతో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ శుక్రవారం సాయంత్రం వీడియో కాన్ఫరెన్స్‌లో మాట్లాడారు. ఇంధన సంక్షోభంపై చర్చించారు. పెట్రోల్, డీజిల్, ఎల్‌పీజీ, ఎరువుల సరఫరాకు ఎదురవుతున్న సమస్యలు, రాష్ట్రాల సన్నద్ధతను సమీక్షించారు. అసెంబ్లీ ఎన్నికలు ప్రకటించిన రాష్ట్రాల ముఖ్యమంత్రులు మినహా తక్కిన రాష్ట్రాల మఖ్యమంత్రులు ఈ వర్చువల్ సమావేశంలో పాల్గొన్నారు. దేశ ఇంధన అవసరాలను తీర్చేందుకు, ఇంధన సరఫరా స్థిరంగా ఉండేందుకు కేంద్రం పలు

## పశ్చిమాసియా యుద్ధంతో ఇంధన సరఫరాలో సమస్యలు

**సమస్యలను పర్యవేక్షించేందుకు రాజ్‌నాథ్ నేతృత్వంలో కమిటీ**

**పెట్రో ధరలపై ఎక్సైజ్ సుంకాన్ని తగ్గించిన కేంద్రం**

**పెట్రోల్‌పై రూ.13, డీజిల్‌పై 10 తగ్గిస్తూ ఆదేశం**



న్యూఢిల్లీ,మార్చి 27(ప్రజాజ్యోతి): పశ్చిమాసియాలో యుద్ధంతో దేశంలో గ్యాస్, క్రూడ్ ఆయిల్ సరఫరాలో సమస్యలు తలెత్తుతున్న నేపథ్యంలో కేంద్ర కీలక నిర్ణయం తీసుకుంది. సమస్యలను ఎప్పటికప్పుడు పర్యవేక్షించేందుకు కేంద్ర మంత్రులతో ఒక కమిటీని ఏర్పాటు చేసింది. రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్ ఈ కమిటీకి నేతృత్వం వహిస్తారు. కేంద్ర హోం మంత్రి అమిత్‌షా, ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్, పెట్రోలియం




# అభిజిత్ లగ్నంలో ఆధ్యాత్మిక వైభవం

* దక్షిణ అయోధ్యలో దివ్య దాంపత్య దృశ్యం
* కనువిందైన సీతారాముల కళ్యాణ వైభవం
* సాంప్రదాయబద్ధంగా ముగిసిన కళ్యాణ తంతు
* ముత్యాల తలంబ్రాలు సమర్పించిన ముఖ్యమంత్రి దంపతులు
* రూ.351 కోట్లతో ఆలయ అభివృద్ధి పనులకు శంకుస్థాపన
* వేడుకలో పాల్గొన్న డిప్యూటీ సీఎం భట్టి, పలువురు రాష్ట్ర మంత్రులు
* భక్తులతో పోటెత్తిన భద్రగిరి
* భక్తులకు విస్తృత ఏర్పాట్లు చేసిన ప్రభుత్వం



"ఆకాశమంత పందిరి... భూదేవంత మండపం... వేదగోషల నాదం... జయజయ ధ్వానాల హోరు..." అన్నట్లుగా భద్రాద్రి నేడు ఆధ్యాత్మిక ఉత్సాహంతో ఉప్పొంగింది. దక్షిణ అయోధ్యగా పేరుగాంచిన ఈ పుణ్యక్షేత్రంలో జరిగిన శ్రీ సీతారాముల కళ్యాణ మహోత్సవం భక్తజన హృదయాలను పరవశింపజేసింది. శుక్రవారం మధ్యాహ్నం సరిగ్గా అభిజిత్ లగ్నంలో శ్రీరాముడు సీతమ్మవారిని పరిణయం మాడగా, "జై శ్రీరామ్" నినాదాలతో భద్రగిరి మార్మోగింది. కనులారా తిలకించిన ఈ దివ్య ఘట్టం భక్తుల మనసుల్లో చిరస్థాయిగా నిలిచింది.

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, మార్చి 27 (ప్రజాజ్యోతి): "ఆకాశమంత పందిరి... భూదేవంత మండపం... వేదగోషల నాదం... జయజయ ధ్వానాల హోరు... " అన్నట్లుగా భద్రాద్రి నేడు ఆధ్యాత్మిక ఉత్సాహంతో ఉప్పొంగింది. దక్షిణ అయోధ్యగా పేరుగాంచిన ఈ పుణ్యక్షేత్రంలో జరిగిన శ్రీ సీతారాముల కళ్యాణ మహోత్సవం భక్తజన హృదయాలను పరవశింపజేసింది. శుక్రవారం మధ్యాహ్నం సరిగ్గా అభిజిత్ లగ్నంలో శ్రీరాముడు సీతమ్మవారిని పరిణయం మాడగా, "జై శ్రీరామ్" నినాదాలతో భద్రగిరి మార్మోగింది. కనులారా తిలకించిన ఈ దివ్య ఘట్టం భక్తుల మనసుల్లో చిరస్థాయిగా నిలిచింది. మిథిలా ప్రాంగణంలోని శిల్పకళా శోభిత మండపంలో సాంప్రదాయబద్ధంగా కళ్యాణ తంతు నిర్వహించారు. వేకువజామునే సుప్రభాత సేవలతో ప్రారంభమైన కార్యక్రమాల్లో అర్చక స్వాములు అభిషేకాలు నిర్వహించి, ఉత్సవమూర్తులకు ప్రత్యేక అలంకారాలు చేశారు. అనంతరం స్వామివారిని పల్లకిపై ఊరేగింపుగా తీసుకువచ్చి కళ్యాణ వేదికపై ఆసీనులను చేశారు.



## ఇరాన్‌పై దాడులు తీవ్రం

**జనావాసాలపై దాడిలో 26మంది మృతి**

టెహ్రాన్,మార్చి 27(ప్రజాజ్యోతి): ఇరాన్‌పై ఇజ్రాయెల్, అమెరికా దాడులు కొనసాగుతున్నాయి. తాజాగా ఇరాన్‌లోని ఇస్ఫాహాన్‌లో అమెరికా, ఇజ్రాయెల్ సంయుక్తంగా దాడి చేశాయి. నివాసాలపై దాడి చేయడంతో 26 మంది ప్రాణాలు కోల్పోయారు. ఇరాన్‌లోని ఇస్ఫహాన్

మిగతా 12లో..

దేశంలో మరో అతిపెద్ద అంతర్జాతీయ

# విమానాశ్రయం

నోయిడా జేవార్‌లో అందుబాటులోకి భారీ ఎయిర్‌పోర్టు

నేడు ప్రధాని చేతుల మీదుగా ప్రారంభం

కేంద్రమంత్రి రామ్మోహన్ నాయుడు వెల్లడి

న్యూఢిల్లీ,మార్చి 27(ప్రజాజ్యోతి): దేశంలో మరో అతిపెద్ద అంతర్జాతీయ ఎయిర్‌పోర్టు ప్రజలకు అందుబాటులోకి రానుంది. ఈ విమానాశ్రయం దేశ రాజధాని ప్రజలకు విమాన ప్రయాణ కష్టాలు తీరనున్నాయి. ఈ ఎయిర్‌పోర్టును ప్రధాని మోడీ శనివారం ప్రారంభించనున్నారు. ప్రస్తుతం దేశ రాజధాని ఢిల్లీలో ఇందిరా గాంధీ అంతర్జాతీయ విమానాశ్రయం మాత్రమే ఉంది. ఒక్కోసారి కీలక సమయాల్లో ఒత్తిడిని తట్టుకోలేకపోతుంది. దీంతో ఎప్పటినుంచో మరో అంతర్జాతీయ

మిగతా 12లో..



## ఇక తెలంగాణ ఆడబిడ్డ పార్టీ

- ఏప్రిల్ 25న పార్టీ పేరు, ఎజెండాను ప్రకటిస్తా
- మేడ్చల్ మునీరాబద్ వేదికగా పార్టీని వెల్లడిస్తా
- శ్రీరామనవమి రోజు కాబట్టి ప్రకటన చేస్తున్నా
- తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కవిత ప్రకటన

నిజామాబాద్,మార్చి 27(ప్రజాజ్యోతి): తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కవిత కీలక ప్రకటన చేశారు. ఏప్రిల్ 25న ఉదయం 10గంటలకు నూతన రాజకీయ పార్టీ స్థాపించబోతున్నట్లు వెల్లడించారు. మేడ్చల్ జిల్లా మునీరాబాద్‌లోని అధ్వయ కన్వెన్షన్‌లో ప్రత్యేక

మిగతా 12లో..

## అయోధ్యలో అద్భుత ఘట్టం ఆవిష్కృతం

- బాలరాముడిపై సూర్యకిరణాలతో తిలకం
- తిలకించి, పులకించిన భక్తజనం
- హైదరాబాద్‌లో శ్రీరామనవమి శోభాయాత్ర
- యాత్రను ప్రారంభించిన గవర్నర్ శుక్లా
- బందోబస్తు పర్యవేక్షించిన సిపి సజ్జనార్

అయోధ్య,మార్చి 27(ప్రజాజ్యోతి): శ్రీరామ నవమి వేడుకల సందర్భంగా అయోధ్యలోని భవ్య రామమందిరంలో అద్భుత ఘట్టం ఆవిష్కృతమైంది. శుక్రవారం మధ్యాహ్నం సరిగ్గా 12:00 గంటలకు అభిజిత్ ముహూర్తంలో బాలరాముడి నుదుటిపై సూర్య కిరణాలు తిలకంలా మెరిసిపోయాయి. సైన్స్, ఆధ్యాత్మికత కలబోతగా జరిగిన ఈ 'సూర్య తిలకం' వేడుకను చూసి లక్షలాది మంది భక్తులు పులకించి పోయారు.ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించి ఈ సూర్య తిలక వేడుకను నిర్వహించారు. మధ్యాహ్నం 12:00 గంటలకు ప్రారంభమై సుమారు

మిగతా 12లో..



# సంపాదకీయం

## ఆందోళనకరంగా ద్రవ్యోల్బణం

పశ్చిమాసియా సంక్షోభం, ముడి చమురు ధరలు, ద్రవ్యోల్బణం, వడ్డీరేట్ల పెంపు.. ఇలా అనేక అంశాలు దేశ ఆర్థిక ప్రగతికి ప్రతిబంధకాలుగా మారుతున్నాయి. ముఖ్యంగా ధరల పెరుగుదల, చమురు అలభ్యత, రూపాయి మారకం విలువ పెరగడం వెరసి భారత జిడిపిపై తీవ్ర ప్రభావం చూపుతోంద. ద్రవ్యోల్బణానికి కూడా కారణమవుతోంది. పశ్చిమాసియా యుద్ధ పరిస్థితులు ఇప్పట్లో సద్దుమణిగేలా లేవు. దీంతో ఇధంన లభ్యత ఎలా ఉంటుందో తెలియదు. ధరలు పెరగడం మాట ఎలా ఉన్నా అభ్యత అన్నది ప్రశ్నార్థకంగా మారింది. ట్రంప్, ఇరా÷- పట్టుదలతో ఈ సంక్షోభం ఇప్పట్లో చల్లారేలా లేదు. ఈ ఏడాదికిగాను దేశ జీడీపీ వృద్ధి అంచనాలను అమెరికా బహుళజాతి ఇన్వెస్ట్‌మెంట్ బ్యాంక్, అంతర్జాతీయ ఆర్థిక సేవల దిగ్గజం గోల్డ్‌మన్ సాచ్స్ మరోసారి తగ్గించింది. అమెరికా-ఇజ్రాయెల్, ఇరాన్ యుద్ధంతో పశ్చిమాసియా భగ్గుమంటున్న విషయం తెలిసిందే. గల్ఫ్ దేశాల్లో ముడి చమురు, ఎల్పీజీ, ఎల్ఎన్‌జీ ఉత్పత్తికి బ్రేకులుపడ్డాయి. భారత ఇంధన అవసరాల్లో దాదాపు 90 శాతం దిగుమతుల ద్వారానే తీరుతుండగా.. మిడిల్ ఈస్ట్ నుంచి పెద్ద ఎత్తునే వస్తున్నది. గత నెల 28 నుంచి ఇరాన్‌పై అమెరికా-ఇజ్రాయెల్ వైమానిక దాడులను ప్రారంభించాయి. అప్పట్నుంచి గల్ఫ్ దేశాల్లో ఉద్రిక్తత వాతావరణం ఏర్పడింది. అమెరికాకు మద్దతిస్తున్నారని పొరుగు దేశాలైన కువైట్, ఖతార్, యూఏఈ, సౌదీ అరేబియా, బహ్రెయిన్, ఇరాక్‌లపై ఇరాన్ దాడులు చేస్తున్నది. ఆయా దేశాల్లోని చమురు, గ్యాస్ క్షేత్రాలనే లక్ష్యంగా చేసుకుని క్షిపణులు, డ్రోన్లను ప్రయోగిస్తున్నది. దీంతో క్రూడాయిల్, సహజ వాయువు ఉత్పత్తి నిలిచిపోయింది. పైగా మిడిల్ ఈస్ట్ నుంచి భారత్, చైనా సహా ఇతర దేశాలకు జరిగే రవాణాలో కీలకమైన హోర్ముజ్ జలసంధిని కూడా ఇరాన్ మూసేసింది. ఈ పరిణామం ఒక్కసారిగా గ్లోబల్ మార్కెట్‌లో ముడి చమురు, గ్యాస్ ధరల పెరుగుదలకు దారితీసింది. ఈ నేపథ్యంలో దేశీయ మార్కెట్‌లో ఆయా పెట్రో ఉత్పత్తుల ధరలూ పెరిగాయి. గ్యాస్ కొరత కూడా కనిపిస్తుండగా, దేశవ్యాప్తంగా చాలా హోటళ్లు, ఇతర గ్యాస్ ఆధారిత వ్యాపారాలు, పరిశ్రమలు మూతబడుతున్నదీ చూస్తూనే ఉన్నాం. ఎరువుల తయారీ కుంటుబడి వ్యవసాయ రంగం సైతం ప్రభావితం అవుతుందన్న ఆందోళనలు వ్యక్తమవుతున్నాయి. ఈ నేపథ్యంలో ఈసారి దేశ ఆర్థిక వృద్ధిరేటు 5.9 శాతాన్ని మించి ఉండబోదని గోల్డ్‌మన్ సాచ్స్ తాజాగా అభిప్రాయపడింది. 2026లో దేశ జీడీపీ వృద్ధి 7 శాతంగా ఉండొచ్చని గతంలో గోల్డ్‌మన్ సాచ్స్ అంచనా వేసింది. అయితే ఈ నెల 13న దీన్ని 6.5 శాతానికి తగ్గించింది. ఇప్పుడు 5.9 శాతానికి కుదించింది. కేవలం 11 రోజుల్లోనే అర శాతానికి పైగా కోత పెట్టడం గమనార్హం. దీని వెనుక మిడిల్ ఈస్ట్ ఉద్రిక్తతలే కారణంగా ప్రధానంగా కనిపిస్తున్నాయి. ఇక రవాణా రంగంపైనా భారం పడుతుండగా.. పెరిగిన పెట్రోల్, డీజిల్ రేట్లతో ఆయా వస్తూత్పత్తులన్నింటి ధరలూ ఎగబాకి ద్రవ్యోల్బణం విజృంభిస్తున్నది. ఇది మరింత ముదిరితే రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా రాబోయే ద్రవ్య సమీక్షల్లో కఠిన ద్రవ్య విధానాన్ని అనుసరించే అవకాశాలు లేకపోలేదు. దీంతో వడ్డీరేట్లు పెరుగడం ఖాయమనే మెజారిటీ విశ్లేషకులు అంటున్నారు. అదే జరిగితే రుణ లభ్యత క్షీణించి అన్ని రంగాల్లో కార్యకలాపాలు మందగిస్తాయి. మొత్తంగా దేశ ఆర్థిక వ్యవస్థ ప్రభావితమవుతుందని గోల్డ్‌మన్ సాచ్స్ చెప్తున్నది. ముడి చమురు దిగుమతుల్లో ఏర్పడిన అంతరాయం.. దేశంలో అన్నింటి ధరల్ని ఎగదోయ గలదని గోల్డ్‌మన్ సాచ్స్ హెచ్చరిస్తున్నది. ఈ క్రమంలోనే ఈ ఏడాది ద్రవ్యోల్బణం 4.6 శాతానికి పెరుగవచ్చని అంచనా వేస్తున్నది. గతంలో ఇది 3.9 శాతంగానే ఉండటం గమనార్హం. కాగా, హర్ముజ్ జలసంధిలో వచ్చే నెల ప్రథమార్ధం వరకు పరిస్థితులు ఇలాగే ఉంటాయన్న అభిప్రాయాన్ని గోల్డ్‌మన్ సాచ్స్ వెలిబుచ్చుతున్నది. దీంతో భారత్ జీడీపీ అంచనాలు ఇంకా తగ్గిపోయినా ఆశ్చర్యం లేదన్న సంకేతాలు వస్తున్నాయి. డాలర్‌తో పోల్చితే రూపాయి మారకం విలువ ఆల్‌టైమ్ కనిష్ఠ స్థాయిలో కదలాడుతున్నది. దీంతో ఈ ఒత్తిడి ఆర్బీఐపై తప్పక ఉంటుందని, అందుకే రెపోరేటు 50 బేసిస్ పాయింట్లు పెరిగే వీలున్నదని గోల్డ్‌మన్ సాచ్స్ అంచనా వేస్తున్నది. ఈ ఏడాదిలో ఇప్పటిదాకా రూపీ వాల్యూ దాదాపు 4 శాతం పతనమైంది. సోమవారం తొలిసారి 94 మార్కునూ దాటేసింది. నిజానికి గత ఏడాది మొత్తంగా 4.7 శాతం పతనం నమోదైంది. కానీ ఈ 3 నెలల్లోనే ఇంచుమించుగా అంతటి నష్టాలు వాటిల్లాయి. రూపాయి విలువ పడిపోయినకొద్దీ దేశంలోకి వచ్చే దిగుమతులు ఖరీదవుతాయి. చివరకు ఈ భారం వినియోగ దారులపైనే పడుతుంది. ఇక దేశీయ కరెంట్ ఖాతా లోటు జీడీపీలో ఈ సంవత్సరం 2 శాతానికి పెరుగవచ్చని గోల్డ్‌మన్ సాచ్స్ చెప్తున్నది. ఫలితంగా దేశ ఆర్థిక వ్యవస్థపై విదేశీ రుణ భారం పెరుగుతుందని, డాలర్ నిల్వలు పడిపోయే వీలుందని అంటున్నది. దీనికితోడు రూపాయి కనిష్ట స్థాయికి పడిపోతోంది. మారకం విలువ పడిపోవడం వివిధ రంగాలపై ప్రభావం చూపుతోంది. దీంతో రానున్న రోజుల్లో ద్రవ్యోల్బణం మరింత ఆందోళనకరంగా ఉండనుంది.



# కలిసికట్టుగా ఎదుర్కొందాం

మొదటిపేజీ తరువాయి..

చర్యలు తీసుకుంటోంది. అయితే క్షేత్రస్థాయిలో అమలు కోసం రాష్ట్రాల సహకారాన్ని ఇప్పటికే కోరింది. పశ్చిమాసియాలో పరిస్థితుల ప్రభావం అంతర్జాతీయంగా అన్ని దేశాలపై పడిందని, భారత్‌పైనా ప్రభావం ఉందని ప్రధాని మోదీ పార్లమెంటు ఉభయసభల్లోనూ ప్రకటించారు. కోవిడ్ మహమ్మారిని సమష్టిగా ఎదుర్కొన్నట్టే తాజా పరిస్థితులను కేంద్రం, రాష్ట్రాలు కలిసికట్టుగా ఎదుర్కోవాలని పిలుపునిచ్చారు. నిత్యావసర వస్తువుల సరఫరాకు ఎలాంటి అవాంతరం కలుగకుండా ప్రత్యేక ఏర్పాట్లు చేయాలని రాష్ట్రాలను కోరారు. టీమిండియా స్పిరిట్‌తో పనిచేసి దేశానికి మారదర్శకంగా నిలవాల్సిన అవసరం ఉందన్నారు. ఈ క్రమంలో ముఖ్యమంత్రులతో మోదీ తాజాగా వర్చువల్ సమావేశంలో పాల్గొనడం ప్రాధాన్యం సంతరించుకుంది. ప్రధానమంత్రి నిర్వహించిన వర్చువల్ మీట్‌లో కేంద్ర హోం మంత్రి అమిత్‌షా, రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్, ఆంధ్రప్రదేశ్ సీఎం చంద్రబాబు నాయుడు, ఛత్తీస్‌గఢ్ సీఎం విష్ణు దేవ్ సాయి, తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి, ఉత్తరప్రదేశ్ సీఎం యోగి ఆదిత్యనాథ్, జేకే సీఎం ఒమర్ అబ్దుల్లా, పంజాబ్ సీఎం భగవంత్ మాన్, మధ్యప్రదేశ్ సీఎం మోహన్ యాదవ్, జార్ఖండ్ సీఎం హేమంత్ సోరెన్, ఉత్తరాఖండ్ సీఎం పుష్కర్ సింగ్ ధామి, గుజరాత్ సీఎం భూపేంద్ర పటేల్, మహారాష్ట్ర సీఎం దేవేంద్ర ఫడ్నవిస్ తదితరులు పాల్గొన్నారు.

# అభిజిత్ లగ్నంలో ఆధ్యాత్మిక వైభవం

మొదటిపేజీ తరువాయి..

విశ్వక్సేన పూజ, పుణ్యాహవాచనం, కన్యాదానం వంటి తంతులు నిర్వహించిన అనంతరం అభిజిత్ లగ్నంలో జీలకర్ర బెల్లం కార్యక్రమం నిర్వహించారు. జనక మహారాజు, దశరథ మహారాజు తరపున రెండు, భక్త రామదాసు సమర్పించిన మరొకటి కలిపి మూడు మంగళసూత్రాలతో మాంగల్యధారణ జరిపారు. అనంతరం తలంబ్రాల తంతు భక్తులను ఆకట్టుకుంది. దేశ నలుమూలల నుంచి తరలివచ్చిన అశేష భక్తజనంతో భద్రాచలం కిక్కిరిసింది. గోదావరి తీరం భక్తజన సందడితో కళకళలాడగా, రామాలయ పరిసరాలు జన సందోహంతో నిండిపోయాయి. కళ్యాణం అనంతరం భక్తులు బారులు తీరి స్వామివారిని దర్శించుకున్నారు. భక్తులకు ప్రభుత్వం అన్ని ఏర్పాట్లు చేయగా, స్థానికులు అన్నదానం, పులిహోర, పానకం, మజ్జిగ, మంచినీళ్లు అందజేశారు.



**పట్టు వస్త్రాలు, ముత్యాల తలంబ్రాలు సమర్పించిన సీఎం.**

తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి సతీసమేతంగా భద్రాచలంలో శుక్రవారం నిర్వహించిన శ్రీ సీతారాముల కళ్యాణ మహోత్సవంలో పాల్గొన్నారు. ప్రత్యేక హెలికాప్టర్‌లో భద్రాచలానికి చేరుకున్న ముఖ్యమంత్రి తొలుత శ్రీ సీతారామచంద్ర స్వామి ఆలయంలో కుటుంబ సభ్యులతో కలిసి స్వామివారిని దర్శించుకున్నారు. అనంతరం ఆలయ ప్రాంగణంలో రూ.351 కోట్లతో చేపట్టనున్న ఆలయ అభివృద్ధి తొలి విడత పనులకు భూమిపూజ నిర్వహించారు. తరువాత మిథిలా ప్రాంగణానికి చేరుకుని సీతారాముల కళ్యాణోత్సవాన్ని తిలకించారు. రాష్ట్ర ప్రభుత్వం తరపున స్వామివారికి పట్టు వస్త్రాలు, ముత్యాల తలంబ్రాలు సమర్పించారు. ఈ కార్యక్రమంలో ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, ఉమ్మడి ఖమ్మం జిల్లా ఇన్‌చార్జి మంత్రి వాకిటి శ్రీహరి, మంత్రులు పొంగులేటి



శ్రీనివాసరెడ్డి, తుమ్మల నాగేశ్వరరావు, కొండా సురేఖ, ఎంపీ పోరిక బలరాం నాయక్, స్థానిక ఎమ్మెల్యే డా. తెల్లం వెంకట్రావు, భద్రాచలం గ్రామ సర్పంచ్ పూనం కృష్ణదొర, న్యాయమూర్తులు, ఎండోమెంట్ ప్రిన్సిపల్ సెక్రటరీ శైలజా రామయ్యర్, ఎండోమెంట్ కమిషనర్ హనుమంతరావు, జిల్లా కలెక్టర్ అంకిత్, ఎస్పీ రోహిత్ రాజ్, ఐటిడిఏ పీఓ బి. రాహుల్, అదనపు కలెక్టర్లు విద్యా చందన, వేణుగోపాల్, సబ్ కలెక్టర్ మృణాల్ శ్రేష్ఠ, దేవస్థానం ఈవో దామోదర్ రావు, ప్రజాప్రతినిధులు, వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# పారాక్వాట్ గడ్డి మందును నిషేధించండి

**దీంతో ప్రాణాలు గాలిలో కలిసి పోతున్నాయి**

**పొలాలు, నీరు కలుషితం అవుతున్నాయి**

**లోక్‌సభలో ఎంపి కడియం కావ్య డిమాండ్**

న్యూఢిల్లీ,మార్చి 27(ప్రజాజ్యోతి): పారాక్వాట్ డైక్లోరైడ్ (గడ్డి మందు)పై పూర్తి నిషేధం విధించాలని వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య లోక్‌సభలో డిమాండ్ చేశారు. శుక్రవారం పార్లమెంట్ జీరో అవర్‌లో ఆమె ఈ అంశాన్ని ప్రస్తావిస్తూ.. ఈ రసాయనం వల్ల పర్యావరణం , మానవ ఆరోగ్యంపై పడుతున్న దుష్ప్రభావాలను వివరించారు. పారాక్వాట్ డైక్లోరైడ్ కేవలం కలుపు మొక్కలను నివారించే రసాయనం మాత్రమే కాదని, ఇది నేల, నీరు, గాలిని తీవ్రంగా కలుషితం చేస్తోందని ఎంపీ స్పష్టం చేశారు. వ్యవసాయ క్షేత్రాల్లో దీని మితిమీరిన వాడకం వల్ల భూసారం దెబ్బతినడమే కాకుండా.. భూగర్భ జలాలు కూడా విషతుల్యం అవుతున్నాయని ఆమె ఆందోళన వ్యక్తం చేశారు. ఇది పరోక్షంగా ఆహారపు గొలుసులోకి చేరి ప్రజల ఆరోగ్యాన్ని దెబ్బతీస్తోందని హెచ్చరించారు. గ్రామీణ ప్రాంతాల్లో ఈ గడ్డి మందు ఆత్మహత్యలకు ప్రధాన



సాధనంగా మారడం అత్యంత కీలకమైన అంశం అని అన్నారు. చిన్నపాటి మనస్పర్థలు లేదా క్షణికావేశంలో ఈ రసాయనాన్ని సేవించిన వారు ప్రాణాలు కోల్పోతున్నారని ఆమె పేర్కొన్నారు. పారాక్వాట్ సేవించిన సందర్భాల్లో మరణాల రేటు దాదాపు 100 శాతం ఉండటం అత్యంత భయానకమైన విషయం. దీనికి ఇప్పటివరకు ఎటువంటి విరుగుడు అందుబాటులో లేకపోవడం వల్ల ఆసుపత్రికి చేరినా ప్రాణాలు కాపాడటం అసాధ్యంగా మారుతోందని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. వరంగల్ సహా తెలంగాణలోని అనేక జిల్లాల్లో పారాక్వాట్ వల్ల జరుగుతున్న ప్రాణనష్టాన్ని ఎంపీ వివరించారు. ఇండియన్ మెడికల్ అసోసియేషన్, పలువురు వైద్య నిపుణులు కూడా ఈ రసాయనం వల్ల కలిగే ముప్పును గుర్తించి, దీనిపై నిషేధం విధించాలని ఇప్పటికే గళమెత్తారు. ప్రజల ప్రాణాలను కాపాడటం కంటే వేరే ఏదీ ముఖ్యం కాదని, అందుకే కేంద్ర ప్రభుత్వం తక్షణమే దీని తయారీ, అమ్మకాలు , వినియోగంపై సంపూర్ణ నిషేధం విధించాలని ఆమె డిమాండ్ చేశారు. ప్రమాదకరమైన ఇటువంటి రసాయనాలకు బదులుగా పర్యావరణహితమైన, సురక్షితమైన ప్రత్యామ్నాయాలను రైతులకు అందుబాటులోకి తీసుకురావాలని.. ఈ దిశగా ప్రభుత్వం అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని ఆమె కోరారు.

## పశ్చిమాసియా యుద్ధంతో ఇంధన సరఫరాలో సమస్యలు

మొదటిపేజీ తరువాయి..

మంత్రి హర్దీప్ సింగ్ పురి ఇందులో సభ్యులుగా ఉంటారు. మరోవైపు సామాన్య, మధ్యతరగతి ప్రజలపై ఎలాంటి భారం పడకుండా పెట్రోల్, డీజిల్‌పై ఎక్సైజ్ సుంకాలను కేంద్రం తగ్గించింది. పెట్రోల్‌పై సుంకాన్ని లీటరుకు రూ. 13 నుంచి రూ. 3కు తగ్గించింది. లీటరుకు రూ. 10గా ఉన్న డీజిల్ ఎక్సైజ్ సుంకాన్ని పూర్తిగా రద్దు చేసింది. హోర్ముజ్ జలసంధి మూసివేత భయాలు, మధ్యప్రాచ్య దేశాల మధ్య కొనసాగు తున్న యుద్ధంతో అంతర్జాతీయంగా చమురు సరఫరాకు అవాంతరాలు తలెత్తుతున్నాయి. పెరిగిన దిగుమతి వ్యయాన్ని తట్టుకుని చమురు సంస్థల రికవరీకి తాజాగా కేంద్రం తీసుకున్న చర్య ఉపయోగపడుతుంది. మరోవైపు, దేశవ్యాప్తంగా రిటైల్ ఔట్‌లెట్స్ యథాప్రకారం పనిచేస్తున్నాయని, అన్ని పంపుల్లోనూ తగినన్ని పెట్రోల్, డీజిల్ స్టాక్‌లు ఉన్నాయని పెట్రోలియం, నేచురల్ గ్యాస్ మంత్రిత్వ శాఖ ఒక అధికారిక ప్రకటనలో పేర్కొంది. వదంతులు నమ్మవద్దని, ప్యానిక్ కొనుగోళ్లకు పాల్పడవద్దని వినియోగదారులను కోరింది. దేశంలో ఇంధన కొరతను అధిగమించేందుకు ప్రయత్నాలు చేస్తున్న కేంద్ర ప్రభుత్వం.. ఆ దిశగా చర్యలు తీసుకుంటోంది. డీజిల్, ఏవియేషన్ టర్బైన్ ఫ్యూయెల్ ల ఎగుమతిపై సుంకాన్ని విధించింది. అయితే, వీటి ధరలను ప్రతి 15 రోజులకు ఒకసారి సమీక్షిస్తామని తెలిపింది. ఈ మేరకు సెంట్రల్ బోర్డ్ ఆఫ్ ఇండైరెక్ట్ టాక్సెస్ అండ్ కస్టమ్స్ ఛైర్మన్ వివేక్ చతుర్వేది ప్రకటన చేశారు. యుద్ధం కారణంగా ఇంధన సరఫరాలో అంతరాయం, ముడి చమురు ధరలు పెరుగుదలతో ఆయిల్ మార్కెటింగ్ కంపెనీలు నష్టాలను ఎదుర్కొంటున్నాయని వివేక్ చతుర్వేది పేర్కొన్నారు. వీటిని పూడ్చడానికే పెట్రోల్, డీజిల్‌లపై ఎక్సైజ్ డ్యూటీల్లో కోత విధించామన్నారు. వీటివల్ల వినియోగదారులకు నేరుగా ప్రయోజనం చేకూరనప్పటికీ.. చమురు మార్కెటింగ్ కంపెనీలకు ఊరట లభించనుందన్నారు. ఈ చర్యల వల్ల వచ్చే పదిహేను రోజుల్లో రూ. ఏడు వేల కోట్ల ఆదాయాన్ని ప్రభుత్వం కోల్పోతుందన్నారు. మరోవైపు, ఎగుమతులను అరికట్టడానికి డీజిల్, ఏటీఎఫ్‌లపై అదనపు సుంకాలను విధించామని సీబీఐటీ ఛైర్మన్ పేర్కొన్నారు. వీటి వల్ల వచ్చే పదిహేను రోజుల్లో ప్రభుత్వానికి రూ. 1500 కోట్ల ఆదాయం వస్తుందన్నారు. దేశీయంగా డీజిల్, ఏటీఎఫ్‌లు అందుబాటులో ఉంచడానికే ఈ చర్యలు తీసుకున్నామన్నారు.

## కోర్టుల్లో ఖాళీలను త్వరితగతిన భర్తీ చేయాలి

మొదటిపేజీ తరువాయి..

జస్టిస్ సూర్యకాంత్ పేర్కొన్నారు. ఈ మేరకు సిజెఐ గతవారం 25 హైకోర్టుల ప్రధాన న్యాయమూర్తులకు లేఖ రాశారని సంబంధిత వర్గాలు శుక్రవారం తెలిపాయి. న్యాయవ్యవస్థలో జడ్జీల ఖాళీల భర్తీ విషయాన్ని, ధర్మాసనాల్లో మహిళల ప్రాతినిధ్యాన్ని పెంచాల్సిన అవసరముందని లేఖలో పేర్కొన్నారు. ముఖ్యంగా కోర్టుల్లో మహిళా జడ్జీల సంఖ్య తక్కువగా ఉందని అన్నారు. కొలీజియం సిఫారసులను ఆలస్యం చేయవద్దని, ఖాళీ కానున్నాయని తెలిసిన వెంటనే వాటిని భర్తీ చేయడానికి చర్యలు తీసుకోవాలని ఆయన జడ్జీలకు సూచించారు. న్యాయరంగంలోని మరింత మంది మహిళలు వచ్చేలా న్యాయవ్యవస్థలో పెద్ద ఎత్తున సంస్థాగత మార్పులు చేపట్టాల్సి వుందని మార్చి8న అంతర్జాతీయ మహిళాదినోత్సవం సందర్భంగా నిర్వహించిన ఒక కార్యక్రమంలో సిజెఐ జస్టిస్ సూర్యకాంత్ పేర్కొన్నారు. హైకోర్టు కొలీజియంలు జడ్జీల పదవుల భర్తీ కోసం ప్రతిభావంతులైన మహిళా జడ్జీలను మినహాయించకుండా, వారిని కేటాయించడం ఒక నిబంధనగా పరిగణించాలని అన్నారు. పదోన్నతి కోసం తమ పరిశీలన పరిధిని విస్తృతం చేయాలని, తమ రాష్ట్రాల్లోని, సుప్రీంకోర్టులో న్యాయవాదులుగా ప్రాక్టీస్ చేస్తున్న మహిళా న్యాయవ్యాదులను కూడా చేర్చుకోవాలని హైకోర్టు జడ్జీలకు సూచించారు. ప్రస్తుతం వివిధ హైకోర్టుల్లో పలువురు మహిళలు ప్రధాన జడ్జీలుగా విధులు నిర్వహిస్తున్నారని, పంజాబ్, హర్యానా హైకోర్టులో 18మంది మహిళా జడ్జీలు ఉన్నారని పేర్కొన్నారు. మద్రాస్, ముంబయి హైకోర్టుల్లో కూడా సుమారు 12మంది మహిళా జడ్జీలు ఉన్నారని ఆయన తెలిపారు. జిల్లా స్థాయిలో పనిచేస్తున్న న్యాయాధికారుల్లో మహిళలు సుమారు 36.3శాతం ఉన్నారని సిజెఐ పేర్కొన్నారు. ఇది ఒక సాధారణ గణాంకం కాదని, ఇది తరాల మార్పును ప్రతిబింబిస్తుందని అన్నారు. వ్యవస్థ పునాదిలోనే ఎక్కువ మహిళా భాగస్వామ్యం ఉన్నప్పుడు, అది అత్యున్నత న్యాయవ్యవస్థలో కూడా త్వరలోనే ప్రతిబింబిస్తుందని అన్నారు.

## మూడ్రోజుల్లో ఈదురుగాలుల వర్షం

మొదటిపేజీ తరువాయి..

అందించింది. గత కొన్ని రోజులుగా రికార్డు స్థాయి ఉష్ణోగ్రతలతో సతమతమవుతున్న ఏపీ, తెలంగాణ రాష్ట్రాల్లో రానున్న మూడు రోజుల పాటు వాతావరణం చల్లబడనుందని అంచనా వేసింది. ముఖ్యంగా కొన్ని ప్రాంతాల్లో ఈదురుగాలులతో కూడిన అకాల వర్షాలు కురిసే అవకాశం ఉందని పేర్కొంది. తెలంగాణపై ప్రస్తుతం ఉన్న వాతావరణ ద్రోణి ప్రభావం స్పష్టంగా కనిపిస్తోంది. మరఠ్వాడా నుంచి కర్ణాటక తీరం వరకు సముద్ర మట్టానికి సుమారు 0.9 కిలోమీటర్ల ఎత్తులో ఏర్పడిన ఈ ద్రోణి కారణంగా రాష్ట్రవ్యాప్తంగా వాతావరణంలో మార్పులు సంభవించాయి. దీని ఫలితంగా శుక్ర, శని, ఆదివారాల్లో అక్కడక్కడా తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉంది. ముఖ్యంగా వర్షం కురిసే సమయంలో గంటకు 40 నుంచి 50 కిలోమీటర్ల వేగంతో బలమైన ఈదురు గాలులు వీస్తాయని, ఉరుములు మెరుపులతో కూడిన జల్లులు పడతాయని వాతావరణ కేంద్రం హెచ్చరించింది. అయితే.. ఈ ఉపశమనం తాత్కాలికమేనని, వచ్చే వారం నుంచి ఎండల తీవ్రత మళ్లీ పెరిగే అవకాశం ఉందని, సాధారణం కంటే 2 నుంచి 3 డిగ్రీల మేర ఉష్ణోగ్రతలు అధికం కావచ్చని అధికారులు వెల్లడించారు.



**CHANGE OF NAME**

I, RUKHSANA KHATOON W/O SARTAJ KHAN (old name) born on 01-01-1981 at Adilabad earlier was Holding Passport No. AM699994 DT: 17-02-2026 hereby changing my Name and henceforth in future I would be known as RUKSANA BEGAM W/O SARTAJ KHAN (new name) H.No. 5-43/1 Ramnagar, Adilabad-504001 Telangana State.

DECLARANT.
RUKSANA BEGAM
W/O SARTAJ KHAN

Place: Adilabad
Date: 27-03-2026

## మతసామరస్యానికి మజ్జిగతో మధుర సందేశం పంపిన ముస్లిం సోదరులు



**ఆసిఫాబాద్ టౌన్ మార్చి 27 (ప్రజా జ్యోతి) :** శ్రీరామ నవమి సందర్భంగా ఆసిఫాబాద్ పట్టణంలో మతసామరస్యానికి అద్దం పట్టే విధంగా ముస్లిం సోదరులు సేవా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఆలయాలకు విచ్చేసిన భక్తులు, ప్రయాణికులకు ఉచితంగా మజ్జిగ పంపిణీ చేసి తమ సేవాభావాన్ని చాటుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, సమాజంలో అన్ని మతాల మధ్య సౌహార్దం, పరస్పర గౌరవం పెంపొందించడం అత్యంత అవసరమని పేర్కొన్నారు. ఇలాంటి సేవా కార్యక్రమాలు మతసామరస్యానికి ప్రతీకగా నిలుస్తాయని తెలిపారు. స్థానిక ప్రజలు ఈ కార్యక్రమాన్ని అభినందిస్తూ, భిన్న మతాల మధ్య ఐక్యతను బలపరిచే మంచి ప్రయత్నంగా కొనియాడారు.

## ఘనంగా 'విజయ వైడూర్యం' పుస్తకావిష్కరణ

- పుస్తకాన్ని ఆవిష్కరించిన సర్పంచ్ శ్రీకాంత్



**నేరడిగొండ మార్చి 27 (ప్రజాజ్యోతి) :** చారిత్రక నేపథ్యం ఉన్న వడూర్ (వైడూర్యపురం) గ్రామంలో శ్రీరామనవమి పర్వదినాన్ని పురస్కరించుకొని విశేష కార్యక్రమం నిర్వహించారు. ప్రముఖ రచయిత, కవి, విశ్రాంత తెలుగు ఉపాధ్యాయులు శ్రీ బొండిడి పురుషోత్తమరావు రచించిన "విజయ వైడూర్యం" పుస్తకాన్ని గ్రామ నూతన సర్పంచ్ శ్రీ శ్రీకాంత్, ఉపసర్పంచ్ శ్రీమతి ఎరెడ్ల మమత చంద్రశేఖర్ ఇతర ప్రముఖులతో కలిసి ఆవిష్కరించారు.

ఈ సందర్భంగా సర్పంచ్ శ్రీకాంత్ మాట్లాడుతూ.. వడూర్ గ్రామం వందల ఏళ్ల క్రితమే వైడూర్యపురంగా ప్రసిద్ధి చెందిందని, నిర్మల్ రాజ్యంలో ఆర్థిక సంపదకు, వనరులకు నిలయంగా ఉండేదని గుర్తుచేశారు. ముప్పై ఐదు కులాలు, వివిధ వృత్తుల సంగమమైన ఈ గ్రామంలో ఎందరో మహానుభావులు జన్మించి, వివిధ రంగాల్లో నైపుణ్యం ప్రదర్శిస్తూ ఊరికి పేరు తెచ్చారని కొనియాడారు. గతంలో రచయిత రాసిన "వైడూర్యపుర వైభవం" పుస్తకం లాగే, నేడీ "విజయ వైడూర్యం" కూడా నేటి తరానికి స్ఫూర్తినిస్తుందని ఆకాంక్ష వ్యక్తం చేశారు. రచయిత పురుషోత్తమరావు మాట్లాడుతూ.. తన స్వస్థలంపై ఉన్న మమకారంతోనే ఎటువంటి ప్రతిఫలం ఆశించకుండా ఈ బృహత్కార్యానికి శ్రీకారం చుట్టానని తెలిపారు. గతంలో 47 మంది, ప్రస్తుతం 33 మంది గ్రామ ప్రముఖుల విజయగాథలను ఈ పుస్తకంలో పొందుపరిచినట్లు పేర్కొన్నారు. తన బాల్య స్నేహితుడు, ప్రజా సేవకు అంకితమైన డా॥ ముడోల్ మల్లేశ్వర్ కు ఈ కృతిని అంకితం ఇవ్వడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. కృతి స్వీకర్త డా॥ మల్లేశ్వర్ మాట్లాడుతూ.. మిత్రుడు పురుషోత్తమరావు తనపై ఉన్న ప్రేమతో ఈ పుస్తకాన్ని అంకితమివ్వడం తన అదృష్టమని, ఇందుకు గ్రామస్తులకు, రచయితకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా గ్రామ యువనేతలు, సర్పంచ్, ఉపసర్పంచ్ మరియు చొప్పెల్లి రాములు రచయితను, కృతి స్వీకర్తను శాలువాలతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు, గ్రామ యువత మరియు పెద్ద సంఖ్యలో ప్రజలు పాల్గొన్నారు.

## నిర్మల్ పట్టణంలోని శ్యాంగడ్ హత్య కేసును ఛేదించిన పోలీసులు

- ఇద్దరు నిందితులు అరెస్ట్
- నేరం చేసిన వాళ్ళు శిక్ష నుంచి తప్పించుకోలేరు
- నిర్మల్ ఏఎస్పీ సాయి కిరణ్,వెల్లడి



**ఖానాపూర్ మార్చి 27 (ప్రజా జ్యోతి) :** జిల్లా కేంద్ర పట్టణ పోలీస్ స్టేషన్ పరిధిలోని ఒక అక్రమ సంబంధానికి సంబంధించిన కేసులో వ్యక్తిని దారుణంగా హత్య చేసిన కేసును నిర్మల్ పట్టణ పోలీసులు 48 గంటల్లోనే ఛేదించారు

24న నిర్మల్ పట్టణంలోని శ్యామ్ గడ్ సమీపంలో కోట వెనుక భాగంలో జరిగిన హత్య కేసును జిల్లా ఎస్పీ డా.జి.జానకి షర్మిల, ఆదేశాల మేరకు, నిర్మల్ ఏఎస్పీ సాయి కిరణ్, పర్యవేక్షణలో నిర్మల్ టౌన్ పోలీసులు చాక చక్యంగా సి.సి ఫుటేజీ ఆధారంగా ఛేదించారు. కెమెరాకు శుక్రవారం వివరాలను ఎ ఎస్పీ సాయికిరణ్ తెలియజేశారు పట్టణానికి చెందిన తిరుమల అనే మహిళను ఒకరికి తెలియకుండా ఒకరు అక్రమ సంబంధం పెట్టుకున్నారని ఇందులో గుప్పలపాడు శ్రీనివాస్ వెంకటేష్ రాజు తో పాటు హత్యకు గురైన మృతులు గజానందు సైతం కొద్దిరోజులుగా వ్యవహారం నడుపుకుంటున్నారు ఈ విషయం బయటపడడంతో మృతుడు గజానంద్ తిరుమల తనకే సొంతమని భావించి మిగతా నిందితులతో, తరచూ మిగతా వారితో గొడవలు పడేవాడని దీని కారణంగా మిగతా శ్రీనివాస్ రాజులు 24న నిందితులు అందరూ కలిసి మృతునికి బాగా మద్యం తాగించి అనంతరం, మృతుడిని బలవంతంగా శ్యామ్ గడ్ సమీపంలోని కోట వెనుక ప్రాంతానికి తీసుకెళ్లి, కట్టెలతో కొట్టి, బీరు సీసాలతో గాయపరిచి హత్య చేసి, శవాన్ని నీటి గుంతలో పడవేసి అక్కడి నుండి పరారయ్యారు. మరో రోజు ఈ నెల 25న మృతుడి మేనత్త ఇచ్చిన ఫిర్యాదు మేరకు నిర్మల్ టౌన్ పోలీస్ స్టేషన్‌లో హత్య కేసు నమోదు చేయబడింది. దర్యాప్తులో భాగంగా సీసీ కెమెరా దృశ్యాలను విశ్లేషించి నిందితులను గుర్తించి పోలీసులు తిరుమల, గుపాల్వాడ్ శ్రీనివాస్‌లను అరెస్ట్ చేశారు. మిగిలిన నిందితులు వెంకటేష్ రాజు పరారీలో ఉన్నారని వారిని కూడా త్వరలో పట్టుకుంటామని తెలిపారు

**లినేరం చేసిన వ్యక్తులు ఎవరుశిక్ష నుంచి తప్పించుకోలేరు**

**నిర్మల్ ఏఎస్పీ సాయి కిరణ్, :** ఎలాంటి నేరాలు ఘోరాలు చేసిన వ్యక్తులు చట్టం నుండి తప్పించుకోలేరని నిర్మల్ ఎస్పి సాయి కిరణ్ తెలిపారు ఈ కేసును తక్కువ సమయంలోనే ఛేదించడం పోలీసుల సమన్వయంతో జరిగిన కృషి ఫలితమని పేర్కొన్నారు. ప్రజలు చిన్నచిన్న వివాదాలను హింసాత్మక మార్గాల్లో పరిష్కరించుకోవడం వల్ల ఇలాంటి తీవ్రమైన పరిణామాలు చోటు చేసుకుంటాయని, ఎలాంటి సమస్యలు ఉన్నా చట్టబద్ధ మార్గాల్లోనే పరిష్కారం కోరాలని సూచించారు ఆలోచన రహితంగా ఆవేశంతో తీసుకున్న మీ చర్య వల్ల వచ్చేవరకు చేరిందని అన్నారు పరారీలో ఉన్న నిందితులను త్వరలోనే అరెస్ట్ చేస్తామని అన్నారు. ఈ కేసు ఛేదనలో నిందితులను చాకచక్యంగా పట్టుకోవడంలో కృషి చేసిన ఇన్‌స్పెక్టర్లు కృష్ణ, సమ్మయ్య, ఎస్.ఐ సుమాంజలి, సిబ్బందిని జిల్లా ఎస్పీ డా.జి.జానకి షర్మిల ప్రత్యేకంగా అభినందించారు.

# శ్రీరామనవమి వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే







**మంచిర్యాలరూరల్ మార్చి 27 (ప్రజాజ్యోతి) :** మంచిర్యాల నియోజక వర్గంలో భక్తి వైభవం తో ఆలయాల్లో ఘనంగా సీతారాముల కళ్యాణం శ్రీరామనవమి సందర్భంగా మంచిర్యాల నియోజకవర్గంలో భక్తి పరవశం నెలకొంది. మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని పలు డివిజన్లలోని ఆలయాల్లో శ్రీ సీతారాముల కళ్యాణ మహోత్సవాలు ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలకు మంచిర్యాల శాసనసభ్యులు కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావుతో పాటుగా ఆయన తనయుడు కొక్కిరాల చరణ్ రావు హాజరై ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. ఆలయాల్లో జరిగిన కళ్యాణ మహోత్సవాల్లో ఎమ్మెల్యే ప్రేమ్ సాగర్ రావుకు దేవాలయ అర్చకుల స్వాగతం పలికి సీతారాముల కల్యాణాన్ని దర్శించుకుని హారతులు సమర్పించారు. భక్తులతో కలిసి రామనామ స్మరణలో పాల్గొని, శాంతి, సౌభాగ్యాలు చేకూరాలని ప్రార్థించారు. ఈ సందర్భంగా ఆలయ ప్రాంగణాలు భక్తులతో కిటకిటలాడగా, జై శ్రీరామ్ నినాదాలతో ఆ ప్రాంతం మారుమోగింది.

ఈసందర్భంగా ఎమ్మెల్యే ప్రేమ్‌సాగర్ రావు మాట్లాడుతూ శ్రీసీతారాముల ఆశీస్సులతో మంచిర్యాల నియోజకవర్గ ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని ఆకాంక్షించారు. సమాజంలో ఐక్యత, ధర్మం, న్యాయం నిలవాలని, శ్రీరాముని ఆదర్శాలను ప్రతి ఒక్కరూ ఆచరించాలని సూచించారు. శ్రీరామ నవమి పర్వదినం మన సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీక అని పేర్కొన్నారు. శ్రీరాముడు ధర్మానికి ప్రతీకగా నిలిచిన మహానుభావుడు, ఆయన జీవితం ప్రజలకు మార్గదర్శకమని తెలిపారు. ప్రజలు పరస్పర ప్రేమాభిమానాలతో జీవిస్తూ సమాజ అభివృద్ధికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. అనంతరం ఎమ్మెల్యే ప్రేమ్‌సాగర్ రావు భక్తులందరికీ శ్రీరామ నవమి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ డిప్యూటీ మేయర్ సల్ల రమ్యమహేష్,14 వ డివిజన్ కార్పొరేటర్ తూముల నరేష్, 19వ డివిజన్ కార్పొరేటర్ కాకుల వరలక్ష్మి, 15వ డివిజన్ కార్పొరేటర్ చింతపండు శ్రీనివాస్‌తో పాటుగా కాంగ్రెస్ పార్టీ నాయకులు, మహిళా నాయకురాలు, కార్యకర్తలు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఆలయాల్లో ప్రసాదం పంపిణీ కార్యక్రమం నిర్వహించగా, భక్తులు భక్తి శ్రద్ధలతో స్వీకరించారు. శ్రీరామ నవమి సందర్భంగా మంచిర్యాల నియోజకవర్గంలో నిర్వహించిన సీతారాముల కళ్యాణ మహోత్సవాలు ఆధ్యాత్మిక వాతావరణంలో ఘనంగా జరిగాయి. ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని భక్తి భావంతో వేడుకలను విజయవంతం చేశారు.

# సమతా సైనిక్ దళ్ ఆధ్వర్యంలో అశోక జయంతి

### సమతా సైనిక్ దళ్ జిల్లా అధ్యక్షులు మార్షల్ దుర్గం సందీప్



**ఆసిఫాబాద్ టౌన్ మార్చి 27 ప్రజా జ్యోతి :** దేవానాం ప్రియదర్శి సామ్రాట్ అశోక చక్రవర్తి 2330వ జయంతిని వాంకిడి మండల కేంద్రంలోని జేత్వాన్ బుద్ధ విహార్‌లో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సమతా సైనిక్ దళ్ జిల్లా అధ్యక్షులు మార్షల్ దుర్గం సందీప్ మాట్లాడుతూ అశోక చక్రవర్తి మౌర్య సామ్రాజ్యంలో ప్రజల సంక్షేమానికి ప్రాధాన్యత ఇచ్చిన మహానుభావుడని పేర్కొన్నారు. ప్రజలకు తాగునీరు, సాగునీరు అందించడంతో పాటు గ్రామాల్లో రహదారులు నిర్మించి, రోడ్ల పక్కన చెట్లు నాటి, బావులు తవ్వించి సేవలందించారని తెలిపారు. అహింసా సిద్ధాంతంతో మానవ సేవకు అంకితమైన చక్రవర్తిగా అశోకుడు నిలిచారని అన్నారు. అలాగే పశు పక్షుల సంరక్షణకు ప్రాధాన్యం ఇచ్చి వ్యవసాయ రంగాన్ని అభివృద్ధి చేశారని, ధాన్య నిల్వ గోదాములు నిర్మించారని వివరించారు. అన్ని వర్గాల ప్రజలను గౌరవిస్తూ పరమత సహనాన్ని పెంపొందించిన నాయకుడిగా ఆయన గుర్తింపు పొందారని తెలిపారు. శిలాశాసనాల ద్వారా బౌద్ధ ధర్మాన్ని ప్రపంచవ్యాప్తంగా విస్తరించడంతో పాటు సారనాథ్, బోధగయ, లుంబినీ, నాగార్జునకొండ ప్రాంతాల్లో స్తూపాలు నిర్మించారని చెప్పారు. తక్షశిల, నలంద వంటి విశ్వవిద్యాలయాల ద్వారా విద్యాభివృద్ధికి కృషి చేశారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సమాజ పెద్దలు దుర్గం శ్యాంరావు, రాజేశ్వర్, అంబేద్కర్ యువజన సంఘం సంయుక్త కార్యదర్శి రోషన్ ఉప్రే, నాయకులు ప్రకాష్ ఉప్రే, రమేష్ డోంగ్రే, రమేష్ జాడే, తిరుపతి కోబ్రాగడే, సమతా సైనిక్ దళ్ మార్షల్స్ ఉపేందర్, ప్రతాప్, మిలింద్, స్వాగత్, సచిన్, కమలాకర్ తదితరులు పాల్గొన్నారు.

# సీతారాముల ఆశీస్సులతో ప్రజలు సుఖసంతోషాలతో ఉండాలి

- ఎమ్మెల్యే కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు





**మంచిర్యాల, 28, మార్చి (ప్రజా జ్యోతి) :**

సీతారాముల ఆశీస్సులతో మంచిర్యాల నియోజకవర్గ ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండాలని మంచిర్యాల ఎమ్మెల్యే కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు ఆకాంక్షించారు. శ్రీరామనవమి సందర్భంగా మంచిర్యాల నియోజక వర్గంలోని మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని పలు డివిజన్లలో ఆలయాల్లో నిర్వహించిన శ్రీ సీతారాముల కళ్యాణ మహోత్సవాల్లో ఎమ్మెల్యే కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు, ఆయన తనయుడు కొక్కిరాల చరణ్ రావుతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ శ్రీరాముడు ధర్మానికి ప్రతీకగా, సత్యనిష్ఠకు ఆదర్శంగా నిలిచారని అన్నారు. ఆయన జీవితం మనిషి ఎలా ఉండాలో చూపించే మార్గదర్శకమని, కుటుంబ విలువలు, పరిపాలనలో న్యాయం, ప్రజల పట్ల కర్తవ్యబోధ వంటి గుణాలు ప్రతి ఒక్కరూ ఆచరించాల్సినవని పేర్కొన్నారు. రామరాజ్యం అంటే ప్రజల సంక్షేమం, సమాన త్వం, న్యాయం కలిగిన పాలన అని తెలిపారు. అలాగే సీతారాముల దివ్య ఆశీస్సులతో ప్రజలందరూ ఆయురా రోగ్యాలతో, సుఖసంతోషాలతో ఉండాలని కోరుకున్నారు. అనంతరం భక్తులందరికీ శ్రీరామనవమి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ డిప్యూటీ మేయర్ సల్ల రమ్య-మహేష్, కార్పొరేటర్లు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, మహిళా నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ గురుదేవ సేవాశ్రమంలో వైభవంగా సీతారాముల కళ్యాణం







**నేరడిగొండ మార్చి 27 (ప్రజాజ్యోతి) :** మండలంలోని కుమారి గ్రామంలో గల శ్రీ గురుదేవ సేవాశ్రమంలో శ్రీరామనవమి వేడుకలు అత్యంత వైభవంగా జరిగాయి. బుధవారం ఉదయం నుంచే ఆశ్రమ ప్రాంగణం భక్తుల రామనామ స్మరణతో మారుమోగింది.

**గ్రామ వీధుల్లో భజన కీర్తనలు :** ఉత్సవాల్లో భాగంగా గ్రామ ప్రజలు, ఆశ్రమ భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని గ్రామ వీధుల గుండా శోభాయాత్ర నిర్వహించారు. భక్తులు భజన కీర్తనలు ఆలపిస్తూ, జై శ్రీరామ్ నినాదాలతో గ్రామాన్ని ఆధ్యాత్మికమయం చేశారు. అనంతరం స్థానిక హనుమాన్ ఆలయంలో స్వామివారికి ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించారు. ఆశ్రమ వేద పండితులు బ్రహ్మశ్రీ అమరేశ్వరయ్య పర్యవేక్షణలో సీతారాముల కల్యాణ మహోత్సవం శాస్త్రోక్తంగా జరిగింది. మాంగళ్య ధారణ ఘట్టాన్ని భక్తులు కనులారా వీక్షించి తరించారు. ఈ వేడుకను చూడటానికి చుట్టుపక్కల ప్రాంతాల నుండి భక్తులు భారీగా తరలివచ్చారు. కల్యాణం అనంతరం ఆశ్రమ నిర్వాహకులు భక్తులకు తీర్థప్రసాదాలు పంపిణీ చేశారు. మధ్యాహ్నం ఏర్పాటు చేసిన భారీ అన్నదాన కార్యక్రమంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని ప్రసాదాన్ని స్వీకరించారు. గ్రామస్తుల సహకారంతో ఈ ఉత్సవం అంగరంగ వైభవంగా ముగిసింది. ఇందులో గ్రామ సర్పంచ్ అగ్గిమల్ల గోదావరి లస్మన్న, ఉప సర్పంచ్ ఆడేపు రవి, ఆశ్రమ భక్తులు జె. భోజన్న, వి. భూమన్న, పి బాపు, పి. దమ్మయ్య, మందుల రమేష్, ఆర్ శ్రీనివాస్, వివన్. రాజేశ్వర్, ఎం లింగన్న, జె భూమన్న, ఎస్ మల్లేష్, భూతి నారాయణ, ఆర్ దేవేందర్, వి నరేందర్, బూస రమణయ్య, బండారి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# ఖానాపూర్‌లో ఘనంగా రాములోరి కళ్యాణం

### - భారీగా తరలివచ్చిన భక్తులు - రామనామ స్మరణతో మారుమోగిన ప్రాంగణం





**ఖానాపూర్, మార్చి 27 (ప్రజా జ్యోతి) :** పవిత్ర ఉత్తరవాహిని గౌతమి నది తీరాన ఖానాపూర్ పట్టణంలోని శ్రీరామ్ నగర్ లో గల అతి పురాతనమైన శ్రీ సీతారామ చంద్ర ఆంజనేయ ఆలయంలో రాములోరి కళ్యాణం అత్యంత కమ నీయంగా రమనీయంగా ఘనంగా శుక్రవారం జరిగింది శ్రీరామ నవమి పర్వదిన వేడుకలు శ్రీ సీతారాముల కళ్యాణ వేడుకలు కన్నుల పండువగా జరిగాయి. శ్రీశ్రీశ్రీ సీతారామాంజనేయ స్వామి దేవాలయంలో ప్రత్యేక చలువ పందిళ్ళు ఆలయ కమిటీ ఆధ్వర్యంలో వేసి భక్తులకు వేడి కలగకుండా సౌకర్యాలు ఏర్పరిచారు శ్రీశ్రీశ్రీ సీతారామ చంద్రస్వామి కళ్యాణ మహోత్సవం వేద పండితులు నిమ్మగడ్డ శివప్రసాద్ పంతులు, విష్ణుభట్ల కీర్తి రాఘవ శర్మ, రాఘవ శర్మ వేద మంత్రాల మధ్య ఘనంగా జరిగాయి. ఉదయం సుప్రభాత సేవా, అభిషేకం సహస్రనామార్చన, తులసీ పుష్పలతో అర్చన అనంతరం సంతోష్ రావ్ దేశ్ పాండే గృహం నుండి స్వామి వారి విగ్రహాలు, ఆభరణాలు, తలంబ్రాలు మంగళ వాయిద్యాలతో ఎదుర్కోలు, జపాది హోమాలు, మహాపూర్ణహుతి స్వాగత పూజ నిర్వహించారు. వివిధ ప్రాంతాల నుండి వేలాదిగా భక్తులు తరలి వచ్చి కళ్యాణ మహోత్సవాన్ని తిలకించారు. తలంబ్రాల వేడుక నేత్ర పర్వంగా వేద మంత్రోచ్చరణల మధ్య జరిగాయి. మహిళలకు, పురుషులకు వేరు వేరుగా అన్నదానం ఏర్పాటు చేశారు. మహిళలు ఒడిబియ్యం సమర్పించుకకొని కట్న కానుకలు రాములోరికి సమర్పించి మొక్కలు తీర్చుకున్నారు. అనంతరం మహా అన్నదాన కార్యక్రమం నిర్వహించి తీర్థ ప్రసాదాల వితరణతో స్వామివారి కళ్యాణం శాంతియుతంగా జరిగింది.



## భక్తజన సేవలో బీసీ సంక్షేమ సంఘం ముందంజ

- డాక్టర్ రమేష్ రూపనార్ నేతృత్వంలో మజ్జిగ పంపిణీ కార్యక్రమం



**ఆసిఫాబాద్ టౌన్ మార్చి 27 ప్రజా జ్యోతి :** అసిఫాబాద్: జిల్లా కేంద్రంలో జరిగిన సీతారామ కళ్యాణోత్సవ కార్యక్రమంలో భక్తులకు బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో మజ్జిగ పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని జిల్లా బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు డాక్టర్ రమేష్ రూపనార్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆసిఫాబాద్ సీఐ బాలాజీ వర ప్రసాద్ ముఖ్య అతిథిగా హాజరై మజ్జిగ పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఎండల తీవ్రత మధ్య భక్తులకు చల్లని మజ్జిగ అందించడం అభినందనీయమని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా బీసీ రైతు సంఘం అధ్యక్షుడు వైరగడే మారుతి పటేల్, బీసీ యువజన సంఘం సభ్యులు, ఆసిఫాబాద్ డివిజన్ అధ్యక్షుడు బొట్టుపల్లి ప్రశాంత్, బీసీ సంఘం మండల అధ్యక్షుడు సిరికొండ సాయి కృష్ణ, నాయకుడు షిండే నాందేవ్ తదితరులు పాల్గొన్నారు.

## పెట్రోల్ బంక్ మూసివేత

### ఆందోళనలో ఇంధన వినియోగదారులు



**కడెం, మర్చి 27 (ప్రజా జ్యోతి):** జిల్లాలో పెట్రోల్, డీజిల్, ఎల్పీ జీ గ్యాస్ నిల్వలు సమృద్ధిగా ఉన్నాయని, ప్రజలు ఎలాంటి ఆందోళన చెందాల్సిన అవస రం లేదని జిల్లా అధికారులు చెబుతున్నా క్షేత్రస్థాయిలో అ లా కనిపించడం లేదు. కొరత స్పష్టంగా కనిపిస్తుంది. కడెం మండలం లింగాపూర్ గ్రామం లో ప్యాక్స్ ఆధ్వర్యంలో నడుస్తున్న పెట్రోల్ బంక్ లో గత కొ ద్ది రోజులుగా పెట్రోల్, డీజిల్ లేదని బోర్డులు పెట్టి మూసివే షారు. దీంతో రైతులు ఇంధ నం వినియోగ దారులు, ఆ యా గ్రామాల ప్రజలు ఎంతో ఇబ్బంది పడాల్సి న పరిస్థితి నెలకొంది. వెంటనే అధికారు లు స్పందించి పెట్రోల్ బంకు లో డీజిల్, పెట్రోల్ అందుబా టులో ఉండేలా చూడాలని ఆయా గ్రామాల రైతులు, విని యోగ దారులు, ప్రజలు కోరు తున్నారు.

## సీసీ రోడ్డు నిర్మాణానికి భూమి పూజ



**ఉట్నూర్, మార్చి 27 (ప్రజాజ్యోతి) :** ఆదిలాబాద్ జిల్లా ఉట్నూర్ మండలం బాబాపూర్ గ్రామపంచాయతీ పరిధి లోని రాజులగూడ ఆవాసం యందు ఉపాధిహామీ పథకం ద్వారా మంజూరైనా సీసీ రోడ్డు నిర్మాణనికి శుక్రవారం బాబాపూర్ సర్పంచ్ మేస్రం గంగాదేవి-ప్రభాకర్ పూజ చేసి పనులు ప్రారంభించారు. సర్పంచ్ మాట్లాడుతూ గ్రామ అభివృద్దే లక్ష్యంగా పనిచేస్తానన్నాడు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ చంద్రకళ, వార్డు సభ్యులు చంద్రకళబాయి, మాణికరావు భీంరావ్ రాజు, జంగు, ప్రభాకర్ పాల్గొన్నారు.

## బాసర పెట్రోల్ బంకులో నో స్టాక్ బోర్డు

- ఆందోళనలో ఇంధన వినియోగదారులు
- మూడు రోజుల నుండి నో స్టాక్ బోర్డు




**బాసర, మర్చి 27 (ప్రజాజ్యోతి):** బాసర మండల కేంద్రంలోని హెచ్‌పి బంక్‌లో మూడు రోజుల నుండి నోస్ట్రాక్ బోర్డులు దర్శనమిస్తున్నాయి అమ్మవారి దర్శనానికి వచ్చే భక్తులకు బాసర మండల వాహనదారులు రైతులకు పెట్రోల్ డీజిల్ లేక ఇబ్బందులు పడుతున్నారు పెట్రోల్, డీజిల్, ఎల్పీ జీ గ్యాస్ నిల్వలు సమృద్ధిగా ఉన్నాయని, ప్రజలు ఎలాంటి ఆందోళన చెందాల్సిన అవస రం లేదని జిల్లా అధికారులు చెబుతున్నా క్షేత్రస్థాయిలో అ లా కనిపించడం లేదు. కొరత స్పష్టంగా కనిపిస్తుంది. పెట్రోల్ బంక్‌లో మూడు రోజుల నుండి పెట్రోల్, డీజిల్ లేదని నో స్టాక్ బోర్డులు పెట్టి మూసివే షారు. దీంతో రైతులు ఇంధ నం వినియోగ దారులు, ఆ యా గ్రామాల ప్రజలు ఎంతో ఇబ్బంది పడాల్సి న పరిస్థితి నెలకొంది. వెంటనే అధికారు లు స్పందించి పెట్రోల్ బంకు లో డీజిల్, పెట్రోల్ అందుబా టులో ఉండేలా చూడాలని బాసర మండల గ్రామాల రైతులు, విని యోగ దారులు, ప్రజలు కోరుతున్నారు.

# శ్రీరాముని పల్లకి సేవలో.. జలంధర్ రెడ్డి

-- మాచారం గ్రామంలో కొనసాగుతున్న.. శ్రీరామనవమి వేడుకలు

నాగర్ కర్నూల్ మార్చ్ 27 (ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి) నాగర్ కర్నూల్ జిల్లా అచ్చంపేట నియోజకవర్గం లోని మాచారం గ్రామంలో శ్రీరామనవమి సందర్భంగా గురువారం రాత్రి సీతారాముల వారికి పల్లకి సేవ కార్యక్రమాన్ని భక్తుల నడుమ అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాచార గ్రామ శ్రీమంతుడు అనూష ప్రాజెక్ట్ ప్రైవేట్ లిమిటెడ్ అండవల్లి సోదరులైన రామకృష్ణారెడ్డి, జలంధర్ రెడ్డి మధుసూదన్ రెడ్డి శ్రీరాముల వారి పల్లకి సేవలో పాల్గొని... పలువురికి ఆదర్శంగా నిలిచారు. ఈ పల్లకి సేవ గ్రామంలోని ప్రధాన వీధుల గుండా భక్తుల నడుమ కొనసాగింది. ఈ కార్యక్రమంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని తిలకించారు. ఈ కార్యక్రమంలో బ్రహ్మోత్సవాల కమిటీ సభ్యులు మాచారం రేనయ్య మాజీ సర్పంచ్ తదితరులు పాల్గొన్నారు



# మంత్రోనిపల్లి గ్రామంలో ఘనంగా సీతారాముల కళ్యాణం

ధన్వాడ మార్చి 27(ప్రజా జ్యోతి) నారాయణపేట జిల్లా ధన్వాడ మండలం మంత్రోనిపల్లి గ్రామంలో శ్రీరామ నవమి సందర్భంగా సీతారాముల కళ్యాణ మహోత్సవాన్ని అంగరంగ వైభవంగా నిర్వహించారు ఈ సందర్భంగా గ్రామంలోని శ్రీ ఆంజనేయ స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు హోమాలు






నిర్వహించగా భక్తులు భారీ సంఖ్యలో హాజరై స్వామివారి దర్శనం పొందారు .ఉదయం నుంచే ఆలయ పరిసరాలు పండుగ వాతావరణంతో కళకళలాడాయి పూజారులు వేదమంత్రాల నడుమ సీతారాముల కల్యాణాన్ని శాస్త్రోక్తంగా నిర్వహించారు ఈ పవిత్ర వేడుకను దర్శించేందుకు సమీప గ్రామాల నుండి కూడా భక్తులు తరలి వచ్చారు మహిళలు మంగళహారతులు ఇస్తూ పురుషులు భక్తిగీతాలు పాడుతూ కార్యక్రమాన్ని మరింత భక్తి పరవశంగా మార్చారు

కళ్యాణోత్సవం అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించగా వందలాది మంది భక్తులు పాల్గొని ప్రసాదాన్ని స్వీకరించారు గ్రామ పెద్దలు యువకులు మహిళలు కలిసి ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. ఈ సందర్భంగా గ్రామ పెద్దలు మాట్లాడుతూ ఇలాంటి ఆధ్యాత్మిక కార్యక్రమాలు గ్రామంలో ఐక్యతను పెంపొందిస్తాయని తెలిపారు ప్రతి ఏడాది శ్రీరామ నవమిని ఇలాగే ఘనంగా నిర్వహించు కుంటామని వారు వెల్లడించారు.

# నర్వలో ఘనంగా శ్రీరామన వమి ఉత్సవాలు

నర్వ మార్చి 27 ప్రజా జ్యోతి నారాయణపేట జిల్లా నర్వ మండల కేంద్రంలో రామాలయంలో శుక్రవారం శ్రీరామనవమి సందర్భంగా సీతారాముల కళ్యాణ మహోత్సవాన్ని ఘనంగా జరిపారు, ఈ సందర్భంగా ప్రత్యేక పూజలతో పాటు, హోమం పూజలు, గణపతి పూజ అనంతరం 11 గంటలకు కళ్యాణ మహోత్సవాన్ని ఘనంగా వేద పండితుల చేత జరిపారు, మండల కేంద్రంలోని అన్ని వర్గాల ప్రజలు పాల్గొన్నారు, అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు, ఈ సందర్భంగా ఆలయానికి





విరాళాలు అందజేసిన, గ్రామస్తులను, శాలువాలంతో సన్మానించి సీతారాముల జ్ఞాపికలను అందజేశారు, ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచు వీలైతే హనుమంత రెడ్డి, పెద్దింటి సంధ్యా ఆంజనేయులు, ఉప సర్పంచ్ దండు అజయ్, ఆలయ కమిటీ సభ్యులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# అంగరంగ వైభవంగా శ్రీ సీతారామచంద్ర స్వామి వారి కళ్యాణ మహోత్సవం

చిన్నంబావి మార్చి 27 (ప్రజాజ్యోతి) చిన్నంబావి మండలం గూడెం గ్రామంలో శ్రీ సీతారాముల దేవస్థానంలో శ్రీరామనవమి సందర్భంగా సీతారాముల కళ్యాణం అంగరంగ వైభవంగా జరిగింది. దేవాదాయ కమిటీ ఆధ్వర్యంలో రొడ్డ బిచ్చన్న, మేకల సతీష్ అధ్యక్షతన నిర్వహించిన ఈ వేడుకలను బిఆర్ఎస్ సీనియర్ నాయకుడు తోట బాలకృష్ణ సలహాదారునిగా ముందుండి నడిపించారు.ఈ సందర్భంగా భారీగా తరలివచ్చిన భక్తుల సమక్షంలో అర్చకులు వేదమంత్రాల నడుమ సీతారాముల కల్యాణాన్ని శాస్త్రోక్తంగా నిర్వహించారు. కళ్యాణ మండపంలో సీతారాముల విగ్రహాలను అందంగా అలంకరించి, రాములవారు సీతమ్మవారి మెడలో తాళి కట్టిన పవిత్ర ఘట్టాన్ని భక్తులు భక్తిశ్రద్ధలతో వీక్షించారు.సర్పంచ్ కొత్త వెంకట్ రెడ్డి, జయశ్రీ రాములవారి వైపు కూర్చోగా, జనార్ధన్, నిర్మల దంపతులు సీతమ్మవారి వైపు కూర్చొని కల్యాణ కార్యక్రమంలో పాల్గొన్నారు. అనంతరం దేవాదాయ కమిటీ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించి భక్తులకు ప్రసాదం పంపిణీ చేశారు.ఈ వేడుకలకు ఉపసర్పంచ్, వార్డ్ సభ్యులు, గ్రామ పెద్దలు, మహిళలు, యువ నాయకులు మరియు భక్తులు పెద్ద సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.



# మఖ్తల్ లో కన్నుల పండుగగా శ్రీ సీతారాములోరి కళ్యాణోత్సవం

-శ్రీరామ నామ స్మరణతో మారుమ్రోగిన మఖ్తల్ పట్టణం

మఖ్తల్ నియోజకవర్గ ప్రతినిధి, మార్చ్ 27 (ప్రజా జ్యోతి): శుక్రవారం శ్రీ రామనవమి పర్వదినాన్ని పురస్కరించుకొని నారాయణపేట జిల్లా మఖ్తల్ పట్టణంలోని అతి పురాతనమైన శ్రీ పడమటి ఆంజనేయ స్వామి ఆలయ ప్రాంగణంలోని రాంలీలా మైదానంలో వేలాది మంది భక్తుల మధ్య శ్రీ సీతారాములోరి కళ్యాణోత్సవం కన్నుల పండగగా నిర్వహించారు. సీతారాముల కళ్యాణం సందర్భంగా స్థానిక ఎమ్మెల్యే మంత్రి వాకిటి శ్రీహరి తమ్ముడు వాకిటి రాధా శేషగిరి, బికేఆర్ ఫౌండేషన్ అధినేత బాలకృష్ణారెడ్డి దంపతులు శ్రీ పడమటి ఆంజనేయ స్వామి దేవాలయంలో పూజలు నిర్వహించి శ్రీ సీతారాముల వారికి పట్టు వస్త్రాలు ముత్యాల తలంబ్రాలు సమర్పించి కళ్యాణోత్సవంలో పాల్గొన్నారు శ్రీ సీతారాముల వారి కళ్యాణోత్సవం వేదపండితులు విద్వాన్ కే.రాఘవేంద్ర చారి మంత్రోచ్ఛారణలతో వేలాదిమంది భక్తుల మధ్య కన్నుల పండుగగా జరిగింది. రాంలీలా మైదానంలో చలువ పందిరి కింద శ్రీ పడమటి ఆంజనేయ స్వామి ఆలయ ధర్మకర్త ప్రాణేశా చారి దంపతులచే నిర్వహించి నశ్రీ సీతారాములోరి కల్యాణోత్సవాన్ని కనులార తిలకించేందుకు మహిళలు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. సీతారాముల కళ్యాణోత్సవంలో మాజీ ఎమ్మెల్యే చిట్టెం రాంమోహన్ రెడ్డి,బిజెపి రాష్ట్ర నాయకులు బి. కొండయ్య పాల్గొని స్వామివారిని దర్శనం చేసుకున్నారు. కళ్యాణ మహోత్సవానికి విచ్చేసిన వేలాది మంది భక్తులు స్వామివారిని దర్శనం చేసుకుని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. సీతారాముల కళ్యాణోత్సవం సందర్భంగా రాంలీలా మైదానంలో అంత రామనామ స్మరణతో మారుమ్రోగడంతో మఖ్తల్ పట్టణంలో ఆధ్యాత్మిక శోభ సంతరించుకుంది. ఇట్టి కళ్యాణ మహోత్సవంలో మున్సిపల్ చైర్మన్ వాకిటి



మానస హనుమంతు,మున్సిపల్ కౌన్సిలర్లు, ఆలయ ఈవో, సీఐ రాంలాల్ రాథోడ్ ఎస్సై భాగ్యలక్ష్మి రెడ్డి,రేవతి ఆలయ సిబ్బంది వేలాదిమంది భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# మఖ్తల్ లో కన్నుల పండుగగా శ్రీ సీతారాములోరి కళ్యాణోత్సవం

-శ్రీరామ నామ స్మరణతో మారుమ్రోగిన మఖ్తల్ పట్టణం

మఖ్తల్ నియోజకవర్గ ప్రతినిధి, మార్చ్ 27 (ప్రజా జ్యోతి): శుక్రవారం శ్రీ రామనవమి పర్వదినాన్ని పురస్కరించుకొని నారాయణపేట జిల్లా మఖ్తల్ పట్టణంలోని అతి పురాతనమైన శ్రీ పడమటి దంపతులు శ్రీ పడమటి ఆంజనేయ స్వామి దేవాలయంలో పూజలు నిర్వహించి శ్రీ సీతారాముల వారికి పట్టు వస్త్రాలు ముత్యాల తలంబ్రాలు సమర్పించి కళ్యాణోత్సవంలో పాల్గొన్నారు శ్రీ సీతారాముల వారి తిలకించేందుకు మహిళలు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. సీతారాముల కళ్యాణోత్సవంలో మాజీ ఎమ్మెల్యే చిట్టెం రాంమోహన్ రెడ్డి,బిజెపి రాష్ట్ర నాయకులు బి. కొండయ్య పాల్గొని స్వామివారిని దర్శనం చేసుకున్నారు.





ఆంజనేయ స్వామి ఆలయ ప్రాంగణంలోని రాంలీలా మైదానంలో వేలాది మంది భక్తుల మధ్య శ్రీ సీతారాములోరి కళ్యాణోత్సవం కన్నుల పండగగా నిర్వహించారు. సీతారాముల కళ్యాణం సందర్భంగా స్థానిక ఎమ్మెల్యే మంత్రి వాకిటి శ్రీహరి తమ్ముడు వాకిటి రాధా శేషగిరి, బికేఆర్ ఫౌండేషన్ అధినేత బాలకృష్ణారెడ్డి కళ్యాణోత్సవం వేదపండితులు విద్వాన్ కే.రాఘవేంద్ర చారి మంత్రోచ్ఛారణలతో వేలాదిమంది భక్తుల మధ్య కన్నుల పండుగగా జరిగింది. రాంలీలా మైదానంలో చలువ పందిరి కింద శ్రీ పడమటి ఆంజనేయ స్వామి ఆలయ ధర్మకర్త ప్రాణేశా చారి దంపతులచే నిర్వహించిన శ్రీ సీతారాములోరి కల్యాణోత్సవాన్ని కనులార కళ్యాణ మహోత్సవానికి విచ్చేసిన వేలాది మంది భక్తులు స్వామివారిని దర్శనం చేసుకుని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. సీతారాముల కళ్యాణోత్సవం సందర్భంగా రాంలీలా మైదానంలో అంత రామనామ స్మరణతో మారుమ్రోగడంతో మఖ్తల్ పట్టణంలో ఆధ్యాత్మిక శోభ సంతరించుకుం

# ఘనంగా శ్రీరామనవమి వేడుకలు - భక్తులతో కిటికీటలాడిన దేవాలయాలు.

వీపనగండ్ల ప్రజా జ్యోతి రిపోర్టర్. మండల కేంద్రంతో పాటు వివిధ గ్రామాలలో శ్రీరామనవమి వేడుకలను భక్తిశ్రద్ధలతో శుక్రవారం రోజు ఘనంగా నిర్వహించారు ఉదయం నుంచి







దేవాలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించి భక్తులు పెద్ద సంఖ్యలో హాజరై స్వామివారిని దర్శించుకున్నారు. మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు సమ్మిరెడ్డి రవీందర్ రెడ్డి దంపతులు మరియు నక్క బుడ్డయ్య దంపతులు శ్రీ సీతారాముల కల్యాణ మహోత్సవంలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు ఈ సందర్భంగా పండితులు వేదమంత్రోచరణల మధ్య స్వామి వారి కళ్యాణాన్ని వైభవంగా నిర్వహించారు. గ్రామాలలో భజనలు మహిళలు మంగళహారతులు ఇచ్చి పిల్లలు సాంప్రదాయ వేషాధారణాలలో పాల్గొని వేడుకలను మరింత శోభను తీసుకొచ్చారు శ్రీరామనవమి సందర్భంగా అన్నదాన కార్యక్రమాలు నిర్వహించి భక్తులకు ప్రసాదాలు పంపిణీ చేశారు పానకాలు బెల్లం నీరు చల్లని పానీయాలు పంపిణీ చేసి భక్తులకు సౌకర్యాలు కల్పించారు దేవాలయాలు భక్తులతో కిటకిటలాడగా గ్రామ పెద్దలు యువత మహిళలు పెద్ద ఎత్తున పాల్గొని పండుగను ఆనంద ఉత్సవాలతో జరుపుకున్నారు ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు ప్రజలు భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# సిర్సనగండ్లలో సీతారాముల కల్యాణోత్సవం





నాగర్ కర్నూల్ మార్చ్ 27 (ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి) చారిత్రాత్మక పుణ్యక్షేత్రమైన సిర్సనగండ్లలో శ్రీరామ నవమి వేడుకలు కన్నుల పండువగా జరిగాయి. లోక కల్యాణం కోసం జరిగిన సీతారాముల కల్యాణోత్సవంలో పర్యాటక, సాంస్కృతిక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు, అచ్చంపేట ఎమ్మెల్యే వంశీకృష్ణ పాల్గొన్నారు.ఆలయానికి చేరుకున్న వారికి అర్చకులు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. ప్రభుత్వం తరపున స్వామివారికి పట్టువస్త్రాలను, ముత్యాల తలంబ్రాలను సమర్పించారు.అనంతరంస్వామి వారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. వేద మంత్రోచ్చారణలు, మంగళవాయిద్యాల మధ్య అర్చకులు సీతారాముల కల్యాణాన్ని శాస్త్రోక్తంగా నిర్వహించారు. ఈ వేడుకను తిలకించడానికి జిల్లా నలుమూలల నుంచి భక్తులు భారీగా తరలి వచ్చారు. జై శ్రీరామ్ నామస్మరణతో ఆలయ ప్రాంగణం మారుమోగింది. దక్షిణ అయోధ్యగా తీర్చిదిద్దుతాం: మంత్రి జూపల్లి పూజా కార్యక్రమాల అనంతరం మంత్రి జూపల్లి కృష్ణారావు మాట్లాడుతూ.. సిర్సనగండ్ల క్షేత్రానికి ఉన్న విశిష్టతను కాపాడుతూ, భక్తులకు అన్ని రకాల సౌకర్యాలు కల్పించేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ పుణ్యక్షేత్రాన్ని పర్యాటక పరంగా కూడా అభివృద్ధి చేస్తామని ఆయన పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, ఆలయ కమిటీ సభ్యులు, అధికారులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# బెక్కెంలో శ్రీరామనవమి మహోత్సవ వేడుకలు

చిన్నంబావి, మార్చి 27 (ప్రజాజ్యోతి) చిన్నంబావి మండలంలోని బెక్కెం గ్రామం నేలబిల్కులో ఉన్న శ్రీరాముల వారి ఆలయంలో శ్రీరామనవమి సందర్భంగా సీతారాముల కల్యాణోత్సవం ఘనంగా నిర్వహించారు. లోక కళ్యాణం కోసం నిర్వహించిన ఈ వేడుకలు భక్తుల సందడి మధ్య కన్నుల పండువగా సాగాయి.గ్రామ సర్పంచ్ బొందిలి









కమలాభాయ్ కమల్ సింగ్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి బీజేపీ రాష్ట్ర నాయకులు బొందిలి ధారాసింగ్ దంపతులు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఆలయానికి వచ్చిన వారికి అర్చకులు సాంప్రదాయబద్ధంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ధారాసింగ్ దంపతులు స్వామివారికి పట్టువస్త్రాలు, ముత్యాల తలంబ్రాలు సమర్పించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. వేదమంత్రోచ్చారణలు, మంగళ వాయిద్యాల మధ్య అర్చకులు శాస్త్రోక్తంగా కల్యాణాన్ని నిర్వహించారు.భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని "జై శ్రీరామ్" నామస్మరణతో ఆలయ ప్రాంగణాన్ని మారుమోగించారు.కార్యక్రమంలో సర్పంచ్ దంపతులు, గ్రామ పెద్దలు, స్థానిక తాజా మాజీ ప్రజాప్రతినిధులు,ఆలయ కమిటీ సభ్యులు,మహిళల,యువకులు తదితరులు పాల్గొన్నారు.

# సీతారాముల కల్యాణం మహోత్సవం

తెలంగాణ రాష్ట్ర టిపిసిసి సభ్యులు చింతలపల్లి జగదీశ్వర్ రావు

కొల్లాపూర్ మార్చి 27 ప్రజా జ్యోతి కొల్లాపూర్ అసెంబ్లీ అసెంబ్లీ నియోజకవర్గంలో ఉన్న గ్రామలో శుక్రవారం రోజు భక్తులు సీతారామ కళ్యాణ మహోత్సవములు. అంగరంగ వైభోగంగా వేడుకల సీతారాముల కల్యాణం మహోత్సవం సందర్భంగా, గ్రామల ప్రజలకు శ్రీరామనవమి శుభాకాంక్షలు తెలిపిన తెలంగాణ టీపీసీసీ సభ్యులు చింతలపల్లి జగదీశ్వరరావు, గ్రామలలో రైతులకు మంచి పంటలూ పండుతూ.ఆయురాఆరోగ్యాలతో సుఖసంతోషలతో గ్రామ అభివృద్ధి చెందాలని ఆ సీతారాముల ఆశీర్వాదాలు ఎల్లవేళలా గ్రామాల రైతులకు ఉండాలని భగవంతుని వేడుకున్న చింతలపల్లి జగదీశ్వరరావు, గ్రామ ప్రజలు పెద్దలు సీతారాముల కల్యాణం మహోత్సవంని గ్రామాలలో చిన్న పెద్ద తేడా లేకుండా అందరూ కలిసి శ్రీరామ కళ్యాణ మహోత్సవంని అంగరంగ వైభవంగా, గ్రామ పెద్దలు ప్రజలు యూత్ అందరూ కలిసి పెద్ద ఎత్తున పాల్గొని ఈ పండుగను సంతోషంగా జరుపుకుంటారు, అనంతరం కాంగ్రెస్ పార్టీ జెండా తన భుజాలపై వేసుకుని ఉపవాసాలు ఉండి పార్టీ తరపున పోటీ



చేసే అవకాశం ఉందని అప్పట్లో కొల్లాపూర్ నియోజక వర్గంలో కాంగ్రెస్ పార్టీ. కొల్లాపూర్ గడ్డ పైన మన ఊరు మన పోరు కాంగ్రెస్ పార్టీ ప్రోగ్రామ్ను భారతదేశంలోనే తెలిసే విధంగా, లక్షలాది మందితో పెద్ద ఎత్తున ప్రోగ్రామును సక్సెస్ చేసిన భగీరథుడు చింతలపల్లి జగదీశ్వర్ రావు. అదేవిధంగా భారత్ జోడో యాత్రకు కొల్లాపూర్ నుండి 1.000 వెహికల్ తో పెద్ద ఎత్తున తెలంగాణ బార్డర్లో అడుగుపెడుతున్న ఏఐసీసీ అధ్యక్షులు రాహుల్ గాంధీకి, ఘన స్వాగతం పలికిన రథ సారథి చింతలపల్లి జగదీశ్వరరావు. కొల్లాపూర్ నియోజక వర్గంలో కాంగ్రెస్ పార్టీకి చెందిన నాయకులు కార్యకర్తలకు ముందు వెనుక బాధ్యత వహిస్తూ కార్యకర్తలకు, సర్దిచెప్పి వారిని సభలకు తరలించి కాంగ్రెస్ పార్టీకి ఊపు అందించిన మహారథి భగీరథుడు జగదీశ్వర్ రావు. కాంగ్రెస్ పార్టీలో పని చేస్తున్న కార్యకర్తలకు మంచి చెడ్డ అన్ని సర్వస్వం ఆయనే భరించి. పార్టీని బలోపేతం చేయడానికి తన జీవితాన్ని అంకితం చేశారు, అలాంటి మహానుభావునికి కాంగ్రెస్ పార్టీ అధిష్టానం గుర్తించకపోవడం కొల్లాపూర్ ప్రజలు జీర్ణించుకోలేకపోతున్నారు.

# మంచాలకట్ట గ్రామంలో సీతారాముల కళ్యాణోత్సవం

కొల్లాపూర్ మార్చి 27 ప్రజా జ్యోతి పెంట్లవెల్లి మండల పరిధిలో ఉన్న మంచాలకట్ట గ్రామంలో శ్రీరామ నవమి వేడుకల సందర్భంగా ఆంజనేయ స్వామి టెంపుల్ ఆవరణలో స్వామివారి ఆశీస్సులు తీసుకుంటున్న బిఆర్ఎస్ పార్టీ నాయకులు. శ్రీరామ నవమి వేడుకలు లోక కళ్యాణం కోసం జరిగిన సీతారాముల కళ్యాణం. ధర్మాన్ని కాపాడేందుకు తండ్రి మాట జవదాటకుండా 12 సంవత్సరాలు వనవాసం ఒక్క సంవత్సరం అజ్ఞాతవాసం చేసిన చేసి తిరిగి అయ్యోధ్యకు వచ్చిన,సీతారాములకు శ్రీరామనవమి రోజున సీతారాములకు కళ్యాణం, సీతారాముల వారి జీవితాన్ని ప్రజల కోసం ఎన్నో త్యాగం చేసిన ప్రజాపాలకుడు లోక కళ్యాణం కోసం ఎన్నో త్యాగాలు చేసిన పవిత్ర బంధం సీతారాముల బంధం ఆదర్శం,శుక్రవారం రోజు మంచాలకట్ట గ్రామలో డిప్యూటీ సర్పంచ్ సంఘముని శివయ్య ఆధ్వర్యంలో, స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించి ఆంజనేయ స్వామి దేవాలయంలో మా గ్రామ ప్రజలను చల్లగా చూడవయ్యా రామయ్య అని వేడుకుంటున్న ఉపసర్పంచ్. శ్రీరామ నవమి సందర్భంగా మంచాలకట్ట గ్రామ ప్రజలను పెద్దలు చిన్నలను పాడిపంటలతో సుఖశాంతులతో ఎల్లవేళలా కాపాడాలని కోరుతూ కరుణించాలని అర్చకులతో పూజలు జరిపించి, అదేవిధంగా ఆంజనేయ స్వామిని వేడుకుంటున్న బిఆర్ఎస్ పార్టీ జిల్లా యువ నాయకులు& ఆర్ఎస్పి ఫౌండేషన్ తెలంగాణ రాష్ట్ర బోర్డు డైరెక్టర్ కారంగి బ్రహ్మయ్య శ్రీరామ నవమి సందర్భంగా సీతా రాముల లోక కళ్యాణం అంగరంగ వైభోగంగా జరిగిన సందర్భంగా అర్చకులతో తీర్థప్రసాదాలు అందుకుంటున్న దృశ్యం, మంచాలకట్ట మాజీ సర్పంచ్ విజయ్ స్వామివారిని మాగ్రామ ప్రజలను చల్లగా ఆశీర్వదించండి రామయ్య తండ్రి భక్తుడ ఆంజనేయ స్వామి అని వేడుకుంటున్న మాజీ సర్పంచ్ విజయ్. కార్యక్రమంలో. బిఆర్ఎస్ పార్టీ నాయకులు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



## పేదలకు వరం ముఖ్యమంత్రి సహాయ నిధి

కాంగ్రెస్ సీనియర్ నాయకులు ముద్దబోయిన వెంకన్న



**రాయపర్తి మార్చి 27 ప్రజా జ్యోతి :** పాలకుర్తి నియోజకవర్గ శాసనసభ్యురాలు హనుమాండ్ల యశస్విని ,రాజా రాంమోహన్ రెడ్డి ఆదేశాల మేరకు సీఎం రిలీఫ్ ఫండ్స్ చెక్కులను శుక్రవారం లబ్ధిదారులకు పంపిణీ చేసిన మండల సీనియర్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ముద్రబోయిన వెంకటేశ్వర్లు. వరంగల్ జిల్లా రాయపర్తి మండలం తిరుమలాయపల్లి గ్రామానికి చెందిన వివిధ అనారోగ్య కారణాల తో ప్రవేటు ఆసుపత్రిలో చికిత్స పొందగా సీఎం సహాయ నిధి నుండి లబ్ధి పొందిన వారి వివరాలు తాళ్లపల్లి వెంకటలక్ష్మి 60,000, అన్నపు శంకరమ్మ 16,000, గడ్డం సోమనర్సయ్య 30,000, పొడి శెట్టి సంతోష్- 58,000, ఈ కార్యక్రమంలో మండలం బీసీ సెల్ అధ్యక్షుడు మచ్చ కుమారస్వామి ,వశపాక ఎల్లయ్య, జీనుగు సోమిరెడ్డి, శీల ఎల్లారెడ్డి ,భాషబోయిన ఎల్లయ్య ,వశపాక నరసయ్య తదితరులు పాల్గొన్నారు.

## కేశవాపురంలో పర్యావరణ హిత సీతారాముల కళ్యాణం

మోదుగ ఆకుల్లో ప్రసాద వితరణ



**రాయపర్తి, మార్చి 27 ప్రజా జ్యోతి :** పర్యావరణ పరి రక్షణే లక్ష్యంగా వరంగల్ జిల్లా రాయ పర్తి మండలంలోని కేశవాపు రం గ్రామంలో శ్రీ సీతారా ముల కళ్యాణ మహోత్సవాన్ని శుక్రవారం ఆదర్శవంతంగా నిర్వహించారు. ప్రభుత్వం చేపట్టిన 99 రోజుల ప్లాస్టిక్ నిషేధ కార్యాచరణ ప్రణాళిక లో భాగంగా, ఈ వేడుకల్లో ప్లాస్టిక్ రహిత విధానాన్ని అమలు చేస్తూ ప్రజలకు అవగాహన కల్పించారు. **మోదుగ ఆకులే ప్రత్యామ్నాయం :** సాధారణంగా పండుగలు, శుభకార్యాల్లో ప్లాస్టిక్ ప్లేట్లు, కవర్ల వాడకం ఎక్కువగా ఉంటుంది. అయితే, కేశవాపురంలో దీనికి భిన్నంగా పాత పద్ధతులను గుర్తు చేస్తూ, భక్తులకు మోదుగ ఆకుల్లోనే ప్రసాదాన్ని పంపిణీ చేశారు. ప్లాస్టిక్ వాడకం వల్ల పర్యావరణానికి, ఆరోగ్యానికి కలిగే ముప్పును వివరిస్తూ గ్రామస్తులను చైతన్యపరిచారు.

**పాల్గొన్న ప్రముఖులు :** ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ గుజ సుధాకర్, ఉప సర్పంచ్ చెదలు బిక్షపతి, సామాజిక ఉద్యమకారుడు మరియు 6వ వార్డు సభ్యుడు చిలుమల్ల కృష్ణ పాల్గొన్నారు. వారితో పాటు గర్వందుల భాస్కర్, పొగాకు యాకన్న, అనంతుల శ్రీనివాస్, గౌని యాకన్న, బొలగాని అంజయ్య, ఒగ్గుల సురేష్, సతీష్, కరోబార్ దేవేందర్ మరియు గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని ఈ పర్యావరణ హిత కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## ఉత్సవ కమిటీ ఆహ్వానం మేరకు కళ్యాణ మహోత్సవంలో పాల్గొన్న మాజీ మంత్రి ఎర్రబెల్లి



**రాయపర్తి మార్చ్ 27 ప్రజా జ్యోతి :** వరంగల్ జిల్లా రాయపర్తి మండలం కొత్తూరుగ్రామంలో స్థానిక గ్రామ ప్రజలు, ఉత్సవా కమిటీ ఆహ్వానం మేరకు శ్రీ సీతారాముల కళ్యాణం లో ముఖ్య అతిధిగా పాల్గొని ప్రజలందరికి శ్రీరామనవమి పండుగ శుభాకాంక్షలు తెలిపిన. రాష్ట్ర మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు.ఫౌండేషన్ చైర్మన్, బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులుపరుపటి శ్రీనివాస్ రెడ్డి.మరియు రాయపర్తి మండల పార్టీ అధ్యక్షులు మునవత్ నర్సింహా నాయక్ మాజీ ఎంపీపీ జినుగు అనిమి రెడ్డి, మాజీ జడ్పీటీసీ రంగు కుమార్ గౌడ్, మండల పార్టీ ప్రధాన కార్యదర్శి పూస మధు రాష్ట్ర ఎస్టీ యూనియన్ ఉపాధ్యక్షులు సురేందర్ రాథోడ్,మండల పార్టీ నాయకులు లేతకుల రంగా రెడ్డి, కర్ర రవీందర్ రెడ్డి, బద్దం వేణుగోపాల్ రెడ్డి, ఐత రామ్ చందర్, సంకినేని ఎల్లస్వామి, చందు రామ్, చందు సతీష్, ఉబ్బని సింహాద్రి, చిలువేరు సాయి గౌడ్, ఉపేందర్, పుల్ల ఎల్లగౌడ్, ఐత రవి, జీవన్, చందు లక్ష్మన్, ఐత జంపి స్థానిక నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# వైభవంగా సీతారాముల కళ్యాణం





## దేవాలయాల సందర్శనలో ఎమ్మెల్యే నాయిని

**హనుమకొండ జిల్లా ప్రతినిధి, మార్చి 27, (ప్రజా జ్యోతి) :** వరంగల్ పశ్చిమ నియోజకవర్గంలో శ్రీ సీతారాముల కళ్యాణోత్సవ వేడుకలు అత్యంత వైభవంగా, భక్తిశ్రద్ధల మధ్య నిర్వహించబడ్డాయి. లోకక్షేమం, శాంతి, సమృద్ధి కోసం నిర్వహించే ఈ పవిత్ర వేడుకల్లో నియోజకవర్గ శాసన సభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే పలు దేవాలయాలను సందర్శించి, సీతారాముల కళ్యాణ మహోత్సవాలలో పాల్గొన్నారు. సంప్రదాయబద్ధంగా అర్చకులు వేదమంత్రాల నడుమ శ్రీ సీతారాముల కళ్యాణాన్ని ఘనంగా నిర్వహించగా, భక్తులు పెద్ద సంఖ్యలో హాజరై దివ్యదర్శనం పొందారు.అనంతరం ఎమ్మెల్యే స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, లోకకళ్యాణార్థం జరిగే సీతారాముల కళ్యాణం ప్రతి ఇంటికి శుభశాంతులు తీసుకురావాలని ఆకాంక్షించారు. ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఐశ్వర్యంతో ఉండాలని శ్రీ సీతారామచంద్రుల దివ్య ఆశీస్సులు కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ప్రజాప్రతినిధులు, కాలనీ పెద్దలు, నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# హైటెక్ నిఘా..వినూత్న సైన్ బోర్డులు..!







- ప్రమాదాలకు చెక్ పెడుతున్న సంగెం ఎస్సై వంశీకృష్ణ టీమ్...
- వేగానికి కళ్లెం ప్రాణానికి కవచం..పోలీసుల వినూత్న ప్రయోగం సక్సెస్

**సంగెం, మార్చి 27 (ప్రజాజ్యోతి) :** వరంగల్ జిల్లా సంగెం మండలంలో పెరుగుతున్న రోడ్డు ప్రమాదాలను అరికట్టేందుకు ఎస్సై వంశీకృష్ణ ఆధునిక సాంకేతికతతో కూడిన సైన్ బోర్డులను వినూత్న అవగాహన కార్యక్రమాలను శుక్రవారం రోజున డిసిపి అంకిత్ కుమార్,ఏసీపీ వెంకటేష్,సిఐ రాజగోపాల్ చేతుల మీదుగా ప్రారంభించారు.

ఈ సందర్భంగా డీసీపీ అంకిత్ కుమార్ మాట్లాడుతూ..రోడ్డు భద్రత ప్రతి ఒక్కరి బాధ్యత అని తెలిపారు.వాహనదారులు ట్రాఫిక్ నిబంధనలు పాటిస్తేనే ప్రమాదాలను తగ్గించగలమని అన్నారు.అనంతరం సైన్ బోర్డుల ప్రాముఖ్యతను వివరించారు.రోడ్ల పై ప్రమాదాలకు కారణమయ్యే అంశాలను దృష్టిలో ఉంచుకుని ఈ బోర్డులను రూపొందించామని తెలిపారు.ఈ సైన్ బోర్డులు వాహనదారులకు హెచ్చరికలు,సూచనలు ఇస్తూ అప్రమత్తం చేయడం ద్వారా ప్రమాదాలను తగ్గించడంలో కీలక పాత్ర పోషిస్తున్నాయని ముఖ్యంగా వేగ నియంత్రణ,మలుపులు,ప్రమాదకర ప్రాంతాల వద్ద వీటి ఉపయోగం ఎంతో ఉందని అధికారులు పేర్కొన్నారు.ఇంతకుముందు పోలీసులు ప్రవేశపెట్టిన 3డీ వెహికల్ నమూనా కూడా మంచి స్పందన పొందిందని,దానివల్ల వాహనదారులు ముందుగానే జాగ్రత్తలు తీసుకుంటూ ప్రమాదాలను నివారిస్తున్నారని తెలిపారు.ఈ వినూత్న చర్యలను చూసిన వాహనదారులు పోలీసులపై ప్రశంసలు కురిపిస్తున్నారు.ప్రజల ప్రాణాలను కాపాడే దిశగా పోలీసులు తీసుకుంటున్న ఈ చర్యలు అభినందనీయమని మండల ప్రజలు అభిప్రాయపడుతున్నారు.భవిష్యత్తులో మరిన్ని అవగాహన కార్యక్రమాలు నిర్వహించి రోడ్డు ప్రమాదాలను పూర్తిగా తగ్గించే లక్ష్యంతో ముందుకు సాగుతున్నామని పోలీసులు తెలిపారు.

## రాయపర్తి మండలంలో అంగ రంగ వైభవంగా

# సీతారాముల కళ్యాణోత్సవాలు

- ఆధ్యాత్మిక శోభతో నిండిపోయిన గ్రామాలు
- మండలంలోని గ్రామాలలో మాజీ మంత్రి ఎర్రబెల్లి దేవాలయాల సందర్శన కళ్యాణాలకు హాజరు
- వందలాదిగా తరలిన భక్తులు ప్రజలు
- మహిళల మంగళహారతులు
- డీజేల మోతలు, బాండు సన్నాయి, వాయిద్యాలు
- చలువ పందిరులు అన్నదాన కార్యక్రమాలు







**రాయపర్తి మార్చి 27 ప్రజా జ్యోతి :** వరంగల్ జిల్లా రాయపర్తి మండలంలోని పలు గ్రామాలలో శుక్రవారం శ్రీరామనవమి పర్వదినం సందర్భంగా సీతారామచంద్రస్వామి కళ్యాణ మహోత్సవాలు అంగరంగ వైభవంగా ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు, ఎస్ ఆర్ ఆర్ ఫౌండేషన్ చైర్మన్ ,బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు శ్రీనివాస్ రెడ్డి తో కలిసి కొత్తూరు, పెరిక వేడు , కొండాపురం, సన్నూరు, గ్రహేలు పెళ్లి ఆరెగూడెం గ్రామాల దేవాలయాల సందర్శించి కళ్యాణ మహోత్సవాన్ని తిలకించిన మండల ప్రజలకు శుభాకాంక్షలు తెలిపిన మాజీ మంత్రి. బిఆర్ఎస్ కార్యకర్తలు ప్రజలు. రాయపర్తి మండల కేంద్రంలోని సుమారు 600 సంవత్సరాల చరిత్ర గల సీతారామచంద్రస్వామి దేవాలయంలో శుక్రవారం శ్రీరామనవమి కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. సందర్భంగా తిరుమల తిరుపతి దేవస్థానం ద్వారా వచ్చిన పట్టు వస్త్రాలను స్వామివారికి అలంకరించారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి పాల్గొని పూజాది కాలను తిలకించారు. ఆలయ పూజారులు ఆయనకు స్వాగతం పలికారూ నియోజకవర్గంలోని ప్రజలందరూ సుఖ సంతోషాలు అష్టైశ్వర్యాలుతో ఉండాలని భగవంతుని ప్రార్థించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ పూజారులు రంగాచార్యులు, రామకృష్ణమాచార్యులు, రమణాచార్యులు, శ్రీనివాసాచార్యులు శ్రీధరాచార్యులు, వెంకటరత్నమాచార్యులు గ్రామ సర్పంచ్లు వివిధ గ్రామాల మండల స్థాయి, గ్రామస్థాయి, కార్యకర్తలు మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



## కల్లెడలో పేద కుటుంబానికి చేయూత

**పర్వతగిరి, మార్చి 27 (ప్రజాజ్యోతి) :**

పర్వతగిరి మండలం కల్లెడ గ్రామంలో ఆదర్శ సేవా సమితి చినపాక పులమ్మకు ?5,000 ఆర్థిక సహాయం అందించింది. భర్త లేకుండా ఇద్దరు కుమార్తెలతో కష్టాల్లో జీవిస్తున్న ఆమె పరిస్థితిని గమనించి సమితి సభ్యులు సహాయం చేశారు. సమాజంలో అవసరమైన వారికి చేయూత ఇవ్వాలని వారు పిలుపునిచ్చారు.

# సిరి కళ్యాణపు బొట్టుతో వైభవంగా సీతారాముల కళ్యాణం







**హనుమకొండ, మార్చి 27 (ప్రజా జ్యోతి) :** చారిత్రిక రుద్రేశ్వర స్వామి వేయి స్తంభాల దేవాలయంలో శ్రీ సీతారాముల కళ్యాణ బ్రహ్మోత్సవాలు అంగరంగ వైభవంగా నిర్వహించబడ్డాయి. శ్రీరామనవమి సందర్భంగా జరిగిన ఈ దివ్య కల్యాణ మహోత్సవం భక్తులను భక్తి పారవశ్యంలో ముంచెత్తింది.పురాణాల ప్రకారం త్రేతాయుగంలో చైత్ర శుద్ధ నవమి రోజున పునర్వసు నక్షత్రం, కర్కాటక లగ్నంలో అభిజిత్ ముహూర్తంలో శ్రీరాముడు జన్మించాడని విశ్వసిస్తారు. నవమి తిథి ప్రాముఖ్యతను వివరించే ఆధ్యాత్మిక వేత్తలు "9" సంఖ్య పరమాత్మ తత్వాన్ని సూచిస్తుందని చెబుతారు.ఆదర్శ దాంపత్యానికి ప్రతీకలైన సీతారాములు, జీవితాంతం ఏకపత్నీవ్రతాన్ని పాటించిన శ్రీరాముని గుణగణాలు మానవజాతికి స్ఫూర్తిదాయకమని భక్తులు భావిస్తున్నారు. ప్రతి సంవత్సరం శ్రీరామనవమి రోజున ఈ కళ్యాణాన్ని ఇంటి పెళ్లిలా జరుపుకోవడం ఆనవాయితీగా కొనసాగుతోందిఈ సందర్భంగా వేద మంత్రాల నడుమ స్వామివారికి మంగళస్నానాలు నిర్వహించి, కళ్యాణ వేదికపై ప్రతిష్టించారు. విశ్వక్సేన పూజ, స్వస్తి వాచకం అనంతరం యాగశాలలో నవగ్రహ మహాసుదర్శన హోమం నిర్వహించి పూర్ణాహుతితో కళ్యాణ క్రతువును ప్రారంభించారు.మంగళాష్టక పఠనాల మధ్య సరిగ్గా మధ్యాహ్నం 12 గంటలకు జీలకర్ర-బెల్లం (గుడజీరక దారణం) నిర్వహించారు. అనంతరం మాంగల్యధారణ, పాదప్రక్షాళన, పుష్పార్చన కార్యక్రమాలు ఘనంగా జరిగాయి. మహిళలు మంగళ హారతులు ఇచ్చి, వడపప్పు, బెల్లం పానకం నివేదించారు.ఈ మహోత్సవానికి ప్రముఖ ఆధ్యాత్మిక వేత్తలు ఎస్. రవీంద్రనాథ్, అనురాధ దంపతులు, న్యాయవాది కర్రె రవీంద్రనాథ్, శ్రీరాముల అనిల్ కుమార్ ఉభయ దాతలుగా వ్యవహరించారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం తరపున వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి పట్టు వస్త్రాలు సమర్పించారు. వేలాది మంది భక్తులకు అన్నప్రసాదం పంపిణీ చేయగా, టీటీడీ సౌజన్యంతో భజన కార్యక్రమాలు నిర్వహించారు. వైదిక కార్యక్రమాలను కృష్ణసాయి శర్మ, మణికంఠ శర్మ అవధాని, ప్రధాన అర్చకులు గంగు ఉపేందర్ శర్మ ఆధ్వర్యంలో నిర్వహించారు.ఈ కళ్యాణ మహోత్సవాన్ని తిలకించిన భక్తజనం పులకించిపోయారు.

### వేయి స్తంభాల దేవాలయంలో భక్తి పారవశ్యంతో శ్రీరామనవమి ఉత్సవాలు

## జల శక్తి మంత్రిత్వ శాఖ కార్యదర్శిని కలిసిన కలెక్టర్



**హనుమకొండ జిల్లా ప్రతినిధి, మార్చి 27, (ప్రజా జ్యోతి):** భారత ప్రభుత్వ జల శక్తి మంత్రిత్వ శాఖ కార్యదర్శి శ్రీ వి.ఎల్. కాంతా రావును హనుమకొండలో హరిత కాకతీయ హోటల్లో శుక్రవారం జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయ్ మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు.ఈ సందర్భంగా వారు జల వనరుల అభివృద్ధి, నీటి సంరక్షణపై చర్చించారు.



## సీతారాముల కళ్యాణంలో ఎమ్మెల్యే రేవూరి

**పరకాల, మార్చి 27, (ప్రజాజ్యోతి) :** శుక్రవారం పరకాల పట్టణంలోని శ్రీ కోదండ రామస్వామి ఆలయము , శ్రీ కుంకుమేశ్వర ఆలయము యందు మరియు నడికూడ మండలం వరికోల్ గ్రామంలో వైభవంగా నిర్వహించిన శ్రీ సీతారామచంద్ర స్వామి కళ్యాణ మహోత్సవంలో ముఖ్య అతిథిగా పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆలయ పూజారులు పూర్ణ కుంభంతో ఘనంగా స్వాగతం పలికారు.అనంతరం పట్టువ స్త్రాలు సమర్పించి, ప్రత్యేక పూజలను నిర్వహించారు. స్వామివారి కళ్యాణ మహోత్సవాన్ని వీక్షించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ శ్రీ సీతారామచంద్ర స్వామి ఆశీస్సులతో పరకాల నియోజకవర్గ ప్రజలు ఎల్లప్పుడూ సుఖసంతోషాలతో ఉండాలని కోరారు.అలాగే స్వామి వారి ఆశీస్సులతో ప్రతి కుటుంబంలో సుఖశాంతులు నెలకొనాలని, ప్రజలు ఆరోగ్యంతో, ఆనందంతో జీవించాలని ఆకాంక్షించారు. మహోత్సవాన్ని భక్తిశ్రద్ధలతో జరుపుకోవాలని ప్రజలకు పిలుపునిచ్చారు.



## శ్రీ సీతారామ కళ్యాణ మహోత్సవ కార్యక్రమంలో ఎమ్మెల్యే



**ఆత్మకూరు, మార్చి 27 (ప్రజాజ్యోతి):** ఆత్మకూరు మండలం గుడెప్పాడ్, ఆత్మకూరు, పెద్దాపురం, అక్కంపేట, నాగయ్య పల్లి గ్రామాల్లో నిర్వహించిన శ్రీ సీతారామచంద్ర స్వామి వారి కళ్యాణ మహోత్సవంలో ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి గారు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. అనంతరం ఆలయ పూజారులు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. ఈ సందర్భంగా శ్రీ సీతారామచంద్ర స్వామి వారికి పట్టు వస్త్రాలు సమర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. శ్రీ సీతారామచంద్ర స్వామి వారి ఆశీస్సులతో పరకాల నియోజకవర్గ ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని ఆకాంక్షిస్తూ అందరికీ శ్రీ రామనవమి శుభాకాంక్షలు తెలిపారు.

## సీతారాముల కళ్యాణంలో ఇనగాల



**పరకాల, మార్చి 27, (ప్రజాజ్యోతి) :** శ్రీరామ నవమి పర్వదినాన్ని పురస్కరించుకుని హనుమకొండ జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు, వరంగల్ కుడా ఛైర్మన్ ఇనగాల వెంకట్రామ్ రెడ్డి జిల్లాలోని పలు మండలాల్లో పర్యటించి, సీతారాముల కళ్యాణ మహోత్సవాల్లో పాల్గొని స్వామివారి కృపకు పాత్రులయ్యారు. పరకాల మండలం మల్లక్కపేట గ్రామంలోని శ్రీ భక్తాంజనేయ ఆలయానికి విచ్చేసిన ఆయనకు అర్చకులు, ఘనస్వాగతం పలికారు. అనంతరం జరిగిన కల్యాణ మహోత్సవంలో పాల్గొని స్వామి వారికి తన చేతుల మీదుగా వస్త్రాలను సమర్పించారు. అనంతరం గుడెప్పాడు గ్రామంలోని ప్రాచీన రామాలయం, ఆత్మకూరు లోని శ్రీ వేణుగోపాల స్వామి ఆలయాల్లో జరిగిన సీతారాముల కళ్యాణానికి హాజరై స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా ఆలయ అర్చకులు ఆయనకు పూర్ణకుంభంతో స్వాగతం పలికి, తీర్థప్రసాదాలు అందజేశారు. ఇనగాల వెంకట్రామ్ రెడ్డి మాట్లాడుతూ, లోక కల్యాణం కోసం రాముడు చూపిన ధర్మ మార్గం అందరికీ ఆదర్శనీయమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు మరియు పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.



# మోత్కూర్‌లో శ్రీరామ నవమి వేడుకలు ఘనంగా నిర్వహణ

మోత్కూరు మార్చి 27 (ప్రజాజ్యోతి)
యాదాద్రి భువనగిరి జిల్లా మోత్కూర్ మున్సిపాలిటీలో శ్రీ రామ నవమి పర్వదినాన్ని పురస్కరించుకొని శ్రీ సీతారాముల వారి కళ్యాణ మహోత్సవాన్ని అత్యంత భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఈ సందర్భంగా స్వామివారి కళ్యాణోత్సవంతో పాటు ఊరేగింపు కార్యక్రమాలు గ్రామంలో భక్తి వాతావరణాన్ని నింపాయి. ఈ వేడుకల్లో మున్సిపల్ చైర్‌పర్సన్ గడ్డం స్వప్న సోమనర్సయ్య, వైస్ చైర్మన్ పల్లెర్ల వెంకన్న



పాల్గొని స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం నిర్వహించిన ఊరేగింపులో పాల్గొని భక్తులతో కలిసి స్వామివారి సేవలో తాము భాగస్వాములయ్యారు. గ్రామ వీధుల గుండా సాగిన ఈ ఊరేగింపులో భక్తులు జై శ్రీరాం నినాదాలతో సందడి చేశారు. డప్పు చప్పుళ్లు, మంగళ వాయిద్యాలతో ఊరంతా పండుగ వాతావరణం నెలకొంది. మహిళలు, యువత, పెద్దలు భక్తి భావంతో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. ఈ సందర్భంగా చైర్‌పర్సన్ గడ్డం స్వప్న సోమనర్సయ్య మాట్లాడుతూ శ్రీరాముని ఆదర్శాలు ప్రతి ఒక్కరూ తమ జీవితంలో ఆచరించాలని కోరారు. సమాజంలో శాంతి, సౌహార్దం నెలకొనాలని ఆకాంక్షించారు. మొత్తంగా మోత్కూర్‌లో శ్రీ రామ నవమి వేడుకలు ఘనంగా, ఉత్సాహభరితంగా నిర్వహించబడుతూ భక్తులంద రికీ ఆధ్యాత్మిక ఆనందాన్ని అందించాయి.

# మోదుగులమల్లెపల్లి గ్రామంలో క్రికెట్ టోర్నీ ప్రారంభం

## బ్యాటుపట్టి ఆట ఆడిన ఎమ్మెల్యే బాలునాయక్

చింతపల్లి మార్చి 27 (ప్రజాజ్యోతి)
చింతపల్లి మండలంలోని మోదుగులమల్లెపల్లి గ్రామంలో శ్రీశ్రీశ్రీ కుర్మాచల సీతారమచంద్ర స్వామి జాతరలో భాగంగా జిల్లాస్థాయి క్రికెట్ టోర్నమెంట్ ని శుక్రవారం దేవరకొండ ఎమ్మెల్యే బాలునాయక్ రిబ్బన కట్ చేసి ప్రారంభించారు.ఈ సందర్భంగా సర్పంచి ముద్దం మల్లేష్ బాలు వేయగా ఎమ్మెల్యే బాలునాయక్ బ్యాటుతో ఆటాడి యువతను ఉత్సహపరిచారు.క్రీడలవల్లన స్నేహ సంబంధాలు పెరుగుతాయని,ఆరోగ్యంగా ఉంటారని పేర్కొన్నారు.క్రీడల్లో గెలుపోటములు సహజమని ఓడిపోయినవారు నిరుత్సాహ పడకుండా గెలుపుకోసం ప్రయత్నం చేయాలన్నారు.ఈ టోర్నీలో గెలుపొందిన జట్టుకు మొదటి బహుమతిగా



50 వేలు రవిశంకర్ రెడ్డి(కుర్మపల్లి) ద్వితీయ బహుమతి 25 వేలు మోదుగులమల్లెపల్లి గ్రామ సర్పంచి ముద్దం మల్లేష్ గౌడ్ అందచేయనున్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు అంగిరేకుల నాగభూషణం, మాజీ ఎంపీపీ కొండూరు భవాని పవన్ కుమార్,మాజీ సర్పంచి ముచ్చర్ల యాదగిరి,రాష్ట్ర నాయకులు ఎరుకల వెంకటయ్య గౌడ్,ఉప్పరపల్లి సర్పంచి మెండే వెంకటయ్య,మోదుగులమల్లెపల్లి ఉప సర్పంచి మహేష్, పంచాయతీ కార్యదర్శి రాజు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# రాజీ మార్గమే రాజ మార్గం

మునగాల, మార్చి 27 (ప్రజా జ్యోతి):
రాజీ మార్గమే రాజ మార్గమని, కక్షిదారులు సత్వర న్యాయం కోసం



జాతీయ లోక్ అదాలత్‌ను సద్వినియోగం చేసుకోవాలని మునగాల మండల ఎస్సై భూమగళ్ల ప్రవీణ్ కుమార్ సూచించారు. శుక్రవారం విడుదల చేసిన పత్రికా ప్రకటనలో ఆయన మాట్లాడుతూ, నేడు నిర్వహించనున్న జాతీయ లోక్ అదాలత్‌ను ప్రజలు వినియోగించుకోవాలని కోరారు. కక్షలు, వైరం పెంచుకోవడం వల్ల ఎటువంటి ప్రయోజనం ఉండదని, రాజీ పడటం ద్వారా ఇరువర్గాలకూ లాభం కలుగుతుందని చెప్పారు. "కొట్టుకుంటే ఒక్కరే గెలుస్తాడు... రాజీ పడితే ఇద్దరూ గెలుస్తారు" అని పేర్కొంటూ, సమయం, డబ్బు వృథా కాకుండా రాజీ మార్గాన్ని ఎంచుకోవాలని సూచించారు. లోక్ అదాలత్ ద్వారా సత్వర న్యాయం పొందవచ్చని తెలిపారు. జాతీయ మెగా లోక్ అదాలత్ సందర్భంగా రాజీ పడదగిన కేసులు—క్రిమినల్ కంపౌండబుల్ కేసులు, సివిల్ వివాదాలు, ఆస్తి విభజన కేసులు, కుటుంబ పరమైన వ్యవహారాలు, వైవాహిక జీవితం సంబంధించిన కేసులు, బ్యాంకు రికవరీ, చెక్ బౌన్స్ కేసులు—లో కక్షిదారులు ముందుకు వచ్చి రాజీ చేసుకోవాలని పిలుపునిచ్చారు. చిన్న చిన్న వివాదాలను పెంచుకుని కోర్టుల చుట్టూ తిరుగుతూ సమయం, డబ్బు వృథా చేసుకోవద్దని, జ్యుడిషియల్ విభాగం కల్పించిన ఈ అవకాశాన్ని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని ఆయన పేర్కొన్నారు

# బార్ అసోసియేషన్ అధ్యక్షునిగా నూకల సుదర్శన్ రెడ్డి

సూర్యాపేట జిల్లా ప్రతినిధి మార్చి 27(ప్రజాజ్యోతి):
సూర్యాపేట బార్ అసోసియేషన్ నూతన అధ్యక్షులుగా నూకల సుదర్శన్ రెడ్డి గెలుపొందారు.గురువారం రాత్రి సూర్యాపేట జిల్లా కోర్టుల సముదాయంలో జరిగిన ఎన్నికలలో నూకల సుదర్శన్ రెడ్డి బాణాల విజయ్ కుమార్ పై 35 ఓట్ల మెజారిటీతో గెలుపొందారు.బాణాల విజయ్ కుమార్ కు 82 ఓట్లు రాగా,నూకల సుదర్శన్ రెడ్డికి 117 ఓట్లు పోల్ అయ్యాయి.ఉపాధ్యక్షులుగా



పోలేబోయిన నరసయ్య యాదవ్ (106),జనరల్ సెక్రెటరీగా తల్లమల్ల హసేన్,జాయింట్ సెక్రటరీగా పసల బాలరాజు(118),స్పోర్ట్స్ అండ్ కల్చరల్ సెక్రటరీగా పత్తిపాక రాధాకృష్ణ, 30 ఇయర్స్ ఈసీ మెంబర్ గా వసంత సత్యనారాయణ పిల్లయ్ యాదవ్(ఏకగ్రీవం) 20 సంవత్సరాల ఈసీ మెంబర్ గా బొమ్మగాని శ్రీనివాస్ గౌడ్(134), 2ఇయర్స్ ఎగ్జిక్యూటివ్ మెంబర్స్ గా బొజ్జ అనిల్(95), మందుల శ్రీనివాస్(92), మీసాల శ్రీనివాస్(126) గెలుపొందారు. కాగా 20 సంవత్సరాల ఈసీ మెంబర్ గా బొమ్మగాని శ్రీనివాస్ గౌడ్ అత్యధికంగా 134 ఓట్లు పోలయ్యాయి. ఈ సందర్భంగా విజేతలను సూర్యాపేట మున్సిపల్ వైస్ చైర్ పర్సన్ ఎండి షఫీ ఉల్లా, న్యాయవాదులు టేకులపల్లి శ్రీనివాసరావు, బత్తిని వెంకటేశ్వర్లు గౌడ్, సినేపల్లి సోమేశ్వర్, ఫరీదుద్దీన్, కోణం రఘురామయ్య, గుంటూరు మధు, కొక రంజిత్, దయాకర్ రావు తదితరులు అభినందించారు. ఈ కార్యక్రమంలో సీనియర్, జూనియర్,మహిళ న్యాయవాదులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రాథమిక దశలో క్యాన్సర్ ను గుర్తిస్తే నివారణ సులభం

సూర్యాపేట జిల్లా ప్రతినిధి మార్చి 27(ప్రజాజ్యోతి):
క్యాన్సర్ ను ప్రాథమిక దశలో గుర్తిస్తే నివారణ సులభమని,అలా గుర్తించేందుకు వీలుగా కొంగరి భవాని జ్ఞాపకార్థం వారి కుటుంబ సభ్యులు,ఎంఎస్ఆర్ విద్యాసంస్థల ఆధ్వర్యంలో రోటరీ క్లబ్ ఆఫ్ ఖమ్మం వారి సౌజన్యంతో బసవతారకం ఇండో



అమెరికన్ క్యాన్సర్ హాస్పిటల్ అండ్ రీసెర్చ్ ఇనిస్టిట్యూట్ వారిచే ఉచిత క్యాన్సర్ నిర్ధారణ శిభిరాన్ని నిర్వహిస్తున్నట్లు ఎంఎస్ఆర్ విద్యాసంస్థల అధినేత కొల్లు మధుసూదన్ రావు,కొంగర భవాని ట్రస్ట్ చైర్మన్ కొంగర రామచంద్రరావు తెలిపారు.గురువారం జిల్లా కేంద్రంలోని విద్యానగర్ లో గల ఎంఎస్ఆర్ కిడ్జ్ పాఠశాలలో ఉచిత క్యాన్సర్ నిర్ధారణ శిభిరాన్ని వారు ప్రారంభించి మాట్లాడారు.నేడు క్యాన్సర్ వ్యాధి ప్రమాదకరంగా మారిందని అన్నారు.క్యాన్సర్ ను తొలిదశలో గుర్తించకపోవడం,చివరి దశలలో గుర్తించడంతో రోగ నిరోధక శక్తి తగ్గి చికిత్స చేసినా ప్రయోజనం లేకుండా ప్రాణాలను కోల్పోవడం జరుగుతుందని



అన్నారు.తొలి దశలో క్యాన్సర్ ను గుర్తించగలిగితే చికిత్స సులభమై ప్రాణాపాయం నుంచి భయటపడవచ్చనని తెలిపారు.క్యాన్సర్ ను ముందుగా గుర్తించేందుకు ఈ ఉచిత క్యాన్సర్ నిర్ధారణ శిభిరం ఏర్పాటు చేయడం జరిగిందన్నారు.బసవతారకం క్యాన్సర్ ఆసుపత్రి హెచ్ఓడి కృష్ణప్రసాద్ మాట్లాడుతూ గత 25 సంవత్సరాలుగా బసవతారకం ఆసుపత్రి ఆధ్వర్యంలో క్యాన్సర్ కు చికిత్స అందించడం జరుగుతుందన్నారు.అనుమానస్పదమైన గడ్డలు,మానని పుండు ఉంటే వెంటనే పరీక్షలు చేయించుకోవాలన్నారు.క్యాన్సర్ లక్షణాలు త్వరగా కనిపించవని ఇలాంటి శిబిరాలను సద్వినియోగం చేసుకుంటే ముందుగా క్యాన్సర్ ను గుర్తిస్తే తక్కువ ఖర్చుతో చికిత్స పొంది ప్రాణాపాయం నుంచి బయటపడవచ్చన్నారు.ముందుగా రిజిస్ట్రేషన్ చేసుకున్న 200ల మందితో పాటు మరో 100మందికి మొత్తం 300ల మంది వరకు క్యాన్సర్ నిర్ధారణ పరీక్షలు చేసి సలహాలు,సూచనలు చేశారు.ఈ కార్యక్రమంలో ఎంఎస్ఆర్ విద్యాసంస్థల కరస్పాండెంట్ కొల్లు శ్రీనివాసరావు,చేతన ఫౌండేషన్ చైర్మన్ సీతారామయ్య,డాక్టర్లు రవిశంకర్,శైలజ, మాన్విత,రేడియాల జిస్ట్ ప్రభాకర్ నర్సింగ్,టెక్నీషియన్ సిబ్బందితో పాటు చందన నర్సింగ్ కళాశాల విద్యార్థులు పాల్గొన్నారు.

# వైభవంగా సీతారాముల కల్యాణం

## భక్తులతో కిటకిటలాడిన సీతారామచంద్రస్వామి ఆలయం

మునగాల, మార్చి 27 (ప్రజా జ్యోతి):
మునగాల మండల కేంద్రంలోని శ్రీ సీతారామచంద్రస్వామి దేవాలయంలో ఘనంగా నిర్వహించారు. భక్తులకు ప్రసాదంగా అన్నం, పులిహోర, చక్కెర పొంగల్ వంటివి అందజేశారు. ఈ భక్తులు ఉత్సవమూర్తులకు హారతులు ఇస్తూ దర్శించుకున్నారు. మొత్తంగా శ్రీ సీతారామ కళ్యాణ మహోత్సవం భక్తుల





సమక్షంలో అత్యంత ఘనంగా, ఆధ్యాత్మిక వాతావరణంలో విజయవంతంగా ముగిసింది. ఈ మహోత్సవం గ్రామ ప్రజల్లో ఐక్యతను, భక్తి భావాన్ని మరింత బలపరిచినట్లు స్థానికులు తెలిపారు.

ప్రతి సంవత్సరం జరిగే సంప్రదాయం ప్రకారం ఈ సంవత్సరం కూడా శ్రీ సీతారామ కళ్యాణ మహోత్సవాన్ని అత్యంత వైభవంగా, ఆధ్యాత్మిక ఉత్సాహంతో నిర్వహించారు. ఉదయం నుంచే ఆలయ పరిసరాలు భక్తులతో కిటకిటలాడుతూ పండుగ వాతావరణాన్ని సంతరించుకున్నాయి. విద్యుత్ దీపాలతో, పూలతో ఆలయాన్ని అందంగా అలంకరించడం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. కళ్యాణ మహోత్సవాన్ని వేద పండితుల మంత్రోచ్చారణల మధ్య శాస్త్రోక్తంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా మునగాల ఎస్సై భూమగళ్ల ప్రవీణ్ కుమార్–అమీతా దంపతులు, గ్రామ ఉప సర్పంచ్ కాసర్ల వెంకటేశ్వర్లు–ఉమా దంపతులు పీటలపై కూర్చొని సీతారాముల కళ్యాణ తంతును భక్తి భావంతో నిర్వహించారు. పూజారులు సంప్రదాయ పద్ధతిలో కార్యక్రమాన్ని నిర్వహించగా, భక్తులు హర్షధ్వానాలతో పాల్గొన్నారు. కళ్యాణ ఘట్టం సందర్భంగా "సీతారాముల కల్యాణం చూదండి..." అంటూ భక్తులు భక్తిరసంలో మునిగిపోయారు. అనంతరం ఆలయ కమిటీ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమాన్ని కార్యక్రమం విజయవంతంగా సాగిందని, భక్తుల సహకారం ఎంతో కీలకమైందని ఆలయ అధ్యక్షుడు దేవినేని సీతారామయ్య తెలిపారు. ఈ మహోత్సవంలో గ్రామ పెద్దలు నల్లపాటి శ్రీనివాస్, కొప్పుల జైపాల్ రెడ్డి, కందిబండ సత్యనారాయణ, ఉప్పుల జానకి రెడ్డి, కాసర్ల బోస్, వాస శ్రీనివాసరావు, నల్లపాటి నాగరాజు, కొమ్ము ఈదారావు, గండు అంజయ్య, చింతకాయల ఉపేందర్, శెట్టిగిరి, దేవినేని నాగేశ్వరరావు, దేవినేని రవి, దేవినేని రాజేష్, లింగంపల్లి నాగబాబు, కాసర్ల అంజయ్య, అక్కినపల్లి రవి, బెజవాడ గోవర్ధన్, అనంతు రవీందర్ ,గుండు నాగేశ్వరరావు, మేడిపల్లి సతీష్, శ్రీనివాసరెడ్డి, అమరోజు రాము,తదితరులు పాల్గొన్నారు. గ్రామ ప్రజలు, మహిళలు, యువకులు పెద్ద సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. సాయంత్రం ఉత్సవమూర్తులను అలంకరించి గ్రామ వీధులలో ఘనంగా ఊరేగింపుగా తీసుకెళ్లారు. ఈ ఊరేగింపులో భక్తులు జై శ్రీరాం నినాదాలతో పాల్గొనగా, వాద్యగోష్ఠులు, హారతులతో కార్యక్రమం మరింత వైభవంగా సాగింది. గ్రామంలోని ప్రతి వీధిలో

# భూ నిర్వసిత రైతులకు చెక్కుల పంపిణీ

చింతపల్లి మార్చి 27(ప్రజాజ్యోతి)
మండల పరిధిలోని వర్కల గ్రామంలోని సర్వే నంబర్ 173 లో సంబంధించి భూ సేకరణలో భూములు కోల్పోయిన 17 మంది లబ్ధిదారులకు ప్రభుత్వం అందిస్తున్న భూ నష్టపరిహార చెక్కులను



శుక్రవారం ఎమ్మెల్యే బాలునాయక్ చేతులమీదుగా అందించారు.అనంతరం ఎమ్మెల్యే బాలునాయక్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చినమాట నెరవేస్తూ ముందుకు సాగుతుందన్నారు. ప్రతిపక్షాల మాటలు ప్రజలు పట్టించుకోరని కాంగ్రెస్ చేస్తున్న అభివృద్ధి పథకాలే ఇతర రాష్టలకు నిదర్శనం అన్నారు.నూతనంగా గెలిచిన సర్పంచులు గ్రామాల్లో ఎలాంటి సమస్యలు ఉన్నా పరిష్కరం చేస్తూ ప్రజలకు అందుబాటులో ఉండాలని కోరారు.ఈ కార్యక్రమంలో దేవరకొండ ఆర్డీవో రమణారెడ్డి,చింతపల్లి ఎమ్మార్వో విజయలక్షి ,వర్కాల సర్పంచి కుర్మెటి పుష్పలత తదితరులు పాల్గొన్నారు.

# బంజార భవన్ ప్రహరీ గోడ నిర్మాణానికి శంకుస్థాపన

కొండమల్లెపల్లి, మార్చి 27, (ప్రజాజ్యోతి):
కొండమల్లెపల్లి పట్టణ కేంద్రంలో రూ. 20 లక్షల వ్యయంతో నిర్మించనున్న బంజార భవన్ ప్రహరీ గోడ పనులకు దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలునాయక్ శుక్రవారం శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ బంజార సమాజానికి అవసరమైన మౌలిక వసతులు కల్పించడం ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని తెలిపారు. బంజార భవన్ నిర్మాణం ద్వారా సమాజానికి చెందిన ప్రజలకు సమావేశాలు, సామాజిక మరియు



సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించేందుకు అనుకూల వేదికగా మారుతుందని పేర్కొన్నారు.దేవరకొండ నియోజకవర్గంలో అన్ని వర్గాల అభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి పనిచేస్తోందని, ముఖ్యంగా గిరిజన మరియు పేద వర్గాల సంక్షేమానికి ప్రాధాన్యం ఇస్తున్నామని చెప్పారు. ప్రజల అవసరాలను గుర్తించి తగిన మౌలిక సదుపాయాలు కల్పించడం ద్వారా సమగ్ర అభివృద్ధి సాధించడమే లక్ష్యమని వెల్లడించారు.ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ ఆలంపల్లి నర్సింహ, వడ్త్య దేవేందర్ నాయక్, టీపీసీసీ సభ్యుడు డా. వేణుందర్ రెడ్డి, పార్లమెంట్ కోఆర్డినేటర్ సిరాజ్ ఖాన్, మండల పార్టీ అధ్యక్షుడు డా. వేమన్ రెడ్డి, బంజార సంఘం అధ్యక్షుడు లాలు నాయక్, కార్యదర్శి సురేష్ నాయక్, ఇతర నాయకులు, ప్రజాప్రతినిధులు, స్థానికులు పాల్గొన్నారు.

# టిప్పర్ ఢీకొని వ్యక్తి మృతి

మిర్యాలగూడ, మార్చి 27,( ప్రజాజ్యోతి ):
టిప్పర్ ఢీకొని వ్యక్తి మృతి చెందిన సంఘటన మిర్యాలగూడ మండలం కిష్టాపురం గ్రామంలో నార్కెట్ పల్లి – అద్దంకి రహదారిపై జరిగింది. రూరల్ ఎస్సై ఎం లక్ష్మయ్య తెలిపిన వివరాల మేరకు దామరచర్ల మండలం కేశవాపురం గ్రామానికి చెందిన చెవుల వెంకటేశ్వర్లు (54) తన మోపెడ్ పై మిర్యాలగూడ వైపు వెళ్తుండగా అదే దారిలో వస్తున్న టిప్పర్ అతివేగంగా వెనక నుండి బలంగా బైక్ ను ఢీకొట్టడంతో తీవ్ర



గాయాలయ్యాయి. గమనించిన స్థానికులు చికిత్స నిమిత్తం మిర్యాలగూడ ప్రభుత్వ ఆసుపత్రి కి తరలించగా చికిత్స పొందుతూ మృతి చెందాడు. మృతునికి ముగ్గురు సంతానం. మృతుని భార్య సైదమ్మ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై లక్ష్మయ్య తెలిపారు.

# ప్రజానాట్యమండలి జిల్లా 8వ మహాసభలను జయప్రదం చేయాలి

నాంపల్లి, మార్చి,27(ప్రజా జ్యోతి): ప్రజానాట్యమండలి జిల్లా 8వ మహాసభలు ఏప్రిల్ 6, 7న నల్లగొండ పట్టణ కేంద్రంలో టీఎస్ యుటిఎఫ్ జిల్లా కార్యాలయంలో జరిగే మహాసభల కరపత్రం మండలంలోని పసునూరులో ఆవిష్కరణ చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ప్రజానాట్యమండలి జిల్లా అధ్యక్షులు నాంపల్లి చంద్రమౌళి పాల్గొని ఆయన మాట్లాడారు. దశాబ్దాల ప్రజా చైతన్య ప్రవాహం ప్రజానాట్య మండలి కలకల కోసం కాదు, కల ప్రగతి కోసం అనే నినాదంతో వీధి నాటకం పోరాట ఆయుధంగా



మలచుకొని ప్రజల చైతన్యం కోసం నిరంతరం ముందుకు సాగుతుంది. నిప్పున జ్వలనం సినారె నీటికి చైతన్యం చలనం నిప్పుకు చైతన్యం జననం ప్రకృతికైనా సామాజిక సమాజానికైనా ఈ చైతన్యమే పురోగమనం సాధనమని వారన్నారు. జిల్లా 8వ మహాసభలను అభ్యుదయ వాదులు, మేధావులు, ప్రజలు సహకరించి కళాకారులు పాల్గొని జయప్రదం చేయాలని ఈ సందర్భంగా జినుకల గోపమ్మ, లాలమ్మ, చాపల ముత్యాలు, అశ్విని, స్నేహ,నందిని,పెద్ద సైదమ్మ, కరుణమ్మ తదితరులు పాల్గొన్నారు.

# అంగరంగ వైభవంగా సీతారామ కళ్యాణం

మెండోరా, మార్చి 27 (ప్రజా జ్యోతి): మెండోరా మండలంలోని పోచంపాడు గ్రామంలో ఉన్న శ్రీ కోదండ రామాలయంలో శ్రీ సీతారాముల కళ్యాణం అంగరంగ వైభవంగా, భక్తి శ్రద్ధల మధ్య ఘనంగా నిర్వహించారు. శ్రీరామనవమి సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు, హోమాలు నిర్వహించి అనంతరం సీతారాముల కళ్యాణోత్సవాన్ని వైభవంగా జరిపారు. ఉదయం నుంచే ఆలయ ప్రాంగణం భక్తులతో కళకళలాడింది. పురోహితులు వేద






మంత్రోచ్చారణల మధ్య సంప్రదాయబద్ధంగా కళ్యాణ కార్యక్రమాన్ని నిర్వహించగా, భక్తులు పెద్ద ఎత్తున పాల్గొని తిలకించారు. ఈ సందర్భంగా శ్రీ సీతారాముల దివ్య కల్యాణాన్ని వీక్షించడం ద్వారా పుణ్యం లభిస్తుందని భక్తులు విశ్వసిస్తూ, భారీగా హాజరయ్యారు. అలయాన్ని పూలతో, విద్యుత్ దీపాలతో అలంకరించడంతో పండుగ వాతావరణం నెలకొంది. గ్రామ ప్రజలు, యువకులు, మహిళలు కలసికట్టుగా ఏర్పాట్లలో భాగస్వామ్యమై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. కళ్యాణం అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించగా, పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు. గ్రామంలో ఆధ్యాత్మిక ఉత్సాహం నెలకొనగా, భక్తి భావం వెల్లివిరిసింది. శ్రీరామనవమి సందర్భంగా సీతారాముల కళ్యాణాన్ని దర్శించుకోవడం విశేష పుణ్యఫలాన్ని ఇస్తుందని పండితులు తెలిపారు.

## ప్రమాదకరంగా వంగిన విద్యుత్ స్తంభం వెంటనే తొలగించాలని ప్రజల విజ్ఞప్తి

మెండోరా, మార్చి 27 (ప్రజా జ్యోతి): మెండోరా మండలంలోని పోచంపాడు ఎక్స్ రోడ్ నుండి ప్రాజెక్టుకు వెళ్లే ప్రధాన రహదారి మధ్యలో ఉన్న సెంట్రల్ లైనింగ్‌లో ఒక విద్యుత్ స్తంభం విరిగి వంగిపోవడంతో ప్రమాదకర పరిస్థితులు నెలకొన్నాయి. రహదారిపై నిత్యం వాహన రాకపోకలు ఎక్కువగా ఉండటంతో ఈ వంగిన స్తంభం ఎప్పుడైనా కూలిపోయే ప్రమాదం ఉందని స్థానికులు



ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ప్రత్యేకంగా రాత్రి వేళల్లో ఈ మార్గంలో ప్రయాణించే వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఈ స్తంభం కారణంగా పెద్ద ప్రమాదాలు సంభవించే అవకాశం ఉందని గ్రామస్థులు పేర్కొంటున్నారు. ఈ విషయంపై సంబంధిత విద్యుత్ శాఖ అధికారులు తక్షణమే స్పందించి, ప్రమాదకరంగా మారిన ఈ స్తంభాన్ని వెంటనే తొలగించి, కొత్త స్తంభం ఏర్పాటు చేయాలని స్థానిక ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. అధికారులు నిర్లక్ష్యం చేయకుండా వెంటనే చర్యలు తీసుకుంటే ప్రమాదాలను నివారించవచ్చని గ్రామస్థులు సూచిస్తున్నారు.

# కన్నుల పండుగగా రాములోరి కళ్యాణం

### ఆధ్యాత్మిక శోభను సంతరించుకున్న గ్రామాలు

### పద్నాలుగేళ్ల వనవాసానికి పట్టాభిషేకం

### లోక కళ్యాణం కోసం అవతరించిన రాముని చరితం అమోఘం

### పవిత్ర బంధానికి నిదర్శనం సీతారాములు

కామారెడ్డి (ఆర్ సి) మార్చ్ 27, బిక్కనూరు (ప్రజా జ్యోతి): సనాతన ధర్మానికి ఆయువుపట్టుగా మారిన శ్రీ సీతారాముల కళ్యాణం నేడు భిక్కనూరు మండలంలోని అన్ని గ్రామాల్లో కన్నుల పండుగ జరిగింది. గ్రామాల్లోని అన్ని ఆలయాలు ఆధ్యాత్మిక శోభతో కొత్త కలను సంప్రదించుకున్నాయి. గ్రామాల్లోని యువత ముందుండి రాముల వారి కళ్యాణం లో ప్రత్యేక పాత్రను పోషించారు. నాడు రాముని కొరకు





హనుమంతుడు తోడుగా ఉంటే నేడు, గ్రామాల్లో ప్రతి ఇంటిలో రామ భక్తులు సమన్వయంతో ఉండి రామ రాజ్య స్థాపన కొరకు భక్తిశ్రద్ధలతో స్వామివారి కల్యాణాన్ని ఘనంగా నిర్వహిస్తున్నారు. స్వామి వారి కళ్యాణం వేద పండితుల మంత్రోత్సవాలనడుమ ఘనంగా నిర్వహించి, తదనంతరం అన్నదాన కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భారీ సంఖ్యలో భక్తులు హాజరై స్వామివారి ఆశీస్సులను అందుకున్నారు.

# మూడు రోజులుగా వృధాగా పొంగిపొర్లుతున్న త్రాగునీరు

### నల్లాల్లో నీళ్లు రాక కాలనీ వాసుల్లో ఆందోళన

మెండోరా: మార్చి /27 (ప్రజా జ్యోతి): మెండోరా మండల కేంద్రంలో త్రాగునీటి సమస్య తీవ్రరూపం దాల్చింది. గాంధీ విగ్రహం నుండి నెహ్రూ విగ్రహం వైపు వెళ్లే ప్రధాన రహదారిలో పైప్‌లైన్ లీకేజీ



కారణంగా గత మూడు రోజులుగా త్రాగునీరు రోడ్లపై పొంగిపొర్లుతూ వృథా అవుతోంది. ఒకవైపు విలువైన తాగునీరు వృథా అవుతుండగా, మరోవైపు కాలనీలోని ఇళ్లలో నల్లాలకు మాత్రం నీళ్లు రాక ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. త్రాగునీటి కోసం కాలనీ వాసులు దూర ప్రాంతాలకు వెళ్లాల్సిన పరిస్థితి ఏర్పడింది. స్థానికుల వివరాల ప్రకారం, మండల కేంద్రంలోని ప్రధాన త్రాగునీటి పైప్‌లైన్ దెబ్బతినడంతో ప్రతిసారి నీరు విడుదల చేసినప్పుడు లీకేజీ జరుగుతూ రోడ్లపైకి వస్తోంది. అయితే ఈ సమస్యపై సంబంధిత అధికారులు ఇప్పటివ



రకు స్పందించకపోవడం పట్ల ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

**కాలనీ వాసుల ఆవేదన:**

"మూడు రోజులుగా నీరు రోడ్లపై వృథా అవుతోంది. కానీ మా ఇళ్లలో మాత్రం నీళ్లు రావడం లేదు. తాగునీటి కోసం చాలా దూరం వెళ్లాల్సి వస్తోంది. వెంటనే సమస్యను పరిష్కరించాలి" అని కాలనీ వాసులు ఆవేదన వ్యక్తం చేశారు. త్రాగునీటి పైప్‌లైన్ లీకేజీకి వెంటనే మరమ్మతులు చేపట్టి, మండల కేంద్రంలో నీటి సరఫరాను సక్రమంగా పునరుద్ధరించాలని ప్రజలు కోరుతున్నారు. సంబంధిత అధికారులు వెంటనే స్పందించి చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు.

# స్వప్నలోక్ లో ఘనంగా సీతారామ కల్యాణం

కామారెడ్డి, ప్రతినిధి మార్చి 27. (ప్రజాజ్యోతి): కామారెడ్డి జిల్లా కేంద్రంలోని స్వప్నలోక్ కాలనీలో కొలువై





ఉన్న శ్రీ అభయాంజనేయ స్వామి ఆలయంలో శ్రీరామనవమి సందర్భంగా శనివారం సీతారామ కళ్యాణ మహోత్సవాన్ని స్వప్నలోక్ కార్యవర్గం, కాలనీవాసుల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారని ఆలయ అర్చకులు శ్రీహర్ష తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ శ్రీ రామనవమి సందర్భంగా శనివారం ఉదయం ఆలయంలో అఖండ నామము, సుప్రభాతసేవ, మూల విరాట్లకు, ఉత్సవ మూర్తులకు పంచామృతాలతో అభిషేకం, మంగళస్నానం, సహస్రనామార్చన నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీ సీతారామ కళ్యాణ మహోత్సవం ఘనంగా నిర్వహించారు. అనంతరం అన్నప్రసాద వితరణ, సాయంత్రం పల్లకీ సేవలో భక్తులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఛైర్ పర్సన్ ఇప్ప ఉమారాణి శ్రీనివాస్, వైస్ చైర్ పర్సన్ కాసర్ల గోదావరి స్వామి, 11వ వార్డ్ కౌన్సిలర్ రాణి శ్రీనివాస్, కాలనీవాసులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# కుమ్మరి కుంట వద్ద జింక పిల్లల రక్షణ

రాజంపేట మార్చి 27 (ప్రజా జ్యోతి) రాజంపేట మండలంలోని గ్రామ శివారులోని కుమ్మరి కుంట వద్ద రెండు జింక పిల్లలు కనిపించడంతో స్థానిక రైతులు అప్రమత్తమై వెంటనే పోలీసులకు సమాచారం



అందించారు. సమాచారం అందుకున్న రాజంపేట పోలీస్ స్టేషన్‌లో విధులు నిర్వహిస్తున్న హెడ్ కానిస్టేబుల్ కె. రమేష్ ఘటన స్థలానికి చేరుకుని పరిస్థితిని పరిశీలించారు. ఈ సందర్భంగా పుట్ట నర్సింలు, చింతల నర్సింలు జింక పిల్లలను సురక్షితంగా పట్టుకుని హెడ్ కానిస్టేబుల్‌కు అప్పగించారు. అనంతరం ఆయన వాటిని ఫారెస్ట్ సెక్షన్ అధికారి ప్రమీలా, బీట్ అధికారులు దీపిక, సురేష్‌లకు అప్పగించారు. అడవి జంతువులను కాపాడటంలో స్థానిక ప్రజలు చూపిన చొరవను అధికారులు ప్రశంసించారు.

# గుర్రాల రాము మళ్లీ బీజేపీ అధ్యక్షుడు

రాజంపేట మార్చి 27 (ప్రజా జ్యోతి) కామారెడ్డి ఎమ్మెల్యే కాటిపల్లి వెంకటరమణారెడ్డి ఆదేశాల మేరకు రాజంపేట మండల కేంద్రంలో శుక్రవారం బీజేపీ కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో పార్టీ సీనియర్ నాయకులు తేలు శ్రీను, మోహన్ రెడ్డి, మాజీ మండల అధ్యక్షులు గంగారెడ్డి, పిట్ల శ్రీను, మండల అధ్యక్షులు సంపత్ రెడ్డి మరియు కార్యకర్తల సమక్షంలో



రాజంపేట గ్రామ బీజేపీ అధ్యక్షుడిగా గుర్రాల రామును మరోసారి ఎన్నుకున్నారు. అలాగే జనరల్ సెక్రటరీగా కొత్తిమీర్ వంశీని నియమించారు. ఈ సందర్భంగా గుర్రాల రాము మాట్లాడుతూ, తనపై నమ్మకం ఉంచి మరోసారి అవకాశం ఇచ్చిన ఎమ్మెల్యే కాటిపల్లి వెంకట రమణారెడ్డి గారికి కృతజ్ఞతలు తెలిపారు. పార్టీ బలోపేతానికి కృషి చేస్తూ ఎల్లప్పుడూ ప్రజల మధ్య ఉంటానని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# సైబర్ నేరాలపై అవగాహన

రాజంపేట మార్చి 27 (ప్రజా జ్యోతి): రాజంపేట మండల కేంద్రంలోని ప్రధాన చౌరస్తాలో ఎస్ఐ ఎన్. రాజు ఆధ్వర్యంలో శుక్రవారం సైబర్ నేరాలపై ప్రజలకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. కళాజాత రూపంలో నిర్వహించిన ఈ కార్యక్రమం ద్వారా గ్రామస్తులకు సైబర్ మోసాలపై జాగ్రత్తలు వివరించారు. సైబర్ మోసాలకు గురైన వెంటనే 1930 హెల్ప్‌లైన్ నంబర్‌కు సమాచారం ఇవ్వాలని, అత్యవసర పరిస్థితుల్లో



100 సేవలను వినియోగించాలని సూచించారు. అలాగే వాహనదారులు ప్రయాణాల్లో అప్రమత్తంగా ఉండాలని కోరారు. ప్రజలు తెలియని కాల్స్, మెసేజ్‌లకు స్పందించకుండా జాగ్రత్తలు పాటించాలని, వ్యక్తిగత వివరాలు ఎవరితోనూ పంచుకోకూడదని ఎస్ఐ ఎన్. రాజు తెలిపారు. ఈ కార్యక్రమంలో హెడ్ కానిస్టేబుల్ రమేష్, కళాజాత బృంద సభ్యులు పాల్గొన్నారు.

# రాజీవ్ నగర్ కాలనీలో డ్రైనేజీ పనులకు శ్రీకారం

మెండోరా: మార్చి /27 (ప్రజా జ్యోతి): మండల పరిధిలోని దూదిగాం గ్రామం రాజీవ్ నగర్ కాలనీ ఎస్టి వార్డులో డ్రైనేజీ సమస్యలను పరిష్కరించేందుకు గ్రామ సర్పంచ్ బాబా ఆధ్వర్యంలో



డ్రైనేజీ నిర్మాణ పనులను ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా సర్పంచ్ బాబా మాట్లాడుతూ, కాలనీలో చాలా కాలంగా కొనసాగుతున్న మురుగు నీటి సమస్యను దృష్టిలో ఉంచుకుని ప్రజలకు శాశ్వత పరిష్కారం కల్పించేందుకు ఈ పనులను ప్రారంభించినట్లు తెలిపారు. డ్రైనేజీ వ్యవస్థ మెరుగుపడితే కాలనీలో పరిశుభ్రత పెరిగి ప్రజల ఆరోగ్యం కాపాడబడుతుందని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ ఐలి శ్రీనివాస్, వార్డు సభ్యులు రవికుమార్, గంగాధర్, శిరీష, ఫర్హీత అక్తర్, షరీఫ్, నీలిష్, రాజన్న, నాయిమ్, పోశెట్టి గంగాధర్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## బషీరాబాద్ లో సీత రాముల కళ్యాణం

కమ్మర్ పల్లి మార్చ్ 27,ప్రజా జ్యోతి కమ్మర్ పల్లి మండలం బసిరాబాద్ గ్రామంలో శ్రీ రామ నవమి సందర్భంగా సీత రాము ల కళ్యాణం నిర్వహించిన్నారు గ్రామ ప్రజల తరపున సర్పంచ్ దంపతులు పట్టు వస్త్రాలు, తాళంబ్రాలు తీసుకవ





చ్చారు.కార్యక్రమం లో ఉప సర్పంచ్ చిలివేరి భూమేశ్వర్ దంపతులు, వార్డ్ సభ్యులు నెల్ల రమేష్,బందెల రాజుదంపతులు , అంకడి శేఖర్ దంపతులు, జగడం శ్రీనివాస్ దంపతులు. దొంపాల్ రవి దంపతులు పాల్గొన్నారు. ఇట్టి కార్యక్రమం శ్రీ కృష్ణంపంతులు, శ్రీనివాస్ పంతులు ఆధ్వర్యంలో జరిగినది. మరియు వీడీసీ సభ్యులు పాల్గొన్నారు.

## గ్రామానికి వైకుంఠ రథం అందజేత

బీబీపేట్ ప్రజా జ్యోతి మార్చి 27 బీబీపేట మండలం లోని తుజాల్ పూర్ గ్రామంలో శుక్రవారం రోజున తమ గ్రామ ప్రజలకు అంత్యక్రియల సమయంలో సౌకర్యం కల్పించేందుకు వైకుంఠ రథాన్ని అందజేశారు. తుజాల్ పూర్ గ్రామానికి



చెందిన దాతలు పెనుబెల్లి సుధాకర్ రెడ్డి, పెనుబెల్లి వెంకట్ రెడ్డి మరియు కొత్త ప్రభాకర్ రెడ్డి(దుబ్బాక ఎమ్మెల్యే) ముగ్గురు సోదరులు కలిసి తమ తండ్రి పెనుబెల్లి నారాయణరెడ్డి జ్ఞాపకార్థం గ్రామానికి వైకుంఠ రథాన్ని అందచేయడం జరిగింది. ఈ సందర్భంగా కొత్త ప్రభాకర్ మాట్లాడుతూ గ్రామ ప్రజలకు అంత్యక్రియల సమయంలో ఈ రథం ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని దాతలు తెలిపారు. అనంతరం గ్రామ పెద్దలు, ప్రజాప్రతినిధులు దాతలను అభినందించారు. గ్రామ అభివృద్ధికి దాతలు ముందుకు రావడం సంతోషకరమని పేర్కొన్నారు. ఇట్టి కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ తలారి ప్రవిత – శ్రీనివాస్, ఉపసర్పంచ్ రంగయ్య గారి లక్ష్మారెడ్డి, దాతలు సుధాకర్ రెడ్డి, వెంకట్ రెడ్డి, మాజీ జెడ్పీ వైస్ చైర్మన్ పరికి ప్రేమ్ కుమార్, మాజీ సర్పంచ్ చెల్లాపురం వెంకట్ గౌడ్, వార్డు సభ్యులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## రాజంపేటలో నేడు టై బజార్ వేలం పాట

రాజంపేట మార్చి 27 (ప్రజా జ్యోతి) : రాజంపేట గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో 2026–27 ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన టై బజార్ వేలం పాట శనివారం ఉదయం 10



గంటలకు గ్రామపంచాయతీ కార్యాలయంలో నిర్వహించనున్నట్లు గ్రామ సర్పంచ్ దుబ్బని శ్రీకాంత్ తెలిపారు. ఈ వేలం పాటకు గ్రామంలోని ప్రజలు, యువత, వ్యాపారస్తులు అధిక సంఖ్యలో పాల్గొనాలని ఆయన కోరారు. వేలం పాటలో పాల్గొనదలచిన వారు గ్రామపంచాయతీ కార్యాలయానికి వచ్చి కనీస రుసుము చెల్లించి తమ పేరును నమోదు చేసుకోవాలని గ్రామ కార్యదర్శి అశోక్ కుమార్, సూచించారు. ఈ కార్యక్రమం పారదర్శకంగా నిర్వహించబడుతుందని తెలిపారు.

## తుక్కాపూర్ లో కన్నుల పండువగా శ్రీ సీతారాముల కళ్యాణం

తొగుట, మార్చి27(ప్రజాజ్యోతి): మండలంలోని తుక్కాపూర్ గ్రామంలో శ్రీరామనవమి సందర్భంగా శ్రీ సీతారాముల కళ్యాణ మహోత్సవం శుక్రవారం అంగరంగా వైభవంగా





జరిగింది. ఆలయ కమిటీ, సిద్ది వినాయక యూత్ అషోసియేషన్ ఆధ్వర్యంలో ఉదయం సీతారాముల ఎదుర్కొలులో భాగంగా గ్రామంలో గల ఆంజనేయ స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి డప్పు చప్పులతో ఊరేగింపుగా ఉత్సవ విగ్రహాలను సీతారాముల ఆలయానికి తీసుకొని వెళ్లారు. అనంతరం సీతారామ లక్ష్మణ సమేత ఆంజనేయ స్వామి ఆలయంలో కళ్యాణ మహోత్సవ కార్యక్రమాన్ని ఆలయ పూజారులు కళ్యాణ క్రతువును ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి దుబ్బాక కాంగ్రెస్ పార్టీ నియెజికవర్గ ఇంచార్జ్ చెరుకు శ్రీనివాస్ రెడ్డి, దుబ్బాక నియోజకవర్గ ఆత్మా కమిటీ చైర్మన్ గాంధారి నరేందర్ రెడ్డి, తొగుట సిఐ ఎస్.కే లతీఫ్, ఎస్సై రవికాంత్ రావు లు హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం అన్న భక్తులకు అన్నదానం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు అక్కం స్వామి, మహిపాల్ రెడ్డి, ఆలయ కమిటీ సభ్యులు, సిద్ది వినాయక యూత్ అసోసియేషన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## సీతారాముల చిత్ర ఆవిష్కరణ



సిద్ధిపేట,మార్చి 27, (ప్రజాజ్యోతి): శ్రీరామ నవమి పర్వదినాన్ని పురస్కరించుకుని స్థానిక రుస్తుం ఆర్ట్ గ్యాలరీలో అంతర్జాతీయ చిత్రకారుడు రుస్తుం సీతారాముల చిత్రాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా రుస్తుం మాట్లాడుతూ, శ్రీరాముడు సీతాదేవి జీవితం సమాజానికి ఆదర్శమని, యువత వారు వారి విలువలను అనుసరించాలని ఆకాంక్షించారు. అందరికీ శ్రీరామ నవమి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్ఏఎఫ్ అధ్యక్షురాలు జులేఖా రుస్తుం తదితరులు పాల్గొన్నారు.

## వ్యవసాయ విద్యుత్ విషయంలో అర్థరహిత ఆరోపణలు

కొండపాక మార్చి 27 (ప్రజా జ్యోతి ): కుకునూరు పల్లి మండల పరిధిలోని మీదిని పూర్ సబ్స్టేషన్ వద్ద నిన్న బిఆర్ఎస్ నాయకులు రైతులకు 12 గంటలే కరెంటు ఇస్తున్నారని చేసిన ఆరోపణలు పూర్తిగా అసత్యమని కాంగ్రెస్ నాయకులు తెలిపారు. సబ్స్టేషన్‌ను స్వయంగా పరిశీలించగా, రైతులకు రోజుకు 14 గంటల వ్యవసాయ విద్యుత్ అందిస్తున్నట్టు రికార్డులు, రైతులు ధృవీకరించారని చెప్పారు. ఈ సందర్భంగా కందూరి అయిలయ్య మాట్లాడుతూ, బిఆర్ఎస్ నాయకులు తమ పార్టీ ఉనికికోసం తప్పుడు ప్రచారం చేస్తున్నారని విమర్శించారు. ప్రజలను తప్పుదారి పట్టించే ప్రయత్నాలు మానుకుని, కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని సూచించారు. కాంగ్రెస్ పాలనలో రైతు భరోసా, రుణమాఫీ, సన్నబియ్యం, ఇందిరమ్మ ఇళ్లు, ప్రమాద బీమా వంటి పథకాలు పేదలకు మేలు చేస్తున్నాయని పేర్కొన్నారు.

## వెల్దుర్తి ప్రభుత్వ ఆసుపత్రిలో కలకలం

### వైద్యుల వేధింపులు తాళలేక ఏఎన్ఎం ఆత్మహత్య యత్నం

వెల్దుర్తి ప్రజా జ్యోతి మార్చ్ 27: వెల్దుర్తి ప్రభుత్వ ఆసుపత్రిలో పని చేస్తున్న సెకండ్ ఏఎన్ఎం రజిని,





విధుల్లో వైద్యుల సౌజన్య, శిరీష వేధింపులు భరించలేక తీవ్ర మనస్తాపానికి గురై... షుగర్ మాత్రలు మింగి ఆత్మహత్య యత్నానికి పాల్పడింది.సిబ్బంది గమనించి వెంటనే ప్రాథమిక చికిత్స అందించారు.అనంతరం 108 అంబులెన్స్ ద్వారా మెదక్ జిల్లా ఆసుపత్రికి తరలించారు.రజిని ఆరోపణలు:కొన్ని రోజులుగా మహిళ వైద్యులు తీవ్రంగా వేధిస్తున్నారని,ఇలాంటి పరిస్థితుల్లో పనిచేయడం అసాధ్యం గా ఉందని, ఆసుపత్రిలో ఇప్పటికే ఒక ఏఎన్ఎం ఉద్యోగం వదిలినట్లు సమాచారం. మరికొందరు సిబ్బంది ట్రాన్స్ఫర్ / సెలవులపై ఆలోచనలో ఉన్నారు. వైద్యుల వేధింపులపై ఉన్నతాధికారులు వెంటనే విచారణ చేసి చర్యలు తీసుకోవాలని గ్రామస్తుల డిమాండ్ చేస్తున్నారు

# కన్నుల పండువగా శ్రీ సీతా రాముల కళ్యాణం

నంగునూర్, మార్చి 27( ప్రజా జ్యోతి): నంగునూరు మండల పరిది లోని పాలమాకుల,రాంపూర్, సిద్దన్నపేట,



లతో పాటు పలు గ్రామాలలోశుక్ర వారం నాడు ఘనంగా సీతా రాముల కళ్యాణం ఘనంగా నిర్వహించారు అలాగే తిమ్మాయిపల్లి, కోనాయిపల్లి కొండపాక మండలంలోని బందారం శివారులో గ్రామాల శివారులో గల శ్రీ చింతగట్టు గరుడ ఆంజనేయ ఆలయ సన్నిధిలో శుక్రవారం రోజు శ్రీరామనవమి పురస్కరించుకొని ఆలయ ధర్మకర్త బెజగం నర్మదా రవీంద్ర ప్రసాద్ వారి ఆధ్వర్యంలో దాతల సహకారంతో పురోహితులు శ్రీపాద శర్మ వారి బృందం శ్రీ సీతారాముల కళ్యాణం , దేవతల స్థాన గ్రహణ యాగం, అన్న ప్రసాద వితరణ కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు. ఈ కళ్యాణ మహోత్సవంలో వివిధ జిల్లాల నుండి, పెద్ద ఎత్తున భక్తులు కళ్యాణంలో పాల్గొని, స్వామివారిని దర్శించుకోవడం జరిగింది. ఈఆలయంలో ప్రత్యేకంగా సంవత్సరం క్రితం ప్రాణ ప్రతిష్ట జరిగిన తెలంగాణలోని అతిపెద్ద 74 అడుగుల గరుడ ఆంజనేయ విగ్రహం భక్తులకు ఆకర్షణగా నిలిచింది. ఆలయంలోనే బండ సోరికేలో వెలిసిన లక్ష్మీనరసింహ స్వామి ఆలయంలో భక్తులకు



అనుభూతిని కలిగించింది. కళ్యాణ మహోత్సవంలో పెద్ద ఎత్తున భక్తులు,మహిళలు పాల్గొని కళ్యాణ మహోత్సవాన్ని భక్తిశ్రద్ధలతో,ఆసక్తిగా తిలకించారు ఈ కళ్యాణ మహోత్సవంలో మండల బిఆర్ఎస్ నాయకులు,మాజీ ఎంపీపీ జాప శ్రీకాంత్ రెడ్డి, మాజీ జడ్పీ వైస్ చైర్మన్, రాగుల సారయ్య,మండల అధ్యక్షులు లింగం గౌడ్ , రంగురాజు, పలువురు నాయకులు కళ్యాణ కార్యక్రమంలో పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ సమన్యకర్త చల్లారం రమేష్ రెడ్డి, ఆలయ కమిటీ సభ్యులు, భక్తులు మహిళలు,పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## తొగుట మండలంలో నేత్ర పర్వంగా శ్రీ సీతారాముల కళ్యాణం

### తొగుట, రాంపూర్, చందాపూర్, గోవర్ధనగిరి గ్రామాల్లో శ్రీరామ నవమి వేడుకలు

### కళ్యాణ మహోత్సవంలో పాల్గొన్న చెరుకు శ్రీనివాస్ రెడ్డి

తొగుట, మార్చి 27(ప్రజాజ్యోతి): తొగుట మండలంలో శ్రీ సీతారాముల కళ్యాణ మహోత్సవంను శుక్రవారం అంగరంగా వైభవంగా నిర్వహించారు. రాంపూర్ లోని గురు మదనానంద మహోన్నతతను విశదీకరిస్తూ ధర్మానికి ప్రాణం పెట్టిన మహానుభావుడు, సత్యానికి ప్రతీక, కర్తవ్యానికి కట్టుబడిన ఆదర్శ రాజు, ప్రేమకు ప్రతిరూపం, ప్రజల మనసులు గెలుచుకున్న మర్యాద పరమ పవిత్రమైన శ్రీరామ నవమి మహోత్సవం సందర్భంగా చందాపూర్, తొగుట గ్రామాల్లో సర్పంచ్ చందా లావణ్య స్వామి, శోభా కొండల్ రెడ్డి లు హాజరై పూజలు నిర్వహించారు.





శారదా పీఠం ఆవరణలో శ్రీ రామనామ స్మరణతో మార్మోగింది. శ్రీ రామనవమి ని పురస్కరించుకొని , శ్రీ గురు మాధవానంద సరస్వతి స్వామి వారి దివ్య ఆశీస్సులతో నిర్వహించిన శ్రీ సీతారాముల కళ్యాణ మహోత్సవం నేత్ర పర్వంగా నిర్వహించారు. శ్రీ రామ నవమి పర్వదినాన జరిగిన ఈ మహోత్సవం భక్తి, శ్రద్ధ, సంప్రదాయం, సంస్కృతుల సమ్మేళనంగా కళకళలాడుతూ, ప్రతి భక్తుని హృదయాన్ని ఆధ్యాత్మికానందంతో నింపింది. వేద మంత్రోచ్చారణలు, మంగళ వాద్యాల నాదం మధ్య శ్రీ సీతారాముల కళ్యాణోత్సవం జరిగింది. ఈ సందర్భంగా స్వామి వారు శ్రీ రాముని పురుషోత్తముడు అని ఘనంగా కొనియాడారు. శ్రీ రాముడు చూపిన మార్గం మనిషి జీవితానికి శాశ్వత దిక్సూచి అని, ఆయన ఆచరణ మనందరికీ ఆదర్శమని స్పష్టం చేశారు. ఈ దివ్య కళ్యాణ మహోత్సవం కేవలం ఒక ఆచారం కాదు మన సంస్కృతి, సంప్రదాయాల గొప్పతనాన్ని ప్రతిబింబించే ఆధ్యాత్మిక ఉత్సవమని పేర్కొన్నారు. భక్తులలో భక్తి, నైతిక విలువలు, ధర్మబద్ధత పెంపొందించుకోవాలని కోరారు. అనంతరం స్వామి వారి పల్లకి సేవ నిర్వహించారు. కార్యక్రమంలో పెద్ద ఎత్తున భక్తులు పాల్గొన్నారు.

**చందాపూర్, తొగుటలో వేడుకలు:** చందాపూర్ గ్రామంలో ఉన్న హనుమాన్ టెంపుల్ వద్ద శ్రీరామనవమి వేడుకలను ఘనంగా నిర్వహించిన అనంతరం సర్పంచ్ చంద లావణ్య స్వామి మాట్లాడుతూ, ధర్మం, న్యాయం, నిజాయితీకి ప్రతీకగా నిలిచిన శ్రీరామచంద్ర ప్రభువు ప్రజలందరికీ ఆదర్శ పురుషుడని పేర్కొన్నారు. ఆ ధర్మస్వరూపుడు చూపిన మార్గంలో నడుస్తూ, మన జీవితాల్లో సత్యం, సహనం, కర్తవ్యబద్ధతను అలవర్చుకుని ఆదర్శ జీవితం గడపాలని కోరారు. శ్రీరామచంద్రుని కృపాకటాక్షాలతో ఈ పవిత్రమైన శ్రీరామనవమి మహోత్సవం చందాపూర్ గ్రామం లో అందరి జీవితాల్లో ఆనందం, ఆరోగ్యం, ఐశ్వర్యం నింపాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ ఆత్మకూరి శ్రీకాంత్ యాదవ్, గ్రామ యువకులు , గ్రామ పెద్దలు తదితరు పాల్గొన్నారు.

## రైతులకు నాణ్యమైన విద్యుత్ సరఫరా అందించాలి

### లో వోల్టేజ్ సమస్య పరిష్కారించాలి

### మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ మాదాసు శ్రీనివాస్

గజ్వేల్ మార్చి 27(ప్రజా జ్యోతి): రైతులకు నాణ్యమైన విద్యుత్ సరఫరా



అందించాలని మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ మాదాసు శ్రీనివాస్ అన్నారు.గజ్వేల్ మండలం పరిధిలోని అహ్మదీపూర్ గ్రామంలో రైతులకు,గృహ అవసరాలకు సంబంధించి నాణ్యమైన విద్యుత్ సరఫరా అందించాలని కోరుతూ మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ మాదాసు శ్రీనివాస్ నేతృత్వంలో అహ్మదీపూర్ విద్యుత్ సబ్ స్టేషన్ వద్ద రైతులతో కలిసి ఎలాక్ట్రిసిటీ మండల అధికారికి వినతి పత్రాన్ని సమర్పించడం జరిగింది.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత కొన్ని రోజులుగా లో వోల్టేజ్ ఉత్పన్నం కావడం వల్ల రైతులకు యసంగి పంట సీజన్ కావడం బావుల వద్ద మోటార్లు, కలిపోవడం జరుగుతుందన్నారు. అదేవిధంగా నిత్యం గృవసరాలకు వినియోంగించే కరెంట్ వల్ల కూడా సమస్యలు ఏర్పడుతున్నాయని వివరించారు.వెంటనే ఈ లో వోల్టేజ్ సమస్య పరిష్కారానికి అధికారులు కృషి చేయాలని విన్నవించారు. ఇటువంటి సమస్య మళ్ళీ ఉత్పన్నం అవుతే రైతులు ప్రజలతో కలిసి రోడ్డు మీద



బైఠాయించడం జరుగుతుందన్నారు. అదేవిధంగా గత ప్రభుత్వం హయాంలో విద్యుత్ స్తంభాలకు థర్డ్ వైర్ లాగటం జరిగిందని ఇంకా 30 స్తంభాలకు థర్డ్ వైర్ అవసరం ఉందని అది కూడా పూర్తి చేయాలని కోరుతూ వినతి పత్రాన్ని ఇవ్వడం జరిగింది.దీనివల్ల ఆన్ ఆఫ్ ఉండటం వల్ల పగలు లైట్లు వెలిగే సమస్య పోతుందని తెలిపారు.గత బీఆర్ఎస్ హయాంలో నాణ్యమైన విద్యుత్ ప్రజలకు అందివ్వడం జరిగింది అన్నారు. కేసీఆర్ ప్రభుత్వం వచ్చిన తర్వాత కరెంట్ ఎలా ఉన్నది ఇప్పుడు ఎలా ఉంటుంది అని ప్రశ్నించారు.కేసీ ఆర్ కష్టమే రైతులకు 24గంటల నాణ్యమైన ఉచిత విద్యుత్ వచ్చిందన్నారు. ప్రజలకు,రైతులకు ఉపయోగపడే పనులు ప్రజలకు సంతృప్తిని ఇవ్వడం కోసం గత కేసీఆర్ సర్కారు పని చేస్తే నేడు నేడు మళ్ళీ కరెంట్ కష్టాలు రావడం జరుగుతుంది అన్నారు. ప్రణాళికాబద్ధంగా విద్యుత్ వాడటం తెలియకపోవడంతో ఇటువంటి సమస్యలు వస్తున్నాయని వెంటనే ప్రభుత్వం చొరవ చూపి పరిష్కరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ బ్యాగారి ప్రభాకర్, మాజీ రైతుబంధు సమితి అధ్యక్షుడు మద్ది రాజిరెడ్డి, మండల పార్టీ ప్రధాన కార్యదర్శి రమేష్ గౌడ్, మాజీ కో అప్షన్ అహ్మద్, గ్రామ పార్టీ అధ్యక్షుడు నిజామోద్దీన్, ఉప సర్పంచ్ గోపాల్ రెడ్డి, వార్డు సభ్యులు సంపత్ రెడ్డి, కుర్మా రాములు, రాజు, క్యముద్రి రాములు,మహిపాల్ రెడ్డి,వెంకట్ గౌడ్, రైతులు సకలి శ్రీను, కిష్టారెడ్డి, రాములు గౌడ్, రాజిరెడ్డి, బాలయ్య, నరేష్, రమేష్, కార్నకర్,సత్యపాల్,యాదయ్య, స్వామిరెడ్డి, అశోక్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డుపై పడిన బంగారం - గంట వ్యవధిలో యజమానికి చేరింది

### నిజాయితీకి తోడు పోలీస్ పవర్, 9 తులాల బంగారం రికవరీ

### సీఐ,ఎస్ఐ పనితీరుకు డీఎస్పీ నరేందర్ గౌడ్ ప్రశంసలు

తూప్రాన్ ప్రజా జ్యోతి మార్చి 27: తూప్రాన్ మున్సిపల్ పరిధిలోని బ్రాహ్మణపల్లి రైల్వే గేట్ సమీపంలో కోల్పోయిన విలువైన బంగారం బ్యాగ్ ఘటనలో హృదయాన్ని హత్తుకునే పరిణామం చోటుచేసుకుంది.సుమారు





9 తులాల బంగారం ఉన్న బ్యాగ్ రోడ్డుపై పడిపోయినా... దాన్ని దొంగిలించకుండా, నిజాయితీగా దొరికిన వ్యక్తి నాగరాజు, కృష్ణ తమ వద్ద ఉన్న బ్యాగ్‌ను స్వయంగా పోలీసులకు అప్పగించడం నిజంగా అభినందనీయం.100 డైలుకు అందిన సమాచారం మేరకు వెంటనే స్పందించిన తూప్రాన్ పోలీసులు సీసీ కెమెరాల ఆధారంగా పరిశీలించి, కేవలం గంటలోనే ఆ బ్యాగ్‌ను గుర్తించి యజమాని అల్లాపూర్ గ్రామానికి చెందిన నర్సింలు కి అందజేశారు.ఈ ఘటనలో రెండు గొప్ప విషయాలు స్పష్టమయ్యాయి. నిజాయితీ ఇంకా బ్రతికే ఉంది,పోలీసుల వేగవంతమైన సేవ ప్రజలకు భరోసా కల్పిస్తుంది. దొరికింది మనది కాదు... ఇచ్చేది మన మనసు అనే సందేశాన్ని నాగరాజు, కృష్ణ తమ చర్యతో నిరూపించారు.ఈ సందర్భంలో తూప్రాన్ డీఎస్పీ నరేందర్ గౌడ్ నాగరాజు మరియు కృష్ణ ను శాలువాతో సత్కరించి, సీఐ రంగాకృష్ణ మరియు ఎస్ఐ గంగరాజు ను అభినందించారు.

## కన్నుల పండుగ గా శ్రీరాముని కళ్యాణం..

మనోహరాబాద్, మార్చ్ 27( ప్రజా జ్యోతి ) మనోహరాబాద్ మండలంలో శ్రీరామనవమి వేడుకలు కన్నుల పండుగగా గ్రామాలలో జరుపుకున్నారు. L శుక్రవారం,జరిగిన శ్రీరామనవమి వేడుకలు కూచారం,మొదటి రామాలయం గా రెండవ రామాలయం గా ముప్పిరెడ్డిపల్లి అని చెప్పుకోవచ్చు.





శ్రీరాముని సీత లక్ష్మణ విగ్రహాలకు వేద పండితులతో కన్నుల పండుగ పూజలు నిర్వహించి కళ్యాణ మహోత్సవం నిర్వహించారు. గ్రామ ప్రజలు పాడి పంటలు గ్రామ పెద్దలు బాగుండాలని పండితులు తెలిపారు. మండలంలోని ఊరూరా శ్రీరాముని కళ్యాణం మహోత్సవం వైభవంగా నిర్వహిస్తూ కళ్యాణం మహోత్సవం అనంతరం. గ్రామ ప్రజలకు అన్న ప్రసన్న చేశారు పచ్చడి చేసి గ్రామ ప్రజలందరూ పచ్చడని స్వీకరించి శ్రీరాముని కళ్యాణం మహోత్సవంలో పాల్గొని శ్రీరాముడు గ్రామానికి ఎప్పుడు అండగా ఉంటాడు గ్రామం బాగుంటే ప్రజలు బాగుంటారని మండలంలోని ఆయా గ్రామాల ప్రజలు శ్రీరాములవారిని సీతను వేడుకుంటూ మొక్కులు తీర్చుకున్నారు భక్తిశ్రద్ధలతో శ్రీరాముని సీతను దర్శించుకుని మేము ఎప్పుడూ చల్లగా ఉండాలంటూ గ్రామ ప్రజలు భక్తిశ్రద్ధలతో శ్రీరాములవారిని సీతమ్మను వేడుకున్నారు. విద్యార్థులు విద్య ను మంచిగా బోధించి ఉన్నత చదువులు చదివి మంచి ఉద్యోగాలతో ఉండాలని పండితులు శ్రీరాములవారికి పూజలు నిర్వహించారని ప్రజలు తెలిపారు.

## శ్రీరామనవమి వేడుకల్లో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే కొప్పుల మహేష్ రెడ్డి



**పరిగి, మార్చి 27 (ప్రజా జ్యోతి):** శ్రీరామ నవమి సందర్భంగా పరిగి పట్టణం అలాగే మండల పరిధిలో నిర్వహించిన సీతారాముల కళ్యాణ వేడుకలు భక్తి శ్రద్ధల మధ్య ఘనంగా జరిగాయి. ఈ వేడుకల్లో పరిగి మాజీ ఎమ్మెల్యే కొప్పుల మహేష్ రెడ్డి పాల్గొని స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. పట్టణంలోని బహార్‌పేట్ హనుమాన్ మందిరంలో జరిగిన సీతారాముల కళ్యాణంలో మాజీ ఎమ్మెల్యే కొప్పుల మహేష్ రెడ్డి, కౌన్సిలర్ నరేష్ యాదవ్, బీఆర్ఎస్ నాయకులు తోపాటు కౌన్సిలర్లు పాల్గొన్నారు. అనంతరం దాసాంజనేయ స్వామి మందిరంలో నిర్వహించిన కళ్యాణోత్సవంలో కూడా ఆయన హాజరై భక్తులతో కలిసి కార్యక్రమాన్ని వీక్షించారు. అలాగే పరిగి మండలం మాదారం గ్రామంలో జరిగిన సీతారాముల కళ్యాణ వేడుకల్లో సర్పంచ్ రాములు, స్థానిక నాయకులు, గ్రామస్తులతో కలిసి పాల్గొన్నారు. పరిగి మున్సిపల్ పరిధిలోని సయ్యద్ మల్కాపూర్‌లో నిర్వహించిన వేడుకల్లో కూడా మాజీ ఎమ్మెల్యే ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమాల్లో పరిగి మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు ఆంజనేయులు, పిఏసిఎస్ వైస్ చైర్మన్ భాస్కర్, మాజీ ఏయంసి చైర్మన్ సురేందర్ కుమార్, సీనియర్ నాయకులు ప్రవీణ్ రెడ్డి, కౌన్సిలర్లు రవి కుమార్, శ్రీనివాస్, తాహేర్, ఆంజనేయులు, కృష్ణ, వెంకట్ తదితరులు, అలాగే స్థానిక బీఆర్ఎస్ నాయకులు, గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## పరిగి అడ్వకేట్ బార్ అసోసియేషన్ అధ్యక్షుడిగా ఎం. భక్త కుమార్ విజయం





**పరిగి, మార్చి 27 (ప్రజా జ్యోతి) :** పరిగి అడ్వకేట్ బార్ అసోసియేషన్ ఎన్నికలు ఉత్సాహభరితంగా జరిగి ఫలితాలు వెలువడ్డాయి. ఈ ఎన్నికల్లో ఎం.భక్త కుమార్ అధ్యక్షుడిగా విజయం సాధించారు. వైస్ ప్రెసిడెంట్‌గా రవీందర్, జనరల్ సెక్రటరీగా ఈ. రాజేందర్ గౌడ్ ఎన్నికయ్యారు. ఎన్నికల ప్రక్రియను ఎన్నికల అధికారి అందె విజయ్ కుమార్ సమర్థవంతంగా నిర్వహించారు. అనంతరం విజేతలకు నియామక పత్రాలను అందజేశారు. కొత్తగా ఎన్నికైన కమిటీ బార్ అసోసియేషన్ అభివృద్ధికి కృషి చేస్తామని ఈ సందర్భంగా తెలిపారు.

## సీతారాముల కళ్యాణ మహోత్సవంలో పాల్గొన్న అనిల్ కుమార్ యాదవ్





**శేరిలింగంపల్లి, మార్చ్ 27 (ప్రజా జ్యోతి) :** సత్యం, ధర్మం, నీతి, న్యాయం కోసం పోరాడిన శ్రీరాముడి జీవితం ప్రతి మనిషికి ఆదర్శప్రాయం. ఆయన చూపిన మార్గంలో నడవడం ద్వారా సమాజంలో శాంతి, సౌభ్రాతృత్వం, న్యాయం నెలకొంటాయని శేరిలింగంపల్లి నియోజకవర్గం సీనియర్ కాంగ్రెస్ నాయకులు అనిల్ కుమార్ యాదవ్ పేర్కొన్నారు. శ్రీ రామ నవమి పర్వదినాన్ని పురస్కరించుకుని భక్తులకు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేస్తు ఈ పవిత్రమైన రోజున మసీద్ బండ, శ్రీ రామ్ నగర్, లింగం పల్లి, మదీనాగూడలోని బోయినపల్లి వినోద్ ఆధ్వర్యంలో పాటు పలు ఆలయాల్లో నిర్వహించిన శ్రీ సీతారాముల కల్యాణ మహోత్సవాల్లో పాల్గొన్నారు.శ్రీ రామ నవమి సందర్భంగా ప్రజలు పరస్పరం ప్రేమ, గౌరవంతో ఉండి కాంగ్రెస్ పార్టీ నేతృత్వంలోని ప్రజా ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో సమాజ అభివృద్ధికి సహకరిం చాలని విజ్ఞప్తి చేస్తున్నాము అన్నారు. ఈ కార్యక్రమంలో అనిల్ కుమార్ యాదవ్ వెంట టీపీసీసీ కార్యదర్శి సామల్ కార్తీక్ డివిజన్ సెక్రటరీ ఎండి.అజామ్, ఐవైసీ డివిజన్ ప్రెసిడెంట్ కోడిచర్ల మహేందర్ నాగరాజ్ సాయిరాం,రిషి రాయ్, లావణ్ కుమార్,తదితరులు పాల్గొన్నారు.

## స్వతంత్ర సమరయోధుడు బొమ్మగాని ధర్మబిక్షశీ సేవలు మరువలేనివి

**– కనకమామిడి శ్రీశైలం గౌడ్**



**శేరిలింగంపల్లి, మార్చ్ 27 (ప్రజా జ్యోతి) :** కామ్రేడ్ ధర్మాభిక్షం 15వ వర్ధంతి ఆఫీస్ పెట్ డివిజన్లో నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఏఐఎస్ఎఫ్ నల్లగొండ జిల్లా మాజీ అధ్యక్షులు తిప్పర్తి మహేష్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ధర్మ బిక్షం అంటే ఒక బ్రాండ్ ఆయన సేవలు మరవలేవని ఆయన నా గురువు అని ఆయన బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి నల్లగొండ జిల్లాకే వన్నె తెచ్చిన వ్యక్తి స్వాతంత్ర సమరయోధుడు ధర్మాభిక్షం ఆనాడు నిజం రాజుకు ఎదురు తిరిగిన గొప్ప వ్యక్తి బడుగు బలహీన వర్గాల కోసం ఎన్నో పోరాటాలు నిర్వహించాడని పేద విద్యార్థులకు సంక్షేమ హాస్టల్లోనూ నిర్మించాలని తన సొంత డబ్బులతో హాస్టల్లో నిర్మించి బడుగు బలహీన వర్గాల విద్యార్థులకు చదువుకునే వసతిని కల్పించిన వ్యక్తి ధర్మాభిక్షం మూడుసార్లు నల్లగొండ ఎంపీగా రెండుసార్లు ఎమ్మెల్యేగా అత్యధిక మెజార్టీతో గెలుపొందిన గొప్ప మహనీయుడని గీతా పనివాళ్ల సంఘం వ్యవస్థాపకులు ధర్మాభిక్షం ఆయన చేసిన సేవలు ఎప్పటికీ మరచిపోలేమని కొనియాడారు అదే విధంగా ఈ కార్యక్రమంలో కనకమామిడి శ్రీశైలం గౌడ్ గీతా పనివాళ్ల సంఘం రంగారెడ్డి జిల్లా నాయకులు మాట్లాడుతూ... సేవలో చిరస్మరణీయమని పేద ప్రజల బాగు కోసం నిరంతరం పోరాడిన గొప్ప మహనీయుడు కామ్రేడ్ ధర్మాభిక్షం స్వాతంత్ర ఉద్యమంలో కీలక పాత్ర పోషించిన కామ్రేడ్ ధర్మాభిక్షం 15వ వర్ధంతి సందర్భంగా ఆయనకు ఘనమైన నివాళులు అర్పిస్తున్నామని ఈ సందర్భంగా తెలియజేశారు ఈ కార్యక్రమంలో తెలంగాణ మున్సిపల్ ఉద్యోగ కార్మిక సంఘం నాయకులు నాగేశప్ప కిష్టప్ప బిక్షపతి గౌడ్ ఏఐటీయూసీ నాయకులు పరమేష్ మల్లయ్య రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# దేవాలయ అభివృద్ధికి కృషి చేయాలి

- శ్రీ రేణుక ఎల్లమ్మ దేవాలయ చైర్మన్గా ప్రవీణ్ రెడ్డి
- నియామక పత్రం అందజేసిన ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి



**తాండూరు మార్చ్ 27 ప్రజా జ్యోతి :** తాండూరు మండలం కొత్లాపూర్ శ్రీ రేణుక ఎల్లమ్మ దేవాలయం నూతన చైర్మన్‌గా కొత్లాపూర్ గ్రామానికి చెందిన పటేల్ ప్రవీణ్ రెడ్డిని నియమిస్తూ దేవదాయ శాఖ ఉత్తర్వులు జారీ చేసినట్లు తాండూరు ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి వెల్లడించారు. నూతన చైర్మన్గా పటేల్ ప్రవీణ్ రెడ్డిని నియమిస్తున్నట్లు జారీ చేసిన నియామక పత్రాన్ని ఎమ్మెల్యే అందజేశారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ తాండూర్ మండలంలోని శ్రీ రేణుక ఎల్లమ్మ దేవాలయ నూతన పాలకవర్గం చైర్మన్‌గా పటేల్ ప్రవీణ్ రెడ్డితో పాటు మరో ఆరుగురు పాలక వర్గం సభ్యులు కాపు సుజాత, చవాన్ పూటెనాయక్,సాకాలి రాజు, జిన్గుర్తి రాజు గౌడ్, చెవిటి నర్సిములు, రాయిపల్లి లక్ష్మి లను కమిటీ సభ్యులుగా నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేసినట్లు ఎమ్మెల్యే వెల్లడించారు. వచ్చే నెల నుంచి రోజులపాటు జరిగే జాతర ఉత్సవాలలో భక్తులకు ఏ విధమైన ఇబ్బంది కలగకుండా అన్ని ఏర్పాట్లు చేయడంలో కమిటీ కీలకంగా పని చేయాల్సి ఉంటుందని చెప్పారు. ఈ నూతన కమిటీ రెండు సంవత్సరాల పాటు కొనసాగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో తాండూరు మార్కెట్ కమిటీ చైర్మన్ పట్లోళ్ళ నర్సిములు (బొట్టు), మురళి కృష్ణ గౌడ్, కిరణ్, మాజీ సర్పంచ్ సాయిలు, బోయ రాజు, మాజీ కౌన్సిలర్ ప్రభాకర్ గౌడ్, రవి రాజు, నారాయణ గౌడ్, వడ్డె శ్రీనివాస్, పలువురు ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

# చింతామణి పట్నంలో దొంగల ముఠా హల్చల్







- ఏడు ఇండ్లలో చోరీకి యత్నం
- గ్రామ శివారులోని ఓ కిరణ షాపులో నాలుగు వేల నగదు చోరీ!
- సిసి ఫుటేజ్ లో నలుగురు వ్యక్తులు ఉన్నట్లు గుర్తించిన పోలీసులు
- రంగంలోకి సిసిఎస్ క్రైమ్ బ్రాంచ్ పోలీసులు
- వివరాలు వెల్లడించిన కరణ్ కోట్ ఎస్సై రాథోడ్ వినోద్

**తాండూరు మార్చ్ 27 ప్రజా జ్యోతి :** తాండూరు మండలం చింతామణి పట్నం గ్రామంలో దొంగల ముఠా గురువారం అర్ధరాత్రి హల్చల్ చేసింది. గ్రామంలోని ఏడు ఇండ్లలో చోరీకి ప్రయత్నించిన దొంగల ముఠాకు విలువైన బంగారం, వెండి, నగదు లభించకపోవడంతో గ్రామ శివారులోని ఓ కిరణ కొట్టులో లభించిన నాలుగు వేల నగదును అపహరించుకుని పరారైనట్లు పోలీసుల విచారణలో గుర్తించినట్లు కరణ్ కోట్ ఎస్సై రాథోడ్ వినోద్ వెల్లడించారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ చింతామణి పట్నం గ్రామంలో దొంగల ముఠా సభ్యులు చోరీకి పాల్పడడంతో సిసిఎస్ పోలీసులను రంగంలోకి దింపినట్లు చెప్పారు. ముఖ్యంగా తాళాలు వేసిన ఇండ్లను ఎంచుకొని దోపిడీకి ప్రయత్నించిన దొంగల ముఠా సభ్యులకు విలువైన బంగారం, వెండి, నగదు లభించకపోవడంతో పరారైనట్లు సిసి ఫుటేజ్ ఆధారంగా పరిశీలించామని చెప్పారు. దోపిడికి ప్రయత్నించి వెళ్లే క్రమంలో ఓ కిరాణ షాపులో ఉన్న చల్లని పానీయాలు, సిగరెట్లు, నగదు నాలుగు వేల రూపాయలు దోచుకొని పరారైనట్లు వివరించారు. అదేవిదంగా గ్రామంలోని ప్రజలు ఎవ్వరు కూడా ఇళ్లకు తాళం వేసి ఎక్కడికైనా వెళ్లే సమయంలో పక్కింటి వారితోపాటు నమ్మకస్తులకు తెలియజేయాలని సూచించారు. అదేవిధంగా గ్రామంలో గుర్తుతెలియని వ్యక్తులు కనిపిస్తే పోలీసులకు సమాచారం అందించి సహకరించాలని ఎస్సై కోరారు.

# కన్నుల పండువగా శ్రీ సీతారాముల కళ్యాణ మహోత్సవం





**యాలాల్ మార్చ్ 27 ప్రజాజ్యోతి :** శ్రీ రాముడు మర్యాద పురుషోత్తముడు. సకల గుణాభి దేముడు. అయోధ్య పతి దశరథుని పుత్రునిగా ఈ ప్రుద్వి మండలాన్ని ఏలిన జగదభి దేముడు శ్రీరాముడు. రామ అని శబ్దాన్ని నోరారా పలికితే చాలు సకల పాపాలు తొలగుతాయని పురాణ ప్రసిద్ధి . అట్టి శ్రీ రాముని కళ్యాణం మన అందరికి మహా పర్వదినం .. శ్రీ సీతారాముల కళ్యాణ మహోత్సవం యాలాల మండల కేంద్రంలో వైభవోపేతంగా జరిగింది. కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు రాజేందర్రెడ్డి సతీ సమేతంగా శ్రీ సీతారామచంద్ర స్వామి ఆలయంలో శుక్రవారం కన్నుల పండుగగా నిర్వహించారు. అనంతరం స్థానిక ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి పండితుల మంత్రోచ్చారణ నడుమ భక్తి శ్రద్ధలతో ప్రత్యేక పూజలు చేశారు. అంగరంగ వైభవంగా జరిగిన శ్రీ సీతారామచంద్రుల కళ్యాణ వేడుకల్లో అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు. వేదపండితుల మంత్రోచ్ఛరణాల మధ్య జరిగిన స్వామివారి కల్యాణాన్ని తిలకించేందుకు జనం పెద్ద ఎత్తున తరలివచ్చారు. సీతరాముల కల్యాణ వేడుకను వేదపండితులు ఘనంగా నిర్వహించారు. ఈ అద్భుత దృశ్యాన్ని చూసిన భక్త జనం జై శ్రీరామ్, సీతారామచంద్ర స్వామికి జై అంటూ భక్తి పారవశ్యంలో మునిగిపోయారు. అనంతరం వారు మాట్లాడుతూ.. శ్రీ రామనవమి రోజున పానకం, వడపప్పు ప్రసాదంగా స్వీకరిస్తారన్నారు. ఇది మన అరోగ్యాన్నికి చాలా మంచిదన్నారు. మనం ప్రతి రోజు “శ్రీ రామ జయ రామ జయజయ రామ” అనే విజయ మహా మంత్రాన్ని 108 సార్లు స్మరించుకొవడం మన పూర్వజన్మ పుణ్యఫలమన్నారు.వేదమంత్రోచ్చరణాలు మారుమోగుతుండగా జీలకర్ర బెల్లం మిశ్రమాన్ని సీతారాముల శిరస్సుపై ఉంచారు. ఇది శుభ ముహూర్తం. జగత్ కల్యాణ శుభసన్నివేశం. ఆ కమనీయ వేడుకను కనులారా వీక్షించి భక్తులు తన్మయత్వం పొందారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ శివయ్య ఉపసర్పంచ్ వార్డ్ మెంబర్లు గ్రామస్తులు కాంగ్రెస్ పార్టీ శ్రేణులు పెద్దఎత్తున పాల్గొని స్వామి వారి తీర్థ ప్రసాదాలు స్వీకరించడం జరిగింది.

# ఘనంగా మాధవ నగర్ కాలనీలో సీతారాముల కళ్యాణం

- మాజీ కార్పొరేటర్ ముద్రబోయిన శ్రీనివాసరావు
- ముదిరాజ్ గోపాల్ మాధవ నగర్ కాలనీ అధ్యక్షులు



**ఎల్బీనగర్ (ప్రజా జ్యోతి) ప్రతినిధి :** మాధవ నగర్ కాలనీలో సీతారాముల కళ్యాణం అంగరంగ వైభవంగా జరిగింది ఈ సందర్భంగా మాజీ కార్పొరేటర్ ముద్ర బోయిన శ్రీనివాసరావు మాధవ నగర్ కాలనీ అధ్యక్షులు గోపాల్ ముదిరాజ్ మాట్లాడుతూ ప్రజలు తండోపతండాలుగా వచ్చి కల్యాణ వేడుకలను చూసి ఎంతో సంతోషించారు లోక కల్యాణం కోసం జరిగే అత్యంత పవిత్రమైన, ఆదర్శవంతమైన వివాహం. భక్తిశ్రద్ధలతో జరిపే ఈ వేడుక, భగవంతుడు మరియు భక్తుని జీవాత్మ–పరమాత్మ అనుబంధాన్ని, ఆదర్శ దాంపత్యాన్ని సూచిస్తుంది.

**సీతారాముల కళ్యాణం :** ఆదర్శ దాంపత్యం సీతారాముల వివాహం ఆదర్శవంతమైన భార్యాభర్తల అనుబంధానికి ప్రతీక. కష్టసుఖాల్లో కలిసి ఉండటం, ఒకరికొకరు తోడుగా నిలవడం అని అన్నారు ప్రపంచ శాంతి, క్షేమం కోసం జరిగే పవిత్ర సంకల్పం. సీతారాముల కళ్యాణోత్సవం, ముత్యాల తలంబ్రాలు, పట్టు వస్త్రాల సమర్పణతో పండుగలా, అత్యంత వైభవంగా జరిగింది అని ఈ సందర్భంగా అన్నారు ఈ లోక కళ్యాణమే మనందరికీ శ్రీరామరక్ష అని ఈ సందర్భంగా అన్నారు ఈ కార్యక్రమంలో మద్ది కరుణాకర్ రెడ్డి ఎమ్మ భాష డాక్టర్ ప్రణీత్ కదారి రాజేష్ భాను ప్రకాష్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# కూకట్ పల్లి నియోజకవర్గంలో వాడవాడల ఘనంగా శ్రీ సీతారామచంద్రస్వామి కళ్యాణ వేడుకలు





**– కళ్యాణం లో పాల్గొని వేద పండితుల ఆశీర్వాదం తీసుకున్న టిపిసిసి ఉపాధ్యక్షుడు బండి రమేష్**

**కూకట్ పల్లి, మార్చి 27 (ప్రజాజ్యోతి) :** శ్రీరామనవమిని పురస్కరించుకొని శ్రీ సీతారామచంద్ర స్వామివారి కల్యాణం వాడవాడలా ఘనంగా జరిగింది. కూకట్ పల్లి నియోజకవర్గ పరిధిలోని కూకట్ పల్లి, భరత్ నగర్, బాలానగర్, బేగంపేట, బోయినపల్లి, అల్లాపూర్, వివేకానంద నగర్, మోతి నగర్, తదితరప్రాంతాల్లో జరిగిన స్వామివారి కళ్యాణం కనుల పండుగ జరిగింది. ఈ కార్యక్రమానికి టిపిసిసి ఉపాధ్యక్షుడు, కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్ స్థానిక నాయకులతో కలిసి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. స్వామివారి కళ్యాణంలో పాల్గొని వేద పండితుల ఆశీర్వాదం పొందారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శ్రీ సీతారామ లక్ష్మణ సమేత ఆంజనేయ స్వామి వారి అనుగ్రహం ప్రజలందరిపై ఉండాలని ఆకాంక్షించారు. ఎన్నో లక్షల సంవత్సరాల తర్వాత కూడా రాజ్య పాలనకు శ్రీరామరాజ్యాన్ని కొలమానంగా తీసుకోవడం ఆయన పరిపాలనా గొప్పతనాన్ని తెలియజేస్తుందన్నారు. పాలనలో నేటికీ ఆయన ఆదర్శ పురుషుడిగా విలసిల్లుతున్నారన్నారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గం కాంగ్రెస్ సీనియర్ నాయకులు, బ్లాక్ అధ్యక్షులు, మార్కెటింగ్ కమిటీ మెంబెర్స్, టెంపుల్ కమిటీ మెంబర్స్, డివిజన్ అధ్యక్షులు, బ్లాక్ మహిళా అధ్యక్షురాలు, డివిజన్ మహిళా అధ్యక్షురాలు, యూత్ కాంగ్రెస్, ఎన్ ఎస్ యు ఐ నాయకులు, మైనారిటీ నాయకులు, ఎస్సీ సెల్ నాయకులు, బీసీ సెల్ నాయకులు, సేవ్ దళ్ నాయకులు, కార్యకర్తలు, భక్తులు పాల్గొన్నారు.

## ఘనంగా బషీరాబాద్ మండలంలో శ్రీరామనవమి వేడుకలు



**బషీరాబాద్ మార్చి 27 ప్రజాజ్యోతి :** బషీరాబాద్ మండలంలో శ్రీరామనవమి సందర్భంగా శుక్రవారం సీతారాముల కళ్యాణం ఉత్సవం ఘనంగా నిర్వహించారు. మండల కేంద్రంలో హనుమాన్ దేవాలయం తో పాటు జీవన్గి, బద్లాపూర్ ఎక్మాయి తదితర గ్రామాల్లో భక్తిశ్రద్ధలతో సీతారాముల కళ్యాణం నిర్వహించారు. ప్రత్యేకంగా జీవన్గి గ్రామంలో గ్రామ పెద్దల ఆధ్వర్యంలో హనుమాన్ దేవాలయం మరియు బషీరాబాద్ హనుమాన్ ఆలయంలో ఆలయ కమిటీ నిర్వహించిన కళ్యాణోత్సవాలు భక్తులను ఆకట్టుకున్నాయి. ఈ సందర్భంగా పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొని పూజలు నిర్వహించారు. వేడుకల అనంతరం భక్తులకు ఆలయ కమిటీ వారు అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. స్థానిక ప్రజా ప్రతినిధులు, గ్రామస్తులు గ్రామ పెద్దలు యువకులు మహిళలు తదితరులు పాల్గొన్నారు.



## పాపిరెడ్డి నగర్‌లో ఘనంగా శ్రీరామనవమి వేడుకలు

**– సీతారాముల కళ్యాణాన్ని తిలకించిన పీఏసీ చైర్మన్ అరికెపూడి గాంధీ, చిట్టి రెడ్డి శ్రీధర్ రెడ్డి**




**కూకట్ పల్లి, మార్చి 27 (ప్రజా జ్యోతి) :** శేర్లింగంపల్లి నియోజకవర్గం వెంకటేశ్వర్ నగర్ డివిజన్ పాపిరెడ్డి నగర్ లోని శ్రీశ్రీశ్రీ వీరాంజనేయ శివాలయంలో శ్రీ సీతారామ చంద్ర స్వామి కళ్యాణం అంగరంగ వైభవంగా జరిగింది. శ్రీరామనవ వేడుకలకు శేరిలింగంపల్లి శాసన సభ్యులు, పీఏసీ చైర్మన్ అరెకేపూడి గాంధీ, పాపిరెడ్డి నగర్ కాంటెస్టడు అధ్యక్షుడు చిట్టిరెడ్డి శ్రీధర్ రెడ్డి, ఆలయ సభ్యులతో కలిసి పాల్గొని ఆలయంలో ఆ స్వామి వార్లను దర్శించుకున్నారు. ఈ సందర్భంగా గాంధీ ని శాలువాతో సన్మానించారు. ఈ సందర్భంగా గాంధీ ఆ స్వామి వార్లను ప్రజలందరూ సుఖసంతోషాలతో చల్లగా ఉండాలని కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో చిట్టిరెడ్డి శ్రీధర్ రెడ్డి తో పాటు ఆలయ కమిటీ సభ్యులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



## వైభవంగా శ్రీరామనవమి వేడుకలు

**– ప్రత్యేక పూజలు నిర్వహించిన రాష్ట్ర యువజన నాయకులు రాగం అనిరుధ్ యాదవ్**

**శేరిలింగంపల్లి,మార్చ్ 27 (ప్రజాజ్యోతి) :** శేరిలింగంపల్లి డివిజన్ హుడా ట్రేడ్ సెంటర్‌లో బ్రహ్మశ్రీ కన్నేపల్లి శ్రీరామ చంద్ర మూర్తి అయ్యవారి స్వయం పర్యవేక్షణలో శ్రీరామనవమి పండుగను పురస్కరించుకుని రాష్ట్ర యువజన నాయకులు రాగం అనిరుధ్ యాదవ్,రాగం జాగృతి యాదవ్ దంపతులు శాస్త్రోక్తంగా ప్రత్యేక పూజలు నిర్వహించి.. తలంబ్రాలు, పట్టు వస్త్రాలు, పూజా ద్రవ్యాలు భక్తిశ్రద్ధలతో శ్రీ సీతారామునికి అందజేశారు. అనంతరం సురభి కాలనీలోని శ్రీ అభయాంజనేయ స్వామి ఆలయంలో రాజీవ్ గృహకల్పలోని శ్రీ షిర్డీ సాయినాథ, మార్కండేయ స్వామి మరియు సంతాన నాగదేవత అమ్మవారి ఆలయంలో, శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవి ఆలయంలో మరియు ఆదర్శ్ నగర్‌లోని మాజీ కౌన్సిలర్ సోందాస్ ఆధ్వర్యంలో సీతారాముల కళ్యాణంలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా రాగం అనిరుధ్ యాదవ్ మాట్లాడుతూ... రాములవారి వివాహాన్ని ప్రత్యక్షంగా తిలకించేందుకు వేలాది మంది భక్తులు తరలివచ్చారని అన్నారు. వేద మంత్రాల మధ్య, సంప్రదాయ సంగీతంతో కల్యాణక్రతువు అంగరంగ వైభవంగా కొనసాగిందని దేవాలయం పరిసరాలు భక్తులతో కిక్కిరిసి, ప్రతి కోణమూ భక్తిశ్రద్ధలకు సాక్ష్యంగా నిలుస్తోందని అన్నారు. ఇది భక్తులందరికీ ఒక దైవిక అనుభూతిని అందిస్తోందని పేర్కొన్నారు.ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన అన్నదాన వితరణ కార్యక్రమంలో పాల్గొని భక్తులకు ప్రసాదాన్ని వడ్డించారు.ఈ కార్యక్రమంలో డివిజన్ సీనియర్ నాయకులు, మహిళా నాయకురాళు,,యువ నాయకులు భక్తులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.



# వైభవంగా శ్రీ రామ నవమి వేడుకలు

- సీతా రాములకు పట్టు వస్త్రాలను అందజేసిన ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం.
- గంగాధర మండలంలో శ్రీరామ నవమి వేడుకల్లో పాల్గొన్న చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం.

గంగాధర మార్చ్ 27: (ప్రజా జ్యోతి)
గంగాధర మండలంలోని ఉప్పరమల్యాల, కురిక్యాల, మధురానగర్ గ్రామాల్లో నిర్వహించిన శ్రీరామనవమి వేడుకల్లో ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు, పురోహితులు ఎమ్మెల్యేకు సాదర స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం ప్రత్యేక పూజలు చేశారు. ఉప్పరమల్యాలలో కొండగట్టు దేవాలయం నుంచి వచ్చిన పట్టు





వస్త్రాలను స్వామివారికి అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో ప్రభుత్వం పండుగలకు ప్రత్యేక గుర్తింపునిస్తోందని పేర్కొన్నారు. ప్రజలు శ్రీరామనవమి వేడుకలను సంతోషంగా జరుపుకోవాలని పిలుపునిచ్చారు. ఈకార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు పురుమల్ల మనోహర్, మాజీ సింగిల్ విండో చైర్మన్ వెలిచాల తిర్మల్ రావు, మండల సర్పంచ్ల సంఘం మండల అధ్యక్షుడు ముద్దం నగేష్, కురిక్యాల సర్పంచ్ కాదరి హారిక కనుకయ్య, వేముల భాస్కర్,రెండ్ల శ్రీనివాస్, బాసవేణి శ్రీనివాస్,కర్ర బాపు రెడ్డి,మేర్జ కొండయ్య, గుండారపు మధు,కనకట్ల తిరుపతి, కర్ర కార్తిక్ రెడ్డి, మ్యాక వినోద్,గుండారపు సంపత్,అదుర్తి ఎల్లయ్య, రాగుల సుధాకర్,శనిగరపు వెంకటేష్, తదితరులు పాల్గొన్నారు.

## వైభవంగా సీతారాముల కళ్యాణం

చొప్పదండి మార్చి 27(ప్రజాజ్యోతి):
చొప్పదండి పట్టణంలోని రామాలయంలో శుక్రవారం సీతారాముల కళ్యాణం వైభవంగా నిర్వహించారు. పట్టణం నడి మధ్యలో అందరికీ అందుబాటులో ఉండడంతో భక్తులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. చొప్పదండి యంగ్ బాయ్స్ యూత్ క్లబ్ ఆధ్వర్యంలో భక్తులకు



ఎలాంటి అసౌకర్యం లేకుండా అన్ని ఏర్పాట్లు కల్పించారు. కళ్యాణం అనంతరం అన్న ప్రసాద వితరణ ఏర్పాటు చేశారు. స్థానిక వ్యవసాయ మార్కెట్ హనుమాన్ దేవాలయం లోను జానకి రాముల కళ్యాణ మహోత్సవం ఘనంగా నిర్వహించారు. భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని తన్మయత్వం పొందారు.

## సమృద్ధిగా వర్షాలు పడాలి, పంటలు పండాలి

ప్రజలందరూ సుఖశాంతులతో ఉండాలి
రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్


వేములవాడ,మార్చ్,27:ప్రజాజ్యోతి.
శ్రీ సీతారాముల ఆశీస్సులతో రాష్ట్రంలో సమృద్ధిగా వర్షాలు పడాలి, పంటలు పండాలని రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ఆకాంక్షించారు. శ్రీ రామ నవమి సందర్భంగా వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయం వద్ద ఉన్న శివార్చన స్టేజి వద్ద శ్రీ సీతారాముల కల్యాణానికి రాష్ట్ర ప్రభుత్వం తరపున పట్టువస్త్రాలు, తలంబ్రాలు మంత్రి పొన్నం ప్రభాకర్, ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ సమర్పించారు.



ఈ సందర్భంగా రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ.. శ్రీ సీతారాముల కల్యాణానికి రాష్ట్ర ప్రభుత్వం తరపున పట్టువస్త్రాలు, తలంబ్రాలు సమర్పించామని తెలిపారు. శ్రీ సీతారాముల ఆశీస్సులతో రాష్ట్రంలో వర్షాలు సమృద్ధిగా కురవాలని, పంటలు బాగా పండాలని ఆకాంక్షించారు. ప్రజలందరూ సుఖశాంతులతో ఉండాలన్నారు.

## గంభీరావుపేటలో ఘనంగా శ్రీ సీతారాముల కల్యాణ మహోత్సవం

గంభీరావుపేట మార్చి 27 (ప్రజా జ్యోతి) :
గంభీరావుపేట మండలంలో శనివారం రోజున ఘనంగా శ్రీరామన వమి వేడుకలు నిర్వహించారు. మండల కేంద్రంలో రామాలయం లోని సీతారాముల కళ్యాణం బ్రాహ్మణుల చే ఘనంగా నిర్వహించారు. సీతారాముల కళ్యాణంలో కుటుంబ సమేతంగా రాష్ట్ర కాంగ్రెస్ సీనియర్ అధికార ప్రతినిధి మాజీ ఎమ్మెల్యే కటకం మృత్యుంజయం దంపతులు పాల్గొన్నారు. వీరితోపాటు మాజీ కె డి సి సి బి బ్యాక్ చైర్మన్ కొండూరి రవీందర్ రావు, మేజర్ గ్రామపంచా యతీ సర్పంచ్ మల్లు గారి పద్మ నరస గౌడ్, ఉప సర్పంచ్ లక్కిరెడ్డి కమలాకర్ రెడ్డి భగవంతుని దర్శించుకుని తీర్థప్రసాదాలు స్వీకరించారు. ఆక్స్ఫర్డ్ స్కూల్ యాజమాన్యం ప్రతి సంవత్సరం లాగే ఈ సంవత్సరం కూడా కళ్యాణమననంతరం అన్నదాన కార్యక్రమం



నిర్వహించారు , స్పందన ఫౌండేషన్ వారు లడ్డు ప్రసాదం పంపిణీ చేశారు. సీతారాముల కళ్యాణ మహోత్సవంలోభ క్తులు పాల్గొని, పెద్ద ఎత్తున కట్న కానుకలుస మర్పించుకున్నారు..భక్తులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా ఆలయ కమిటీ దగ్గర ఉండి మంచినీరు చల్ల పాకెట్లు పంపిణీ చేశారు.

## కళ్యాణం.. కమనీయం..

- కన్నుల పండువగా శ్రీ సీతా రాముల కళ్యాణం
- పట్టు వస్త్రాలు సమర్పించిన మంత్రి పొన్నం ప్రభాకర్, హుజురాబాద్ ఎమ్మెల్యే దంపతులు..
- ముత్యాల తలంబ్రాలు సమర్పించిన జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా, సిపి గౌష్ ఆలం..
- భక్తుల తాకిడితో కిటకిట కరీంనగర్ మహాశక్తి అమ్మవారి ఆలయం

ఆశేష భక్తజనం.. వేదమంత్రాలు తాళాలు తప్పట్ల మధ్య సీతారామచంద్ర స్వామి కళ్యాణ మహోత్సవం అంగరంగ వైభవంగా సాగింది. కరీంనగర్ జిల్లా నుంచియే కాక వరంగల్ హనుమకొండతో పాటు ఇతర జిల్లాల నుంచి పెద్ద ఎత్తున భక్తులు హాజరై స్వామి కళ్యాణ మహోత్సవాన్ని తిలకించారు. కరీంనగర్ జిల్లా ఇల్లందకుంట శ్రీ సీతారామచంద్ర స్వామి దేవస్థానంలో స్వామి వారి కళ్యాణ మహోత్సవం శుక్రవారం కనుల పండువగా సాగింది. భద్రాచలం తర్వాత రెండవ అతిపెద్ద కళ్యాణ మహోత్సవం ఇల్లందకుంటలో జరుగు తుండడంతో జిల్లా నలుమూలల నుండే కాకుండా వివిధ ప్రాంతాల నుండి భక్తులు పెద్ద ఎత్తున కళ్యాణానికి తరలి వచ్చారు.రాష్ట్ర బీసీ రవాణా సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి దంపతులు స్వామివారికి పట్టు వస్త్రాలు పూలమాలలు సమర్పించారు జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా పోలీస్ కమిషనర్ గౌస్ ఆలం స్వామివారికి ముత్యాల తలంబ్రాలు పూలమాలలు సమర్పించారు. వారంతా స్వామివార్లకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. వేద మంత్రోచ్చారణల మధ్య సీతారామచంద్రస్వామి దేవస్థానం ఆధ్వర్యంలో అర్చకులు అంగరంగ వైభవంగా స్వామి వారి కళ్యాణం నిర్వహించారు. ప్రతి ఏట నిర్వహిస్తున్న కార్యక్రమంలో భాగంగా కళ్యాణ మహోత్సవం వైభవంగా సాగింది. ప్రతిఘట్టం భక్తులను ఆకట్టుకుంది. కళ్యాణ మహోత్సవం సందర్భంగా ఆలయ ప్రాంగణంలో ఆధ్యాత్మికత వాతావరణం నెలకొంది.మంత్రి పొన్నం ప్రభాకర్, హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి దంపతులు జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా, పోలీస్ కమిషనర్ గౌస్ ఆలం తదితరులు స్వామి వారి కళ్యాణాన్ని తిలకించారు. వేలాదిమంది భక్తులు దేవాలయంలో స్వామివారిని దర్శించుకుని పూజలు నిర్వహించారు. జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా ఆదేశాలతో జిల్లా అధికార యంత్రాంగం సమన్వయంతో బ్రహ్మోత్సవాలు ఘనంగా సాగుతున్నాయి. కళ్యాణం సందర్భంగా భక్తులకు ఎలాంటి ఇబ్బందులూ తలెత్తకుండా అధికారులు ఏర్పాట్లు చేశారు. వి ఐపి లు ప్రముఖులకు ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. భక్తుల సౌకర్యార్థం షామియానాలు, చలువ పందిళ్ళు భారీకేడ్లు, కార్పెట్లు ఏర్పాటు చేశారు. రైస్ మిల్లర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో భక్తులకు అన్నదానం, తాగునీటి వసతి కల్పించారు. మంత్రి పొన్నం ప్రభాకర్ ఉచిత మజ్జిగ పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించారు. కరీంనగర్ పోలీస్ కమిషనర్ గౌస్ ఆలం ఆధ్వర్యంలో ట్రాఫిక్ ఇబ్బందులు తలెత్తకుండా పోలీసులు పకడ్బందీ చర్యలు చేపట్టారు. వివిధ మార్గాల ద్వారా కళ్యాణానికి హాజరయ్యే భక్తుల కోసం పలు ప్రాంతాల్లో వాహనాల పార్కింగ్ చేయించారు. ఈ



కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్లు అశ్విని తానాజీ వాకడే, లక్ష్మీ కిరణ్ హుజురాబాద్ ఆర్డీఓ రమేష్ బాబు, ఏసిపి మాధవి, దేవస్థానం ఈవో సుధాకర్, ప్రజాప్రతిని ధులు, ఇతర అధికారులు పలువురు సిఐలు ఎస్ఐలు పాల్గొన్నారు.

మహాశక్తి అమ్మవారి ఆలయంలో వైభవంగా సీతారాముల కళ్యాణం
వేలాదిగా తరలివచ్చిన భక్తులు
– విస్తృత ఏర్పాట్లు చేసిన ఆలయ నిర్వాహకులు
శ్రీరామనవమి సందర్భంగా కరీంనగర్ నగరంలోని మహాశక్తి అమ్మవారి ఆలయంలో శ్రీ సీతారామచంద్ర స్వామి వారి కళ్యాణ మహోత్సవం అంగరంగ వైభవంగా నిర్వహించబడింది. రామయ్య పెళ్లి వేడుకలను తిలకించేందుకు వేలాదిగా భక్తులు తరలివచ్చి ఆలయ ప్రాంగణం కిటకిటలాడింది. వేద మంత్రోచ్చారణాల మధ్య యజ్ఞోపవీతం నుంచి కన్యాదానం, జీలకర్ర–బెల్లం, తాళిబొట్టు వరకు ప్రతి ఘట్టాన్ని శాస్త్రోక్తంగా నిర్వహించారు. వేద పండితులు వివాహ ప్రక్రియను వివరిస్తూ భక్తులను ఆధ్యాత్మిక



పరవశంలో ముంచెత్తారు.
ఈ కార్యక్రమానికి కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్–అపర్ణ దంపతులు కుటుంబ సభ్యులతో కలిసి హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు.
భక్తుల సౌకర్యార్థం ఆలయ నిర్వాహకులు విస్తృత ఏర్పాట్లు చేశారు. చల్లని తాగునీరు, మజ్జిగ పంపిణీ చేయడంతో పాటు సుమారు 25 వేల మంది భక్తులకు సరిపడా భోజనాలు, ప్రసాదాలు సిద్ధం చేశారు. ఎండ తీవ్రతను దృష్టిలో ఉంచుకుని కూలర్లు ఏర్పాటు చేసి ఉపశమనం కల్పించారు.మొత్తం కార్యక్రమం ఆధ్యాత్మిక వాతావరణంలో సాగి భక్తులను ఆకట్టుకుంది.

# సమృద్ధిగా వర్షాలు పడాలి, పంటలు పండాలి

ప్రజలందరూ సుఖశాంతులతో ఉండాలి
పట్టువస్త్రాలు, తలంబ్రాలు సమర్పించిన మంత్రి పొన్నం ప్రభాకర్

రాజన్న సిరిసిల్ల ప్రతినిధి
మార్చి 27 (ప్రజా జ్యోతి )
శ్రీ సీతారాముల ఆశీస్సులతో రాష్ట్రంలో సమృద్ధిగా వర్షాలు పడాలి, పంటలు పండాలని రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ఆకాంక్షించారు. శ్రీ రామ నవమి సందర్భంగా వేములవాడ శ్రీ రాజరాజే శ్వర స్వామి ఆలయం వద్ద ఉన్న శివార్చన స్టేజి వద్ద శ్రీ సీతారాముల కళ్యాణానికి రాష్ట్ర ప్రభుత్వం తరపున పట్టువస్త్రాలు, తలంబ్రాలు మంత్రి పొన్నం ప్రభాకర్, ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ సమర్పించారు.
ఈ సందర్భంగా మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ.
. శ్రీ సీతారాముల కళ్యాణానికి రాష్ట్ర ప్రభుత్వం తరపున పట్టువస్త్రాలు, తలంబ్రాలు సమర్పించా మని తెలిపారు. శ్రీ సీతారాముల ఆశీస్సులతో రాష్ట్రంలో వర్షాలు సమృద్ధిగా కురవాలని, పంటలు బాగా పండాలని ఆకాంక్షించారు. ప్రజలందరూ సుఖశాంతులతో ఉండాలన్నారు.
వైభవంగా శ్రీ సీతారాముల కళ్యాణం: ప్రభుత్వ విప్ వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయం వద్ద ఉన్న శివార్చన స్టేజీ వద్ద శ్రీ సీతారాముల కళ్యాణం వైభవంగా నిర్వహించేం దుకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామని ప్రభుత్వ



విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ తెలిపారు. శ్రీ భీమేశ్వర స్వామి ఆలయంలో ఆయన మాట్లాడుతూ.. వేములవాడలో శ్రీ సీతారాముల కళ్యాణం సంప్రదాయంగా వస్తుందని వివరించారు. కళ్యాణానికి 50వేల భక్తులు వస్తారనే అంచనా మేరకు అన్ని ఏర్పాట్లు చేశామని వెల్లడించారు. పందిళ్లు, ఇతర సౌకర్యాలు ఏర్పాటు చేయించామని పేర్కొన్నారు. నూతన వేదిక వద్ద శ్రీ శివ, శ్రీ సీతారాముల కళ్యాణం వేడుకలు దేవాదాయ శాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నామని తెలిపారు. సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో రాష్ట్రంలో అభివృద్ధి, సంక్షేమ పథకాలు విజయవంతంగా అమలు అవుతున్నా యని వివరించారు. శ్రీ సీతారాముల ఆశీస్సులు రాష్ట్ర ప్రభుత్వం, ప్రజలపై ఉండాలని ఆకాంక్షించారు.

## కరీంనగర్‌లో భారీ సైబర్ స్కామ్

ఆపరేషన్ క్రాక్‌డౌన్ 1.0"తో గుట్టురట్టు
138 కోట్ల మోసం... 13 మంది అరెస్ట్

కరీంనగర్ క్రైం,మార్చి 27,ప్రజాజ్యోతి:
సైబర్ నేర ప్రపంచాన్ని కుదిపేసే భారీ మోసం కేసును కరీంనగర్ పోలీసులు ఛేదించారు. శుక్రవారం పోలీస్ కమిషనరేట్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో పోలీస్ కమిషనర్ గౌస్ ఆలం వివరాలను




వెల్లడించారు,ఆపరేషన్ క్రాక్‌డౌన్ 1.0" పేరిట చేపట్టిన స్పెషల్ ఆపరేషన్‌లో కోట్ల రూపాయల సైబర్ మోసాలకు కేంద్రంగా మారిన మ్యూల్ బ్యాంక్ ఖాతాల మాఫియా గుట్టును రట్టు అయినట్లు తెలిపారు.పోలీసుల దర్యాప్తులో మొత్తం 24 మంది నిందితులు గుర్తించగా,13 మందిని అరెస్ట్ చేశామని పేర్కొన్నారు.ఈ గ్యాంగ్ ద్వారా జరిగిన లావాదేవీలు విన్నవారిని షాక్‌కు గురిచేస్తున్నాయని,సుమారు రూ.138 కోట్ల భారీ డబ్బు చలామణి జరిగినట్లు బయటపడినట్లు తెలిపారు,ఈ కేసులో బ్యాంక్ సిబ్బంది కూడా ఉన్నారని తెలిపారు.ఒక బ్యాంక్ మేనేజర్ సహా ఇద్దరు అధికారులు అరెస్ట్ కావడం కేసుకు మరింత సంచలనంగా మారిందన్నారు,ఈ ముఠా అమాయకుల పేర్లపై ఖాతాలు తెరిపించి వాటి ద్వారా సైబర్ మోసాల డబ్బును విదేశాలకు మళ్లించినట్లు వెల్లడించారు.మొత్తం రూ.138 కోట్ల లావాదేవీలు జరిగినట్లు గుర్తించారు.నిందితులపై బి.ఎన్.ఎస్ ఐటి యాక్ట్ కింద కేసులు నమోదు చేశామని పేర్కొన్నారు, అరెస్ట్ అయిన నిందితుల వివరాలు..
బండారి సాయిరాం (30),వెల్గటూర్, జగిత్యాల,
అనుమాండ్ల రంజిత్ (36),గోపులాపూర్, బుగ్గారం, జగిత్యాల,అలిగేటి మల్లేశం (37), ధర్మారం,పెద్దపల్లి,బోగ రాకేష్ (35) – జగిత్యాల
బండి ప్రణయ్ (25),వెదిరె, రామడుగు, కరీంనగర్,
బ్యాంక్ అధికారులు..



భువనగిరి కళ్యాణ్ (52) హన్మకొండ ( ఆర్బిఎల్ బ్యాంక్ మేనేజర్),అయేషా బేగం (30) – కరీంనగర్,
ఖాతాదారులు.. విభూది రాంకుమార్ (37) ధర్మారం,నతర్ల శ్రీనివాస్ (39) లక్షి పూర్, జగిత్యాల,కర్రే రాజు (35) వరంగల్,కల్లెడ మహేందర్ (36) జగిత్యాల,కొండ్ర నరహరి (37) జగిత్యాల,కల్లెడ రాజేష్ (27) జగిత్యాల జిల్లాకు చెందిన వారు పట్టుబడ్డారు,కొద్దిపాటి కమిషన్ కోసం మీ బ్యాంక్ ఖాతాలను ఇతరులకు ఇవ్వొద్దని. ఇలా చేస్తే మీరు కూడా నేరస్థులే అని పోలీస్ కమిషనర్ హెచ్చరించారు.

# స్వామి వారికి పట్టు వస్త్రాలు సమర్పించిన మంత్రి పొన్నం ప్రభాకర్, విప్ ఆది శ్రీనివాస్

భీమేశ్వర స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు
పూర్ణకుంభంతో స్వాగతం పలికిన ఆలయ అర్చకులు

వేములవాడ,మార్చ్,27:ప్రజాజ్యోతి.
శ్రీరామ నవమి సందర్భంగా వేములవాడలో శ్రీ సీతారాముల కళ్యాణానికి రాష్ట్ర ప్రభుత్వం తరపున బీసీ, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, ప్రభుత్వ విప్ వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ శుక్రవారం పట్టువస్త్రాలు, తలంబ్రాలు సమర్పించారు. అంతకుముందు మంత్రిని ఆలయ అతిథి
గృహంలో ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్, కలెక్టర్ గరిమ అగ్రవాల్, ఎస్పీ మహేష్ బి గితే మర్యాద పూర్వకంగా కలిసి పుష్ప గుచ్ఛం అందజేశారు
శ్రీరామ నవమి సందర్భంగా సీతారాముల కల్యాణ వేడుకలు వేములవాడ శ్రీ రాజరాజేశ్వర ఆలయంలో ఆధ్వర్యంలో శివార్చన స్టేజీ వద్ద నిర్వహించనుండగా, రాష్ట్ర ప్రభుత్వం తరపున బీసీ, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్



అందజేసేందుకు వచ్చి శ్రీ భీమేశ్వర స్వామి ఆలయానికి చేరుకోగా, అర్చకులు పూర్ణ కుంభంతో స్వాగతం పలికారు ఈ కార్యక్రమం లో మునిసిపల్ చైర్మన్ పులకం రాజు వైస్ చైర్మన్ నరాల శేఖర్ మునిసిపల్ కమిషనర్ మునిసిపల్ కౌన్సిలర్ లు మార్కెట్ కమిటీ చైర్మన్ రొండి రాజు వైస్ చైర్మన్ కనికరం రాకేష్, ఆలయ అర్చకులు పట్టణ ప్రముఖులు, అన్ని పార్టీల నాయకులు భక్తులు శివ సతులు తదితరులు పాలుగొన్నారు

## హిందూ,ముస్లిం భాయ్‌చారా పండుగ రోజున పండ్ల పంపిణీ

- కోరుట్లలో ముస్లిం సోదరుల సేవా కార్యక్రమం
- నూర్ అండ్ సన్స్ ఆధ్వర్యంలో సేవా కార్యక్రమం
- మతాలకంటే మానవత్వం గొప్పది అనే సందేశం

కోరుట్ల మార్చి 27 ప్రజాజ్యోతి
శ్రీరామ నవమి సందర్భంగా కోరుట్ల పట్టణంలో మత సామరస్యానికి ప్రతీకగా నిలిచే విధంగా ముస్లిం సోదరులు సేవా కార్యక్రమాన్ని



నిర్వహించారు. నూర్ అండ్ సన్స్ (మ్యాంగో సప్లయర్) ఆధ్వర్యంలో హిందూ సోదరులకు ఫ్రూట్స్ మరియు చల్లని పానీయాలను పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో ముహమ్మద్ అబూ వికాస్ ఇలాహీ, అహ్మద్ ఇలాహీ,లు పాల్గొన్నారు. మందిరాలకు పూజల కోసం వచ్చిన భక్తులకు మండుతున్న ఎండలో ఉపశమనం కలిగించే విధంగా కూల్ డ్రింక్స్ మరియు పండ్లు అందజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, మతాలకంటే మానవత్వమే గొప్పది. మనుషు లందరూ ఒకటే. పరస్పర గౌరవంతో జీవించడం మనందరి బాధ్యత అని తెలిపారు.ఈ కార్యక్రమం కోరుట్ల పట్టణంలోనే కాకుండా రాష్ట్ర స్థాయిలో కూడా మంచి స్పందన పొందింది. ప్రజలు, నాయకులు, అధికారులు ముస్లిం సోదరుల ఈ సేవా కార్యక్రమాన్ని ప్రశంసిస్తూ అభినందనలు తెలిపారు.మతభేదాలు లేకుండా ముందు మనం భారతీయులమనే భావనతో ముందుకు సాగాలని ఈ కార్యక్రమం స్పష్టమైన సందేశాన్ని అందించింది.

## నామాపూర్‌లో సీతారాముల కల్యాణ మహోత్సవం ఘనంగా నిర్వహణ

ముస్తాబాద్, మార్చి 27
( ప్రజా జ్యోతి ):
రాజన్న సిరిసిల్ల జిల్లా ముస్తాబాద్ మండలం నామాపూర్ గ్రామంలో



శుక్రవారం రోజున శ్రీ సీతారాముల కల్యాణ మహోత్సవం భక్తిశ్ర ద్ధలతో అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని ఆలయ కమిటీ చైర్మన్ మెరుగు రాజా గౌడ్ ఆధ్వర్యంలో, సర్పంచ్, ఉప సర్పంచ్, ఆలయ కమిటీ సభ్యులు మరియు గ్రామంలోని వివిధ కుల సంఘాల నాయకులు సమన్వయంతో విజయవంతంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అర్చకులు సంప్రదాయ పద్ధతుల్లో ప్రత్యేక పూజలు నిర్వహించి శ్రీ సీతారాముల కల్యాణాన్ని ఘనంగా జరిపించారు. రామనామ స్మరణలతో ఆలయ ప్రాంగణం మారుమోగి ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంది. గ్రామ ప్రజలతో పాటు పరిసర ప్రాంతాల నుండి భారీ సంఖ్యలో భక్తులు తరలివచ్చి స్వామివారిని దర్శించుకుని ఆశీర్వాదాలు పొందారు.
కల్యాణ కార్యక్రమం అనంతరం భక్తులకు తీర్థ ప్రసాదాలు, అన్నప్రసాద వితరణను ఆలయ కమిటీ సభ్యులు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, యువకులు, మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని మహోత్సవాన్ని విజయవంతం చేశారు.

# పదోన్నతి పై వెళుతున్న సింగరేణి సెక్యూరిటీ జమేదర్ విజేందర్

ఘనంగా వీడ్కోలు పలికిన సి రిలే ప్రైవేట్ సెక్యూరిటీ సిబ్బంది

సత్తుపల్లి మార్చి27(ప్రజా జ్యోతి): సింగరేణి సత్తుపల్లి ఏరియా జలగం వెంగళరావు ఉపరితల గనిలో సెక్యూరిటీ జమేదర్ గా విధులు నిర్వర్తించి,మణుగూరు జూనియర్ ఇన్స్పెక్టర్ గా పదోన్నతి పొంది శుక్రవారం బదిలీ అవుతున్న బందెల



విజేందర్ ను జే.వి.యర్ సి రిలే ప్రవేట్ సెక్యూరిటీ గార్డ్ లు ఘనంగా సన్మానించి జ్ఞాపిక అందజేశారు. ఈ సందర్భంగా విజేందర్ ప్రైవేట్ సెక్యూరిటీ, సిబ్బంది పట్ల వ్యవహరించిన తీరును జ్ఞప్తికి తెచ్చుకొని భావోద్వే గానికి లోనయ్యారు. ప్రైవేట్ సెక్యూరిటీ సిబ్బంది విధులు నిర్వర్తించే ప్రాంతాలలో వసతుల కల్పన, సిబ్బందికి సమస్యల పరిష్కారం పట్ల జమేదర్ విజేందర్ వ్యవహరించిన తీరును ప్రైవేట్ సిబ్బంది ప్రశంసించారు. జూనియర్ ఇన్స్పెక్టర్ గా పదోన్నతి పొందిన విజేందర్ మరిన్ని పదవులు అధిరోహించి, ఉన్నత స్థానానికి ఎదగాలని ప్రైవేట్ సెక్యూరిటీ సిబ్బంది ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో సింగరేణి సెక్యూరిటీ యాక్టింగ్ జమిందార్ ఎన్. శ్రీనివాసరావు, సీనియర్ సెక్యూరిటీ గార్డ్లు కనకయ్య, బాలకిషన్, ఈ. శ్రీనివాసరావు, ప్రవేట్ సెక్యూరిటీ సూపర్వైజర్ కొక్కెర గడ్డ నగేష్ అధిక సంఖ్యలో సి రిలే ప్రైవేట్ సెక్యూరిటీ సిబ్బంది పాల్గొన్నారు.

# కొర్లబొడు తండా లో అంగరంగ వైభవంగా సీతారాముని కళ్యాణం

రఘునాధపాలెం :ప్రజా జ్యోతి
రఘునాథపాలెం పరిధిలోని కొర్లబోడు తండ గ్రామపంచాయతీలో శ్రీ సీతా రాముల కళ్యాణం అంగరంగ వైభవంగా శుక్రవారం ఆలయం లో



సర్పంచ్ చిన్నయ్య- స్వాతి దంపతులు సీతారాముల స్వామి కళ్యాణ పట్టు వస్త్రాలు, ముత్యాల తలంబ్రాలు సమర్పించుకోవడం ఈ కళ్యాణం సీతారాముల కళ్యాణం కనుల వేడుకగా జరుపుకున్న గ్రామస్తులు జరుపు కోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ బానోతు భీమ్లా , భూక్యా బాలు, భూక్యా క్రిష్ణ, భూక్యా మాల్సుర్, చంద్రశేఖర్, దరవత్ క్రిష్ణ, దరవత్ రవి,రమ్మి లాల్, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# గోదావరి పుష్కరాల నాటికి భద్రాచలం ఆలయ తొలి దశ పనులు పూర్తి

## రూ.351 కోట్లతో అభివృద్ధి పనులకు శ్రీకారం – మంత్రి కొండా సురేఖ వెల్లడి

భద్రాచలం, మార్చి 27, ప్రజా జ్యోతి: గోదావరి పుష్కరాల నాటికి భద్రాచలం శ్రీ సీతారామచంద్ర స్వామి ఆలయ




తొలి దశ అభివృద్ధి పనులు పూర్తి చేయడానికి చర్యలు తీసుకుంటున్నట్లు రాష్ట్ర దేవాదాయ, ధర్మాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ తెలిపారు.శుక్ర వారం నిర్వహించిన శ్రీ సీతారాముల కళ్యాణ మహోత్సవం అనంతరం ఆమె మీడియాతో మాట్లాడారు. భద్రాచలంలోని సీతారాముల కళ్యాణానికి దేశవ్యాప్తంగా విశేష ప్రాముఖ్యత ఉందని, కోట్లాది మంది భక్తులు ఈ మహోత్సవాన్ని ప్రత్యక్షంగా లేదా పరోక్షంగా వీక్షిస్తారని పేర్కొన్నారు. ప్రజా ప్రభుత్వం ఏర్పడిన తర్వాత మూడవ సంవత్సరం మంత్రిగా ఈ మహోత్సవంలో పాల్గొనడం ఆనందంగా ఉందని అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆలయ అభివృద్ధికి ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తున్నారని మంత్రి తెలిపారు. డిప్యూటీ సీఎం, స్థానిక ప్రజాప్రతినిధుల సహకారంతో అవసర మైన భూసేకరణ పూర్తి చేసిన అనంతరం రూ.351 కోట్లతో తొలి విడత అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసినట్లు వెల్లడించారు. ప్రస్తుతం ప్రారంభించిన అభివృద్ధి పనులను గోదావరి పుష్కరాల నాటికి పూర్తి చేసేందుకు దేవాదాయ శాఖ కృషి చేస్తుందని మంత్రి తెలిపారు. అనంతరం రెండో విడత నిధులు విడుదల చేసి, కృష్ణ పుష్కరాల నాటికి మొత్తం అభివృద్ధి పనులు పూర్తి చేసేలా ప్రణాళిక రూపొందించినట్లు వివరించారు. ఈ కళ్యాణ మహోత్సవాన్ని తిలకించిన భక్తులందరికీ శ్రీ సీతారామచంద్ర స్వామి ఆశీస్సులు ఉండాలని మంత్రి కోరారు. ప్రజా ప్రభుత్వానికి శక్తిని ప్రసాదించి ప్రజలకు మరింత మెరుగైన సేవలు అందించేందుకు దేవుని ఆశీర్వాదం ఉండాలని ప్రార్థించారు. ఈ సమావేశంలో ప్రజాప్రతినిధులు, సంబంధిత శాఖల అధికారులు, మీడియా ప్రతినిధులు పాల్గొన్నారు.

# జాతీయ రహదారి పై ఎంట్రీ, ఎగ్జిట్ పాయింట్ ఏర్పాటు చేయాలి

## ఎంపీ రఘురామిరెడ్డి కి వివిధ సమస్యల పై వినతి పత్రాలను అందజేత

నేలకొండపల్లి, మార్చ్ 27 ప్రజా జ్యోతి: కోదాడ-ఖమ్మం జాతీయ రహదారి పై నేలకొండపల్లి వద్ద ఎంట్రీ, ఎగ్జిట్



పాయింట్ లను ఏర్పాటు చేయాలని ఖమ్మం ఎంపీ రామసహాయం రఘురా మిరెడ్డి కి వినతి పత్రం ను అందించారు. శుక్రవారం పర్యటన మండలం లో పర్యటన సందర్భంగా సామాజిక కార్యకర్త ఏటుకూరి రామారావు ఆధ్వర్యంలో ఎంపీ ని కలిసి వినతి పత్రం అందించారు. చారిత్రక ప్రదేశం నేలకొండపల్లి లో పాయింట్ లేకపోవటం వలన అనేక ఇబ్బందులు పడుతున్నారని వివరించారు. ఎంపీ సానుకూలంగా స్పందించారు. అనంతరం ఇటీవల అనారోగ్యంతో ఉన్న మాజీ సర్పంచ్ వంగవీటి నాగేశ్వ రరావు ను పరామర్శించారు. ఆరోగ్య క్షేమాలను అడిగి "తెలుసుకున్నారు. ఇటీవల మృతి చెందిన వాక రంగయ్య కుటుంబం ను పరామర్శించారు. కుటుంబ సభ్యులను ఓదార్చారు. అనంతరం కొత్తకొత్తూరు, నాచేపల్లి, మంగాపురంతండా వివిధ కార్యక్రమా లలో పాల్గొన్నారు. మంగాపురంతండా



సర్పంచ్ ధీరావత్ అశోక రాణి పలు అభివృద్ధి పనులను మంజూరు చేయాలని వినతి పత్రం అందించారు. అనంతరం ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటి ఛైర్మన్ వెన్నపూసల సీతారాములు, మాజీ ఛైర్మన్ శాఖమూరి రమేష్, కొడాలి గోవిందరావు, బచ్చలకూరి నాగరాజు, జెర్రిపోతుల అంజిని, వెంకన్న, బొందయ్య, భద్రయ్య, ధీరావత్ రాధాకృష్ణమూర్తి, కుక్కల నరేష్, కడియాల నరేష్, మేకల వెంకటేశ్వర్లు, గొబ్రియా తదితరులు పాల్గొన్నారు.

# సింగరేణి మండలంలో ఘనంగా సీతారాముల కళ్యాణ మహోత్సవం

కారేపల్లి, మార్చి 27, ప్రజా జ్యోతి: సింగరేణి మండల పరిధిలోని పలు గ్రామాలలో శుక్రవారం శ్రీరామనవమి సందర్భంగా సీతారాముల కళ్యాణం మహోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ కళ్యాణ మహోత్సవంలో భాగంగా గేటు కారేపల్లిలో మండేపూడి వీర నాగేశ్వరరావు విజయలక్ష్మి దంపతులు పూజారి వలివేటి సురేష్ శర్మ ఆధ్వర్యంలో, చీమలపాడు గ్రామములో కేతినేని రంగారావు నాగమణి దంపతులు పూజారి గోవర్ధన శాస్త్రి ఆధ్వర్యంలో, తవిసిబోడు గ్రామంలో తేజావతు రమేష్ శిరీష దంపతుల ఆధ్వర్యంలో, గేట్ రేలకాయపల్లి గ్రామంలో కే లోతు బన్సీలాల్ మంగ దంపతులు పూజారి పూర్ణచంద్రరావు ఆధ్వర్యంలో, నాను నగర్ తండా గ్రామంలో గుగులోత్ రామకోటి దేవి దంపతులు పూజారి శశి సాయి శర్మ ఆధ్వర్యంలో, మాణిక్యారం గ్రామములో కురసం సీతారాములు చంద్రకల దంపతులు పూజారులు నాగభూషణ శర్మ, ముత్యం పాపారావుల ఆధ్వర్యంలో, ఎర్రబో డు గ్రామంలో నర్సింగ్ ప్రశాంత్ అఖిల దంపతుల ఆధ్వర్యంలో, గిద్దే వారి గూడెం గ్రామంలో ఈసాల వెంకటేశ్వర్లు ఛాయాదేవి దంపతులు పూజారి వలివేటి సురేష్ శర్మ ఆధ్వర్యంలో, వెంకటియా తండా గ్రామంలో గుగులోతు బన్సీలాల్ బుజ్జి దంపతులు రాజేందర్ మంగళం సంస్థ అధినేత ఆధ్వర్యంలో ఈ కల్యాణ





కృతవును ఎంతో భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. కళ్యాణ కార్యక్రమం అనంతరం మహా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. అనంతరం సాయంత్రం సీతారామ చంద్ర స్వామి అమ్మవార్లను గ్రామంలోని పుర వీధులలో ఊరేగింపు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సర్పంచులు, భక్తులు, గ్రామ పెద్దలు, యువత తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# వాడ, వాడ న శ్రీరాములోరి కళ్యాణం

నేలకొండపల్లి, మార్చి 27 ప్రజా జ్యోతి : మండలం లోని ప్రతీ వాడ, వాడన శ్రీరాములోరి కళ్యాణం ను ఘనంగా నిర్వహించారు. శుక్రవారం భక్తరామదాసు ధ్యాన







మందిరంలో జరిగిన కళ్యాణ వేడుకలలో ఖమ్మం ఎంపీ రామసహాయం రఘు రామిరెడ్డి పాల్గొన్నారు. తొలుత మందిరంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. మందిరంలోని ఉత్సవ విగ్రహాలతో పాటు రామదాసు కాంస్య విగ్రహం వద్ద పూజలు చేశారు. అనంతరం అన్నదాన కార్యక్రమం ను నిర్వహించారు. మండలం లోని నాచేపల్లి, కొత్తకొత్తూరు. మంగాపురంతండా గ్రామాలలో జరిగిన రాములోరి కళ్యాణం తిలకించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటి ఛైర్మన్ వెన్నపూసల సీతారాములు, సర్పంచ్ శీలం వెంకటలక్ష్మి , మాజీ ఛైర్మన్ శాఖమూరి రమేష్, కొడాలి గోవిందరావు, బచ్చలకూరి నాగరాజు, జెర్రిపోతులు 'అంజిని, భూక్య గొబ్రియా నాయక్, తేజావత్ కోటేశ్వరావు,వెంకన్న, బొందయ్య, భద్రయ్య. ధీరావత్ రాధాకృష్ణమూర్తి కుక్కల నరేష్, కడియాల నరేష్, మేకల వెంకటేశ్వర్లు, తహశీల్దార్ వి.వెంకటే శ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

# గోదావరి నదిలో మునిగిపోతున్న వ్యక్తిని కాపాడిన డిడిఆర్ఎఫ్ బృందం

భద్రాచలం టౌన్, మార్చి 27, ప్రజాజ్యోతి: భద్రాచలంలో శ్రీరామనవమి సందర్భంగా గోదావరి వద్ద స్నానానికి వెళ్లిన హైదరాబాద్ కి చెందిన ఉదయ్ అనే యువకుడు ప్రమాదవశాత్తు గోదావరి నదిలో పడటం జరిగింది.ఆ సమయంలో అక్కడే విధులలో ఉన్న డీడిఆ ర్ఎ ఫ్ సిబ్బంది,స్థానిక ఈతగాళ్లు వెంటనే స్పందించి బాదితుడిని రక్షించి అంబులెన్స్ లో హాస్పటల్ కి పంపడం జరిగింది.ఆపదలో ఉన్న



వారిని సంరక్షించడానికి జిల్లా ఎస్పీ రోహిత్ రాజు పోలీస్ శాఖ తరపున ఏర్పాటు చేసిన డిస్ట్రిక్ట్ డిజాస్టర్ రెస్పాన్స్ ఫోర్స్ బృందం ఒక వ్యక్తి ప్రాణాలను కాపాడటంతో అక్కడే ఉన్న స్థానికులు కృతజ్ఞతలు తెలిపారు.ఒక వ్యక్తి ప్రాణాలను కాపాడిన డిడిఆర్ ఫ్ బృంద సభ్యులైన ఆరెఎస్సై సుమంత్,కానిస్టేబుళ్ళు రమేష్,వినోద్ కుమార్,రాజేష్,ఫరీద్ బాబు,జమలయ్య,సాయి ఫణింద్ర,అనిల్ కుమార్ లను ఎస్పీ ప్రత్యేకంగా అభినందించారు.

# ఇందిరానగర్ పర్ణశాలలో కన్నుల పండువగా శ్రీ సీతారాముల కళ్యాణ మహోత్సవం

ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి: లోక కళ్యాణం కోసం, ధర్మ సంస్థాపన కోసం అవతరించిన ఆదర్శ దంపతులు శ్రీ సీతారామచం ద్రస్వామి వారి కళ్యాణ మహోత్సవం





ఖమ్మం నగరంలోని వైరా రోడ్, ఇందిరానగర్ పర్ణశాల శ్రీ సీతారా మచంద్రస్వామి దేవాలయంలో అత్యంత వైభవంగా, కమనీయంగా జరిగింది. శ్రీరామనవమి పర్వదినాన్ని పురస్కరించుకుని ఆలయ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ వేడుకకు భక్తులు పోటెత్తారు.ముఖ్య అతిథులుగా కార్పొరేటర్ దంపతులు ఈ కళ్యాణ మహోత్సవంలో 10వ డివిజన్ కార్పొరేటర్ చావా మాధురి నారాయణరావు దంపతులు పెళ్లి పీటలపై కూర్చుని,స్వామివారి కళ్యాణాన్ని శాస్త్రోక్తంగా నిర్వహించారు. పట్టు వస్త్రాలు, ముత్యాల తలంబ్రాలను సమర్పించి, భక్తిశ్రద్ధలతో పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, రామరాజ్య స్థాపనే లక్ష్యంగా సాగిన రాముడి పాలన అందరికీ ఆదర్శమని,నియో జకవర్గ ప్రజలందరూ సుఖసంతోషా లతో ఉండాలని ఆకాంక్షించారు. వైభవంగా సాగిన కళ్యాణ ఘట్టం ఉదయం నుంచే ఆలయంలో విశేష పూజలు ప్రారంభమయ్యాయి. సుప్రభాత సేవ, విష్వక్సేన ఆరాధన,పుణ్యాహవాచనం అనంతరం స్వామివారిని,అమ్మవా రిని పట్టువస్త్రాలు, విశేష ఆభరణా లతో సర్వాంగ సుందరంగా అలంక రించారు.వేద మంత్రోచ్చారణలు: వేద పండితుల మంత్రోచ్చార ణలు,మంగళ వాయిద్యాల నడుమ జీలకర్ర బెల్లం, తలంబ్రాల ఘట్టం భక్తులను పరవశింపజేసింది.భక్త జన సందోహం: ఖమ్మం నగరంతో పాటు చుట్టుపక్కల ప్రాంతాల నుంచి భక్తులు భారీ సంఖ్యలో తరలివచ్చారు. "జై శ్రీరామ్" స్మరణతో ఇందిరానగర్ ప్రాంతం మారుమోగిపోయింది. మెరుగైన సదుపాయాలు -అన్నదాన కార్యక్రమం ఎండ తీవ్రతను దృష్టిలో ఉంచుకుని, భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా కార్పొరేటర్ చావా మాధురి నారాయణరావు స్వయంగా పర్యవేక్షించి ప్రత్యేక ఏర్పాట్లు చేశారు.చలువ పందిళ్లు: భక్తుల కోసం విశాలమైన చలువ పందిళ్లు,కూలింగ్ సౌకర్యాలు ఏర్పాటు చేశారు.మంచినీరు, ప్రసాదం: వచ్చిన ప్రతి భక్తుడికి మంచినీరు, మజ్జిగ పంపిణీ చేయడంతో పాటు, కళ్యాణం అనంతరం భారీ ఎత్తున అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.క్రమశి క్షణ: భక్తులు క్యూ లైన్లలో ఇబ్బంది పడకుండా వాలంటీర్ల సేవలను సమన్వయం చేశారు. కార్పొరేటర్ సందేశం "పర్ణశాల శ్రీ సీతారామ చంద్రస్వామి దేవాలయంలో ప్రతి ఏటా కళ్యాణం జరిపించడం మా అదృష్టంగా భావిస్తున్నాం. రామ భక్తులందరికీ అన్ని సౌకర్యాలు కల్పించడమే మా ప్రథమ ప్రాధాన్యత. సీతారాముల కృపా కటాక్షాలు అందరిపై ఉండాలి" అని చావా మాధురి నారాయణరావు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ఆలయ ధర్మకర్తలు, కమిటీ సభ్యులు, డివిజన్ ప్రముఖులు,వంద లాది మంది భక్తులు పాల్గొన్నారు.

## ఇరాన్‌పై దాడులు తీవ్రం

మొదటిపేజీ తరువాయి..

ప్రావిన్స్‌లో అమెరికా, ఇజ్రాయెల్ జరిపిన దాడుల్లో కనీసం 26 మంది మరణించినట్లు ఫార్స్ న్యూస్ ఏజెన్సీ నివేదించింది. నివాస ప్రాంతాలను లక్ష్యంగా చేసుకుని జరిగిన ఈ దాడుల్లో ఏడుగురు మహిళలు, ఏడుగురు చిన్నారులు ఉన్నారని పేర్కొంది. గత నెల 28న ఇరాన్‌పై అమెరికా, ఇజ్రాయెల్ సంయుక్తంగా దాడి చేశాయి. ఈ ఘటనలో ఇరాన్ సుప్రీం లీడర్ అయతుల్లా అలీ ఖమేనీ హతమయ్యాడు. అనంతరం ఇరాన్ ప్రతీకార దాడులు చేసింది. గల్ఫ్ దేశాలను లక్ష్యంగా చేసుకుని ఇరాన్ దాడులు చేసింది. దీంతో ప్రపంచ వ్యాప్తంగా గ్యాస్, చమురు కష్టాలు మొదలయ్యాయి. ఇక హార్ముజ్ జలసంధిని ఇరాన్ మూసేసింది. అంతేకాకుండా ఇజ్రాయెల్, అమెరికా మిత్రదేశాలకు చెందిన ఆయిల్ ట్యాంకర్లను విడిచిపెట్టబోమని ఇరాన్ తేల్చి చెప్పింది. దీంతో ప్రపంచ వ్యాప్తంగా ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి.

## అయోధ్యలో అద్భుత ఘట్టం ఆవిష్కృతం

మొదటిపేజీ తరువాయి..

కొన్ని నిమిషాల పాటు ఈ కాంతి తిలకం రామ్ లల్లాను ప్రకాశింపజేసింది. ఐఐటీ రూర్కీ శాస్త్రవేత్తల నేతృత్వంలో రూపొందించిన ఆ÷–టో–మెకానికల్ సిస్టమ్ ద్వారా సూర్య కిరణాలు నేరుగా విగ్రహంపై పడేలా ఎ÷–లాన్ చేశారు. ఈ అద్భుత దృశ్యాన్ని వీక్షించేందుకు దేశ విదేశాల నుండి భక్తులు భారీగా తరలివచ్చారు. ఆలయ ప్రాంగణంతో పాటు అయోధ్య అంతటా ఏర్పాటు చేసిన భారీ ఎల్ఈడీ స్క్రీన్ల ద్వారా భక్తులు ఈ వేడుకను ప్రత్యక్షంగా వీక్షించారు. సూర్య కిరణం రామ్ లల్లా నుదుటిపై పడగానే భక్తులు 'జై శ్రీరామ్' అంటూ చేసిన నినాదాలతో అయోధ్య నగరం మారుమోగిపోయింది. సూర్యవంశీయుడైన శ్రీరాముడికి సూర్యభగవానుడే స్వయంగా తిలకం దిద్దినట్లుగా ఉన్న ఈ దృశ్యం సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. ఈ అద్భుతం భక్తులకు కనువిందు చేయడమే కాకుండా భారతీయ ఇంజనీరింగ్ నైపుణ్యానికి ప్రతీకగా నిలిచింది. హైదరాబాద్ నగరంలో శ్రీరామ నవమి శోభాయాత్రను గవర్నర్ శివప్రతాప్ శుక్లా ప్రారంభించారు. సీతారాంబాగ్ ఆలయం నుంచి సుల్తాన్ బజార్‌లోని హనుమాన్ వ్యాయామశాల వరకు ఇది



కొనసాగనుంది. ఈ సందర్భంగా గవర్నర్ మాట్లాడారు. ఏళ్ల తరబడి నగరంలో శ్రీరామ శోభాయాత్ర ఉత్సవాన్ని ఘనంగా నిర్వహించడం అభినందనీయమన్నారు. భారతీయ సంస్కృతిలో రామాయణం విశిష్టమైందని.. ఆదర్శ కుమారుడు, ఆదర్శ భర్త, ఆదర్శ పురుషుడిగా శ్రీరాముడిని అందరూ స్ఫూర్తిగా తీసుకోవాలని కోరారు. ఐకమత్యం, భక్తి భావనకు శోభాయాత్ర నిదర్శనంగా నిలుస్తోందని చెప్పారు. శ్రీరామ నవమి సందర్భంగా నగరంలోని వివిధ ప్రాంతాల్లో జరుగుతున్న రాములోరి కల్యాణాలు, శోభాయాత్రలకు కట్టుదిట్టమైన బందోబస్తు ఏర్పాటు చేసినట్లు హైదరాబాద్ సీపీ సజ్జనార్ తెలిపారు. నల్లకుంటలోని పాత రామాలయంలో ఆయన ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం సీపీ మాట్లాడారు. నగరంలో దాదాపు 339 ప్రాంతాల్లో శ్రీరామ నవమి సందర్భంగా కార్యక్రమాలు జరుగుతున్నాయి. సీతారాంబాగ్ నుంచి హనుమాన్ వ్యాయామశాల వరకు సాగే శోభాయాత్రకు 3వేల మంది పోలీసులతో బందోబస్తు ఏర్పాటు చేశాం. అనుకున్న సమయానికి శోభాయాత్ర పూర్తయ్యే విధంగా చర్యలు తీసుకున్నాం. ఇతర పండుగలకు ప్రజలు సహకరించిన విధంగానే శ్రీరామ నవమి ఉత్సవాలు ప్రశాంతంగా ముగిసేలా అందరూ సహకరించాలని సజ్జనార్ కోరారు.

### దేశంలో మరో అతిపెద్ద అంతర్జాతీయ

## విమానాశ్రయం

మొదటిపేజీ తరువాయి..

ఎయిర్‌పోర్టు నిర్మించాలని డిమాండ్ ఉంది. దీంతో కేంద్ర ప్రభుత్వం రూ.11,200 కోట్ల వ్యయంతో నోయిడాలోని జేవార్ ప్రాంతంలో రెండో అతిపెద్ద అంతర్జాతీయ విమానాశ్రయాన్ని నిర్మించింది. ఈ విమానాశ్రయాన్ని పబ్లిక్–ప్రైవేట్ పార్ట్నర్‌షిప్ (పీపీపీ) పద్ధతిలో నిర్మించారు. 3,900 మీటర్ల పొడవైన రన్‌వే.. ఏటా 12 మిలియన్ల ప్రయాణికులు ప్రయాణం చేసేలా అత్యంత అద్భుతంగా నిర్మించారు. తాజాగా ఓపెనింగ్‌కు సిద్ధమైంది. నోయిడా అంతర్జాతీయ విమానాశ్రయం మొదటి దశ ప్రారంభం కానుంది. ప్రధాని మోడీ చేతుల మీదుగా ప్రారంభం కానుంది. అనంతరం టెర్మినల్‌ను మోడీ పరిశీలించనున్నారు. ఇక ఈ ఎయిర్‌పోర్టు ప్రారంభం కాగానే ఢిల్లీ విమానాశ్రయంలో ప్రయాణీకుల రద్దీ తగ్గి.. విమానాల సామర్థ్యం పెరుగుతుంది. మొదటి దశలో విమానాశ్రయం సంవత్సరానికి 12 మిలియన్ల (2 కోట్ల) మంది ప్రయాణికులు ప్రయాణం చేయవచ్చు. తదుపరి దశలలో ఈ సామర్థ్యాన్ని 70 మిలియన్ల (7 కోట్ల) మంది ప్రయాణికులకు విస్తరింపజేస్తారు. ఆధునిక నావిగేషన్ వ్యవస్థలు, ఇన్‌స్ట్రుమెంట్ ల్యాండింగ్ సిస్టమ్, ఆధునిక లైటింగ్ వ్యవస్థలను ఏర్పాటు చేశారు. ఈ విమానాశ్రయం యమునా ఎక్స్‌ప్రెస్‌వే సమీపంలో ఉంది. మల్టీ–మోడల్ ట్రాన్స్‌పోర్ట్ హబ్‌గా రూపొందించారు. ఇది రోడ్డు, రైలు, మెట్రో, ఇతర ప్రాంతీయ రవాణా మార్గాల ద్వారా అద్భుతమైన కనెక్టివిటీని అందిస్తుంది. విమానాశ్రయం డిజైన్, ఘాట్‌లు, భవనాలు భారతీయ సంస్కృతిని ప్రతిబింబిస్తుంది. అన్ని వాతావరణ పరిస్థితుల్లో 24 గంటల విమాన సర్వీసులను అందించనుంది. నేటి నుంచి రెండో అంతర్జాతీయ విమానాశ్రయం అందుబాటులోకి రానుందని కేంద్ర విమానయాన మంత్రి రామ్మోహన్ నాయుడు తెలిపారు.

# వాడవాడలా సీతారాముల కళ్యాణం.. కమనీయం,పుణ్యప్రదం..!

### కళ్యాణోత్సవంలో పాల్గొన్న ఎమ్మెల్యే బిఎల్ఆర్

మిర్యాలగూడ, మార్చి 27,( ప్రజాజ్యోతి ): శ్రీరామనవమి పర్వదినాన్ని పురస్క



రించుకొని నియోజకవర్గంలోని మిర్యాలగూడ పట్టణంతోపాటు, గ్రామ గ్రామాన వాడవాడనా దేవదేవుడు శ్రీరామచంద్రమూర్తి, సీతాదేవిలా కళ్యాణ మహోత్సవం కన్నుల పండుగగా జరిపించారు. పేద పండితుల మంత్రోచ్చారణల మధ్య అభిజిత్ లగ్నంలో సీతాదేవికి శ్రీరామ చంద్రమూర్తిచే మాంగల్య ధారణ జరిపించారు. లోక కళ్యాణం కోసం ప్రతి ఏటా ఆనవాయితీగా నిర్వహించే ఈ కార్యక్రమాన్ని వీక్షించి, తరించేందుకు భక్తులు పెద్ద ఎత్తున ఆలయాలకు తరలివచ్చారు. అత్యంత భక్తి పరవశంతో స్వామి వార్ల కళ్యాణ మహోత్సవాన్ని వీక్షించి ఉత్సవమూర్తుల ఊరేగింపులో పాల్గొన్నారు.

అనంతరం స్వామివారి ప్రసాదంగా వడపప్పు, బెల్లం పానకాన్ని భక్తిమీర స్వీకరించారు. మహా అన్నదాన కార్యక్రమంలో పాల్గొని తరించారు.

కోదండరామాలయం లో ఎమ్మెల్యే :– దేవుడు పట్టణంలోని రెడ్డి కాలనీలో కొలువై ఉన్న కోదండ రామాలయంలో నిర్వహించిన సీతారాముల కళ్యాణ మహోత్సవంలో ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి ( బి ఎల్ అర్ ) డి.ఎస్.పి కె. రాజశేఖర్ రాజు, మున్సిపల్ కమిషనర్ జి.శ్రీనివాస్ లతో కలిసి పాల్గొన్నారు. కళ్యాణోత్సవం అనంతరం ఉత్సవ మూర్తులకు నిర్వహించిన రథయాత్రలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బి ఎల్ ఆర్ మాట్లాడుతూ లోక కళ్యాణం కోసం నిర్వహించే సీతారాముల కళ్యాణ మహోత్సవంలో పాల్గొని భక్తిని చాటుకోవటం ఆనందదాయకమ



న్నారు. సీతారాముల కృపా కటాక్షాలతో ప్రజలంతా సుఖశాంతులతో, భోగభాగ్యాలతో విరాజిల్లాలని కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్ పర్సన్ గుడిపాటి శిరీష నవీన్, స్థానిక కౌన్సిలర్ దేశిడి శ్రీలేఖ శేఖర్ రెడ్డి, కాంగ్రెస్ పట్టణ పార్టీ అధ్యక్షులు నూకల వేణుగోపాల్ రెడ్డి, గాయం ఉపేందర్ రెడ్డి, కౌన్సిలర్ ఆడోత్ అశోక్, బిజెపి నాయకుడు పురుషోత్తం రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# సర్పంచులకే సవాలుగా..

**వినూత్న పంథాలో హామీల అమలు**
**రాజకీయ గురువు షబ్బీర్ అలీ బాటలో**
**గ్రామాన్ని రాష్ట్రస్థాయిలో నిలబెట్టాలని కృషి**
**సర్పంచ్ అనే పదానికి నూతన నిర్వచనం**
**అయ్యవారి పల్లి అంటే జాల సత్యం**
**జిల్లాలో మారుమోగుతున్న సర్పంచ్ సేవలు**

కామారెడ్డి (ఆర్ సి) మార్చ్ 27 బిక్కనూరు (ప్రజా జ్యోతి): ప్రజా ధనంతో గద్దెనెక్కిన వారిని చూసాం, సొంత డబ్బులతో ప్రజలకు సేవ చేసే వారిని చూడడం చాలా అరుదు. గ్రామీణ ప్రజల అభివృద్ధితోనే గ్రామం సస్యశ్యామలం అవుతుంది అని నమ్మిన వ్యక్తి . ఇంతటి ఆదర్శ భావాలు కలిగిన సర్పంచ్ కామారెడ్డి జిల్లా భిక్కనూరు మండలం అయ్యవారిపల్లి గ్రామానికి చెందిన ముదిరాజ్ సామాజిక వర్గానికి చెందిన జాల సత్యం.ఈయన జీవితంలో అతిక్లిష్ట పరిస్థితుల నుండి అభివృద్ధికి బాటలు వేసే వరకు వచ్చాడంటే, దానికి మూల కారణం ఆయన రాజకీయ గురువు షబ్బీర్ అలీ అని, గ్రామంలో ఈయన చేస్తున్న సేవలకు గ్రామస్తులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

**సర్పంచిగా ఇతని సేవలు వినూత్నం**

ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీల్లో భాగంగా తాను సర్పంచి పదవితో సంబంధం లేకుండా జీవించి ఉన్నంతవరకు నూతన దంపతులకు తులం నర వెండితో పాటు, 50 కేజీల సన్న బియ్యం, చనిపోయిన వారి కుటుంబానికి 2500/- ఆర్థిక సహాయం





సొంత డబ్బులతో సేవ చేస్తున్నాడు. అలాగే ప్రభుత్వం నుండి పెన్షన్ మంజూరు అయ్యే వరకు 9 మంది వృద్ధులకు, వితంతువులకు, వికలాంగులకు వెయ్యి రూపాయల చొప్పున ప్రతినెల అందిస్తూ, మోడు బారిన వారి జీవితంలో నేనున్నాను అని భరోసాను కల్పిస్తూ.. ఉన్నతమైన ఆదర్శ భావాలతో సొంత నిధులతో సేవలను అందించడం చాలా గర్వంగా ఉందని, ఆయన రాజకీయ గురువు, ప్రజా ప్రతినిధులు, గ్రామస్తులు కొనియాడుతున్నారు. శుక్రవారం రోజు శ్రీరామనవమి నీ పురస్కరించుకొని నీ 4 నూతన జంటలకు తులం వెండి, 50 కిలోల సన్న బియ్యం చొప్పున రెండు క్వింటాళ్ల బియ్యంతో పాటు నాలుగు తులాల వెండిని వధూవరులకు అందించాడు. అతి త్వరలోనే గ్రామంలోని అతిపెద్ద కళ్యాణ మండపాన్ని నిర్మించాలన్న సంకల్పాన్ని కార్యరూపం లోకి తెస్తానని ఈ సందర్భంగా తెలియజేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బద్దం ఇంద్రకరణ్ రెడ్డి, కందడి బాల్ రెడ్డి హాజరై, సర్పంచి సేవలు అభినందనీయమని ప్రస్తుత రాజకీయాల్లో ఇలాంటి ఉన్నత ఆశయాలు కలిగిన వారు చాలా అవసరమని ప్రశంసించారు. అయ్యవారిపల్లి గ్రామంలో మునుపెన్నడూ లేని విధంగా శ్రీ సీతారాముల వారి కళ్యాణాన్ని అంగరంగ వైభవంగా నిర్వహించి, అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి అధిక సంఖ్యలో భక్తులు హాజరై స్వామివారి కళ్యాణాన్ని తిలకించి, తీర్థప్రసాదాలు స్వీకరించారు. గ్రామాలు అభివృద్ధి పథంలో నడవాలంటే ఇలాంటి సర్పంచ్లు గ్రామ గ్రామాన ఉండాలని వచ్చిన అతిథులతో పాటు, గ్రామస్తులు, జాలా సత్యం పై ప్రశంసల జల్లు కురిపించారు.

## ఇక తెలంగాణ ఆడబిడ్డ పార్టీ

మొదటిపేజీ తరువాయి..

సమావేశం ఏర్పాటు చేసి పార్టీ ప్రకటన చేయబోతున్నట్లు చెప్పారు. అదే రోజు పార్టీ పేరు, జెండాను ప్రకటిస్తామన్నారు. శ్రీరామనవమి మంచి రోజు కాబట్టి ఇవాళ ప్రకటన చేస్తున్నట్లు చెప్పారు. యువత, మహిళలకు మా పార్టీలో మంచి స్థానం ఉంటుంది. ఇన్నాళ్లూ మగవాళ్లు ఏర్పాటు చేసిన పార్టీలను చూశారు. తెలంగాణ ఆడబిడ్డగా నేను పార్టీ పెడితే ఎలా ఉంటుందో మీరే చూస్తారని అన్నారు. ఈ మేరకు నూతన రాజకీయ పార్టీపై గతకొంతకాలంగా వస్తున్న ఊహాగానాలకు తెరదించుతూ తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కవిత కీలక ప్రకటన చేశారు. ఏప్రిల్ 25న ఉదయం 10 గంటలకు కొత్త పార్టీని స్థాపించనున్నట్లు తెలిపారు. మేడ్చల్‌లోని మునీరాబాద్ వద్ద అద్వయ ఫంక్షన్ హాలులో జెండా ఆవిష్కరణ చేస్తామని ప్రకటించారు. ఆ సమయంలోనే పార్టీ పేరును కూడా ప్రకటించనున్నట్లు తెలిపారు. కార్యకర్తలంతా సమయానికి చేరుకోవాలని, ప్రతి గ్రామం నుంచి తరలి రావాలని కవిత పిలుపునిచ్చారు. జయశంకర్ పేరు పెట్టుకుంటామని చెప్పారు. యువతకు, మహిళలకు ప్రాధాన్యం ఇస్తామని వెల్లడించారు. ఆడబిడ్డల్లో మార్పు తేవడానికి ఒక ఆడబిడ్డగా ఈ పార్టీని పెడుతున్నానని తెలిపారు. బీసీ బిల్లు సాధించడం తమ వల్లనే సాధ్యమవుతుందని అన్నారు. బీసీలు, దళితులు, గిరిజనులు, మైనారిటీలు తరలిరావాలని కవిత పిలుపునిచ్చారు. తెలంగాణ రాజకీయాలను శ్రీరాముడి స్ఫూర్తితో గమనించాలని కవిత అన్నారు. 'నేను నిజామాబాద్ బిడ్డను.. నిజామాబాద్ మట్టి మంచిది.. ఇక్కడ తీసుకునే ఏ నిర్ణయమైనా సక్సెస్ అయింది' అని తెలిపారు. నీళ్లు, నిధులు, నియామకాలు సంపూర్ణంగా సాధించలేకపోయామన్నారు. రోజూ ప్రజల అవస్థలు చూస్తున్నామని కవిత వ్యాఖ్యానించారు. కచ్చితంగా ఒక కొత్త రాజకీయ పార్టీ రావాల్సిన అవసరం ఉందన్నారు. అందరూ మెచ్చేలా ఆ పార్టీ ఉండాలని అభిప్రాయపడ్డారు. సర్వోదయ తెలంగాణ రావాలని కవిత పేర్కొన్నారు. మేము ఎవ్వరికీ బీ పార్టీ కాము. మాది నంబర్ వన్ పార్టీ అవుతుంది. శ్రీరాముడి స్ఫూర్తితో, సిద్ధాంతాలను ఆదర్శంగా తీసుకుని పని చేస్తాం. ఎక్కడి నుంచి పోటీ చేయాలనేది పార్టీలో చర్చించి నిర్ణయం తీసుకుంటాం. 95 శాతం తెలంగాణ ప్రాంతీయ పార్టీగా, ఇంటి పార్టీగా రాబోతోంది. ప్రజా సమస్యలపై వెంటపడి అడగాలి. ఎంపీ అర్వింద్ మతిమరుపు నాయకుడు. రైల్వే ఓవర్ బ్రిడ్జల జాప్యానికి నేనే కారణం అన్నారు. ఆయన వచ్చాక ఏం చేస్తున్నారు.

# కన్నుల పండువగా రాములోరి కళ్యాణం

కొల్చారం (ప్రజాజ్యోతి ) మార్చి 27 : మండల కేంద్రం కొల్చారంలోని శివాలయం లో సీతారాముల కల్యాణం. రంగు రంగుల



పూలు, స్వాగత తోరణాలతో పెళ్లి వేడుకకు ముస్తాబైన ముత్యాల ముగ్గులు, తీరొక్కపూలతో అలంకరించిన పెళ్లి మండపంలో కల్యాణ క్రతువుకు సిద్ధం కాగా. సిరి కల్యాణపు తిలకం, బుగ్గన చుక్క పాదాలకు పారాణితో వరుడు రామయ్య, కస్తూరి –నామము, పూలజడ, బుగ్గన చుక్కతో వధువు సీతమ్మ తల్లి పెళ్లికి ముస్తాబయి ఆదివారం ఉదయం 9 గం. తిరుకల్యాణ మహోత్సవంతో కల్యాణ క్రతువు ప్రారంభమైంది. ఉదయం 10 గంటల ఎదుర్కోలు మధ్యాహ్నం 12 గంటలకు అభిజిత్ లగ్నంలో రాములోరి పెండ్లి జరిగింది. ముత్యాల తలంబ్రాలు, పట్టు వస్త్రాలను దంపతులు సమర్పించారు. జూలకంటి మంజుల నాగేందర్, పాల్వంచ విజయ వెంకట్ గౌడ్,వనమాల రాధిక అనిల్, నాంచర్ల వైష్ణవి ప్రణయ్ రెడ్డి నలుగురు దంపతులు కళ్యాణం పై కూర్చోగా గ్రామ పురోహితులు కోలాచల శ్రీనివాస్ శర్మ



వేద మంత్రముల మధ్య రాములోరి కళ్యాణం కనుల పండువగా జరిగింది. ఉదయం గ్రామ పురోహితులు కొలాచల శ్రీనివాస్ శర్మ ఇంటి నుండి శ్రీ సీతారామ లక్ష్మణ, ఆంజనేయ



విగ్రహాలను అఖండ భజనలతో, డిజే సౌండ్ ల మధ్య యువకుల నృత్యలతో, మహిళల కోలాటం ఆడుతూ శివాలయా నికి తీసుకొచ్చారు. జూలకంటి సంగమేశ్వర్, సర్పంచ్ దేవన్న గారి శేఖర్, మాజీ సర్పంచ్ రాజగౌడ్,విశ్రాంత ఉపాధ్యాయులు జగదీశ్ చంద్ర, విరయ్య, ఆలయ పూజారి మురళిదర్ పంతులు ,లక్ష్మి నారాయణ, మనోహర్, రాజిరెడ్డి,పాండు రంగా చారి, చౌరి గారి చిన్నరాములు, ప్రభాకర్ ,దశరథ గ్యాస్ కృష్ణ, బాలరాజ్, బొజ్జ వీరేశం, నర్సిములు, వీరేశం, నాగరాజు, నాగయ్య, రామకృష్ణ గౌడ్, లక్ష్మి నారాయణ గౌడ్, రాజేందర్ గౌడ్, దుర్గ ప్రసాద్ గౌడ్,అశోక్ గౌడ్, రామాగౌడ్, దుర్గ ప్రసాద్ గౌడ్, కిరణ్ గౌడ్,సంతోష్, సంజీవ్ రావు, నాగభూషణం, ఎండ్రుల యాదగిరి,ఆనంద్, ప్రవీణ్, శ్రీనివాస్, అనిల్, ఆంజనేయులు, పోచయ్య, రామాంజం, చంటయ్య, అంజయ్య,పాంద్ర వెంకటేష్, శ్రీనివాస్, రఘు, బాలకిషన్, అశోక్, శ్రీధర్, శ్రీధర్ గౌడ్, సాకేత్, సాయి కిరణ్ రెడ్డి, క్రాంతి కిరణ్, దీక్షిత్, సాయి కిరణ్, ప్రవీణ్, అశోక్ గౌడ్, అంజనేయులు, శ్రీధర్, నాగేందర్, కృష్ణ, శ్రీనివాస్, అనిల్, వెంకటేశం, ప్రవీణ్, చిన్న రాములు, లక్ష్మినారాయణ గౌడ్,, రాజేందర్ గౌడ్, శేఖర్, సంతోష్, రామానుజం, యాదగిరి, నాగరాజు, రఘు రామాచారి, సంతోష్, సిద్దిరాములు, నర్సిములు, రాయగిరి,వెంకటరమణ, పాండు రంగా చారి, అరుణ్, మహిళలు కోలాటం. భజన వంటి సాంస్కృతిక కార్యక్రమాలు ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి.

Printed and Published by V. SRINIVAS REDDY on behalf of M/S SAI KRISHNA PUBLICATIONS Owned by M/S SAI KRISHNA PUBLICATIONS Printed at Sree Seshasai Enterprises, Plot No. 98/1, Co-operative Industrial Estate, IDA, Gandhinagar, Quthbullapur Mandal, Medchal-Malkajgiri Dist, Telangana. Published at H.No. 1-2-79/4/A, Shanthi Nagar, Adilabad, Adilabad Dist, Telangana. Editor: V. SRINIVAS REDDY, RNI No. TELTEL/2008/24799, Ph No: 9440231967